వాసెల్
ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల ముఖ్యమైన పరిణామాలు
సామాజిక, ఆర్థిక, రాజకీయ పుస్తక సమీక్షలు
ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో ఒక పూర్తి పేజీ

epaper.vaartha.com WWW.VAARTHA.COM

తెలుగు జాతీయ దినపత్రిక
# వార్త

తాడేపల్లిగూడెం : fb.com/vaartha

Published from Tadepalligudem, Vijayawada, Hyderabad, Visakhapatnam, Rajahmundry, Guntur, Kadapa, Nizamabad, Ongole, Warangal, Tirupathi,Kurnool, Anantapur, Karimnagar, Mahabubnagar, Khammam, Nellore, Nalgonda, Srikakulam

17-2-2024 శనివారం సంపుటి: 30 సంచిక: 17 పేజీలు: 10+4 వెల: 6.50

అసెంబ్లీలో కేజ్రీవాల్ విశ్వాస పరీక్ష తీర్మానం 5లో
అయోధ్య రామాలయం రోజూ గంటసేపు మూసివేత


శుక్రవారం హర్యానాలోని రేవారి వద్ద కొత్త రైలుకు జెండా ఊపి ప్రారంభిస్తున్న ప్రధాని మోడీ

## బంధుప్రీతి విషవలయంలో కాంగ్రెస్

### అందుకే ఆ పార్టీని వీడి వెళ్లిపోతున్నారు: జైపూర్‌లో ప్రధాని మోడీ ధ్వజం

**జైపూర్, ఫిబ్రవరి 16:** బంధుప్రీతి అనే విషవలయంలో కాంగ్రెస్‌పార్టీ చిక్కుకునిపోవడంతో ఆపార్టీని అందరూ వీడి వెళ్లిపోతున్నారని ప్రధాని నరేంద్ర మోడీ ఎద్దేవాచేసారు. వికసిత్‌భారత్; వికసిత్ రాజస్థాన్ కార్యక్రమంలో పాల్గొన్న మోడీ మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ ఆపార్టీలోని నేతలు వీడి వెళ్లిపోతున్నారని, వంశపారంపర్య రాజకీయాలతో పాటు బంధుప్రీతి రాజకీయాలు ఆపార్టీలో ఎక్కువయిపోయాయన్నారు. కాంగ్రెస్ పార్టీ మోడీని వ్యతిరేకించాలన్న ఏకైక అజెండాతో పనిచేస్తోందని, పార్టీ ఘోరంగా ఓటమి పాలయినా కూడా ఆ పార్టీ వైఖరి మారలేదని అన్నారు. వర్చువల్‌గా పాల్గొన్న ఈకార్యక్రమంలో మోడీ రాజస్థాన్‌లో 17 వేల కోట్లతో ఉన్న అభివృద్ధిప్రాజెక్టులకు ప్రారంభోత్సవం చేసారు. ఈసందర్భంగానే మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీకి మోడీని వ్యతిరేకించాలిఅన్న ఏకైక అజెండాతో పనిచేస్తోందని, మోడీపై అసత్యాలు ప్రచారంచేసి సమాజాన్ని విభజించాలని కుట్రలుచేస్తోందని, అయితే వంశపారంపర్యపాలనలోను, బంధుప్రీతి రాజకీయాలతో విసుగెత్తిన ఆపార్టీనేతలు ఒక్కొక్కరుగా పార్టీనుంచి వెళ్లిపోతున్నారని, అయినా పార్టీ ధోరణి మానుకోవడంలేదన్నారు. ఆపార్టీకి దూరదృష్టి లేకపోవడం, భవిష్యత్తును అంచనా వేయలేని స్థితిలో ఉందని, సానుకూల ప్రణాళికల నిర్మాణం చేయలేకపోతోందని, ఇందుకు నిర్దిష్టమైన రోడ్ మ్యాప్ లేదని, పార్టీకి ఉన్న రోడ్‌మ్యాప్ మొత్తం మోడీని వ్యతిరేకించడమేనని ఎద్దేవాచేసారు. ప్రధానిగా తానుఇచ్చిన హామీలు నెరవేర్చడంతో కొందరికి నిద్రపట్టడంలేదని, ప్రస్తుతం కాంగ్రెస్‌లో అదేపరిస్థితి ఉందని విమర్శించారు.

ఇటీవలే ప్రజలు కాంగ్రెస్‌కు గుణపాఠం చెప్పారని అయితే పార్టీ మాత్రం అందుకు అంగీకరించడానికి సిద్ధంగాలేద న్నారు. ఎవరైనా తనను ఎక్కువ విమర్శిస్తున్నారని భావిస్తే అది కాంగ్రెస్ మాత్రమేనని ప్రధాని పేర్కొన్నారు.


రాజ్యసభ అభ్యర్థుల నామినేషన్లు పరిశీలిస్తున్న దృశ్యం

## రాజ్యసభ: ముగ్గురు అభ్యర్థుల నామినేషన్లు సక్రమమే

### స్వతంత్ర అభ్యర్థి నామినేషన్ తిరస్కృతి

**విజయవాడ,ఫిబ్రవరి16,ప్రభాతవార్తప్రతినిధి:** రాజ్యసభ ఎన్నికలకు సంబంధించి ఏపీ అసెంబ్లీనుంచి ముగ్గురు సభ్యుల ఎంపిక కోసం దాఖలైన దరఖాస్తుల పరిశీలన శుక్రవారం జరిగింది.మొత్తం మూడు స్థానాలకు నలుగురు అభ్యర్థులు నామినేషన్లు పడ్డాయి.అధికార పార్టీ వైకాంగ్రెస్ అభ్యర్థులు గొల్ల బాబురావు,వైవి సుబ్బారెడ్డి, మేడా రఘునాథ్‌రెడ్డిలు రెండు సెట్లు నామినేషన్లు వేసారు. ఇండపెండెంట్‌గా పెమ్మసాని ప్రభాకర్ నాయుడు శుక్రవారం నామినేషన్ వేసారు.శుక్రవారం నామినేషన్లు ఏపీ ప్రధానఎన్నికల అధికారి ముకేష్‌కుమార్ మీనా సమక్షంలో ఎన్నికల రిటర్నింగ్ అధికారి ఎం. విజయరాజు పరిశీలించారు,పెమ్మసాని నామినేషన్ దాఖలు చేసినప్పటికి ఆయనకు నిబంధనలను అనుసరించి 10మందితో కూడిన పత్రాన్ని సమర్పించలేదన్నారు. దాంతో ఆయన >>2

# నాణ్యమైన విద్య మనహక్కు

## 'ఎడెక్స్'తో విద్యాశాఖ ఒప్పందం

### ప్రపంచస్థాయి విద్య అందరికి అందాలి: సిఎం జగన్

### కొత్త టెక్నాలజీతో బోధన, అధ్యయనం

### 12 లక్షల మంది విద్యార్థులకు ప్రయోజనం


ఎడెక్స్ ఆన్‌లైన్ కోర్సులను శుక్రవారం ప్రారంభిస్తున్న సీఎం జగన్. చిత్రంలో మంత్రి బొత్స తదితరులు

**విజయవాడ,ఫిబ్రవరి16,ప్రభాతవార్తప్రతినిధి:** రాష్ట్రంలో అన్ని వర్గాలకు చెందిన పేద విద్యార్థులు ప్రపంచస్థాయి విద్యతో పోటీపడాలని, అప్పుడే భవిష్యత్తు మారుతుందని ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహనరెడ్డి పునరుద్ఘాటించారు.ఏపీలో చదువుల చరిత్రలో ఒక సువర్ణ అధ్యాయంకు నాంది పలుకుతున్నామన్నారు. విద్య కనీస హక్కు అనే నినాదానికి తోడుగా కొత్త నినాదాన్ని ప్రభుత్వం ఇప్పుడు చేస్తోందన్నారు.పిల్లలకు నాణ్యమైన విద్య అనేది హక్కు అనేది మన కొత్త నినాదం అన్నారు.నాణ్యమైన విద్యను అందించడంలో మనం వెనుకబడితే, మిగతా వాళ్ళు మనల్నిదాటి ముందుకు వెళ్ళి పోతారన్నారు.ఈ దేశంలో ఉన్న వారితో కాదు మనపోటీ, ప్రపంచంతో మనం పోటీ పడుతున్నామన్నారు.మన పిల్లలు మెరుగైన ఉద్యోగాలు సాధించాలన్నారు, మంచి,మంచి జీతాలు సంపాదించాలన్నారు. నాణ్యమైన విద్య ద్వారానే ఇది సాధ్యం అని అన్నారు,ఉన్నత విద్యారంగంలో ఏపీ ప్రభుత్వం కీలక ఒప్పందం చేసుకుంది, శుక్రవారం సీఎం మజిలీ కార్యాలయంలో ముఖ్యమంత్రి జగన్మోహనరరెడ్డి సమక్షంలో ప్రముఖ విద్యాపోర్టల్ ఎడెక్స్ ప్రతినిధులతో విద్యాశాఖ ఒప్పందంపై సంతకం చేసింది.ఎడెక్స్ వ్యవస్థాపకులు ప్రొఫెసర్ అనంత అగర్వాల్ ఎడెక్స్ ఇతర ప్రతినిధులు ఏపీ విద్యాశాఖా మంత్రి బొత్స సత్యనారాయణ, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి డాక్టర్ కెఎస్ జవహర్‌రెడ్డి, ఏపీ ఉన్నత విద్యామండలి ఛైర్మన్ కె.హేమచంద్రారెడ్డి, ఉన్నత విద్యాశాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి బుడితి రాజశేఖర్, విద్యాశాఖా ముఖ్యకార్యదర్శి ప్రవీణ్ ప్రకాష్, కాలేజీ ఎడ్యుకేషన్ కమీషనర్ పోలా భాస్కర్, ప్రాథమిక విద్యాశాఖ కమిషనర్(మౌలిక వస తుల కల్పన) కాటమనేని భాస్కర్ తదితరులు ఒప్పంద కార్యక్రమంలో పాల్గొన్నారు. ఏపీ ప్రభుత్వం ప్రముఖ ఆన్‌లైన్ కోర్సుల సంస్థ "ఎడెక్స్"తో , ప్రపంచ స్థాయి వర్శిటీ కోర్సులను అందించే ప్రముఖ ఈ -లెర్నింగ్ ప్లాట్‌ఫాంలమధ్య ఒప్పందం కుదిరింది.బోధన,అధ్యయనం కోసం కొత్త టెక్నాలజీ వినియోగంతో ఎడెక్స్,రాష్ట్ర ఉన్నత విద్యాశాఖ సంయుక్త రూపొందించాయి. రాష్ట్రంలోని 12 లక్షల మందికిపైగా విద్యార్థుల వరల్డ్ క్లాస్ వర్శిటీలు, ఇతర విద్యాసంస్థలు అందించే 2,000పైగా ఎడెక్స్‌ఆన్‌లైన్ కోర్సులను రెగ్యూలర్ కోర్సులతో పాటు ఉచితంగా చదువుకుని, సర్టిఫికెట్లు పొందే అవకాశం ఉంది. ప్రపంచంలో అత్యున్నత స్థాయి విశ్వవిద్యాలయాలు, సంస్థలకు చెందిన అత్యుత్తమ అధ్యాపకులతో రాష్ట్ర విద్యార్థులకు బోధన అందించనున్నారు. హర్వర్డ్.ఎంఐటీ., ఆన్వర్డ్.కేంబ్రిడ్జి సహభా అత్యుత్తమ వర్శిటీల నుంచి ఆ కోర్సుల సర్టిఫికెట్లు, క్రెడిట్లు జారీకానున్నాయి,ఈ ఆన్‌లైన్ కోర్సుల చేయడం వల్ల రాష్ట్ర విద్యార్థులకు మంచి వేతనాలతో జాతీయ, అంతర్జాతీయ ఉద్యోగ,ఉపాధి అవకాశాలు పెరుగాయి.మన రాష్ట్రంలోని 12లక్షల మందికి ఎడెక్స్ ఒప్పందంతో ప్రయోజనాలు కలిగిస్తాయన్నారు. ప్రపంచంలో అనుహ్యంగా మారుతున్న శాస్త్ర, సాంకేతిక రంగాలతో పాటు సామాజిక, సాంఘికశాస్త్రాలకు సంబం ధించి వివిధ సబ్జెక్టులను మన విద్యార్థులు ఉచితంగా నేర్చుకునే అవకాశం, కోర్సులో ఎక్కువ వర్టికల్స్ పెట్టడం ద్వారా విద్యార్థి >>2



## రాష్ట్ర ఓబిసి ఛైర్మన్‌గా రంగనాథ్ నియామకం

**విజయవాడ, ఫిబ్రవరి 16, ప్రభాతవార్త :** రిపబ్లిక్ అండ్ పార్టీ ఆఫ్ ఇండియా (అతవాలే) ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఓబిసి ఛైర్మన్‌గా గుంటూరుజిల్లా మంగళగిరికి చెందిన పరసా రంగనాథ్‌ను నియమించారు. రిపబ్లిక్ అండ్ పార్టీ ఆఫ్ ఇండియా (ఏ) జాతీయ అధ్యక్షులు కేంద్ర సామాజిక సాధికారిక న్యాయ శాఖ మంత్రి రాందాస్ అతవాలే సూచన మేరకు పార్టీ జాతీయ కార్యదర్శి పేరం శివనాగేశ్వరరావు రంగనాథ్‌కు జాతీయ అధ్యక్షులు కేంద్రమంత్రి సమక్షంలో నియామకపత్రాన్ని అందచేశారు. ఆ మేరకు జాతీయ అధ్యక్షులు రాందాస్ అతేవాలే, జాతీయ కార్యదర్శి నాగేశ్వరరావు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో ఓబిసిలను బలోపేతం చేయాలని రాష్ట్ర జిల్లా నియోజకవర >>2

## స్కిల్ స్కామ్ కేసు మార్చి1కి వాయిదా

**విజయవాడ,ఫిబ్రవరి16,ప్రభాతవార్తప్రతినిధి:** స్కిల్ కుంభకోణం కేసులో శిరీష్ చంద్ర కాంత్‌షా అప్రూవర్‌గా మారిన నేపథ్యంలో సీఐడీ దాఖలు చేసిన పిటిషన్‌పై విజయవాడ ఏసీబీ కోర్టు విచారణను మార్1కి వాయిదావేసింది.డొల్ల కంపెనీగా అభియోగాన్ని ఎదుర్కొంటున్న ముంబాయికి చెందిన ఎలైడ్ కంప్యూటర్స్ సంస్థలో శిరీష్ చంద్ర కాంత్‌షా కీ అడ్మినిస్ట్రేటర్‌గా ఉన్నారు. స్కిల్ స్కామ్‌లో 13వ నిందితుడిగా శిరీష్ ఉన్నారు.ఆయన అప్రూవర్‌గా మారతారని సీఐడీ చెబుతుంది .ఆయనను నుంచి వాంగ్మూలాన్ని స్వీకరించాలని సీఐడీ విజయవాడ ఏసీబీ కోర్టులో పిటిషన్ దాఖలు చేసింది.ఈ పిటిషన్‌పై విచారణ జరిపిన ఏసీబీకోర్టు మార్చి1వ తేదీకి విచారణను వాయిదావేసింది.ఈ కేసులో రెండో నిందితుడుగా ఉన్న స్కిల్ సంస్థ మాజీ డైరెక్టర్ విశ్రాంత ఐఏఎస్ కె.లక్ష్మీనారాయణ వేసిన పిటిషన్‌ను ఏసీబీకోర్టు నేడు విచారించి వాయిదా వేసింది.

## 'వికసిత్ భారత్' దిశగా అడుగులు

### 2047 నాటికి అభివృద్ధి చెందిన దేశంగా నిలబెడదాం

### జగ్గయ్యపేటలో 150 అడుగుల ఎత్తు జాతీయ జెండా ఎగురవేసిన గవర్నర్ అబ్దుల్ నజీర్

**జగ్గయ్యపేట, ఫిబ్రవరి 16, ప్రభాతవార్త :** వికసిత్ భారత్ సంకల్పసిద్ధి దిశగా అడుగులు వేద్దాం అంటూ ఆ ంధ్రప్రదేశ్ గవర్నర్ అబ్దుల్ నజీర్ దేశ ప్రజలకు పిలుపునిచ్చారు. 2047 నాటికి భారత్‌ను అభివృద్ధి చెందిన దేశంగా నిలబెట్టేందుకు ప్రతి ఒక్కరూ కృషిచెయ్యాలంటూ, జగ్గయ్యపేటలో చారిత్రాత్మక ఔన్నత్యానికి ప్రతీకగా 150 అడుగుల ఎత్తులో రెపరెపలాడుతున్న జాతీయ జెండా ఇక నుండి స్ఫూర్తిని అందిస్తుందని గవర్నర్ అబ్దుల్ నజీర్ అన్నారు. ఎన్‌టిఆర్ జిల్లా జగ్గయ్యపేట పట్టణం నుండి కోదాడకు పోవు రహదారిలో విష్ణుప్రియ నగర్ వద్ద ప్రభుత్వవిప్, ఎంఎల్‌ఏ, టిటిడి పాలకవర్గ సభ్యులు సామినేని ఉదయభాను సంకల్పంతో 150 అడుగుల ఎత్తుతో ఏర్పాటుచేసిన భారీ జాతీయ జెండాను శుక్రవారం రాష్ట్ర గవర్నర్ అబ్దుల్ నజీర్ ఆవిష్కరించారు. రాష్ట్ర గవర్నర్‌తో ఒక జాతీయ కార్యక్రమాన్ని జగ్గయ్యపేటలో నిర్వహించటం ఇదే ప్రథమం కాగా భారీ జాతీయజెండా ఆవిష్కరణ చారిత్రక వైశిష్ట్యాన్ని సంతరించుకుంది. కార్యక్రమాన్ని ఆద్యంతం ప్రభుత్వవిప్ ఉదయభాను, జిల్లా కలెక్టర్ ఢిల్లీరావు ఆదర్శవంతంగా నిర్వహించి సభను శోభాయమానం చేశారు. విజయవాడ ఎంపి కేశినేని శ్రీనివాస్ (నాని), ఎంఎల్‌సి మొండితోక అరుణ్‌కుమార్, మున్సిపల్ ఛైర్మన్ రాఘవేంద్ర, జిల్లా కలెక్టర్ ఢిల్లీ రావు, యువనేత సామినేని వెంకట కృష్ణప్రసాద్, వైస్‌ఛైర్మన్లు తుమ్మల ప్రభాకర్, హాఫీజున్నీసా ఫిరోజ్‌ఖాన్, మాజీ కెడిసిసి బ్యాంక్ ఛైర్మన్ తన్నీరు నాగేశ్వరరావు, కౌన్సిలర్ గింజుపల్లి


జగ్గయ్యపేటలోని తిరంగపార్కులో శిలాఫలకం ఆవిష్కరిస్తున్న గవర్నర్ అబ్దుల్ నజీర్ దంపతులు.

వెంకట్రామయ్య తదితర ప్రముఖులు పాల్గొన్నారు. సభలో గవర్నర్ అబ్దుల్ నజీర్ ప్రసంగిస్తూ 150 అడుగుల ఎత్తులో జాతీయ పతాకాన్ని ఏర్పాటుచేసేందుకు ఎంఎల్‌ఏ ఉదయభాను విశేషమైన కృషిచేశారని ప్రత్యేకంగా అభినందించారు. జాతీయపతాక రూపకర్త పింగళి వెంకయ్య సేవలు చిరస్మరణీయమని, దేశప్రజల గుండెల్లో ఆయన నిలిచిపోతారని అన్నారు. దేశంలో 418అడుగుల అతి ఎత్తులో అటారి-వాఘ సరిహద్దు >>2

## మెగా డిఎస్సీ, జాబ్ క్యాలెండర్ ఏదీ?

### నిరుద్యోగులను వంచించిన సర్కార్

### ప్రభుత్వానికి అర్థమయ్యేలా చెబుతాం: పవన్

**అమరావతి, ఫిబ్రవరి 16, ప్రభాతవార్త ప్రతినిధి:** పాదయాత్రలో అడిగినవాళ్లకి, అడగనివాళ్లకి హామీలు గుప్పించిన జగన్‌రెడ్డి పాలనలోకి వచ్చాక, అన్నివర్గాలను క్షోభకు గురిచేశారని, భవిష్యత్‌పై ఎన్నో ఆశలుపెంచుకున్న యువతను వంచించారని జనసేన అధ్యక్షుడు పవన్‌కళ్యాణ్ అన్నారు. 23వేల ఉపాధ్యాయ ఉద్యోగాలను భర్తీచేస్తూ మెగా డిఎస్సీ ప్రకటిస్తామని చెప్పారని, ఇపుడు సిఎం సలహాదారులే అసలు డిఎస్సీ ఎందుకో చెప్పండి అని దబాయించటం వైకాపా మోసాన్ని వెల్లడిస్తోందని పేర్కొన్నారు. డిఎస్సీకి సిద్ధమవుతున్న అభ్యర్థులు, గ్రూప్ 2 ఉద్యోగార్థుల ఆందోళనలు, వారు పార్టీకి అందించిన విజ్ఞాపనలను పవన్ కల్యాణ్ దృష్టికి నాయకులు శుక్రవారం సాయంత్రం తీసుకొచ్చారు.. గ్రూప్2 పరీక్షను ఈనెల 25న నిర్వహిస్తామని చెప్పారని, అదేరోజు బ్యాంకు పీఓ ఉద్యోగాలకు మెయిన్స్ ఉందని, ఏమాత్రం ప్రణాళిక లేకుండా ఏపీపీఎస్సీ షెడ్యూల్ ఇవ్వడటంపై నిరుద్యోగులు ఆందోళనలో ఉన్నారని నాయకులు తెలిపారు.. ఈ అంశాలపై పవన్‌కళ్యాణ్ స్పందిస్తూ కృష్ణాజిల్లా పర్యటనలో భాగంగా అవనిగడ్డ వెళ్లినపుడు డిఎస్సీకి సిద్ధం అవుతున్న యువకుల ఆవేదన తెలుసుకున్నానని, అలాగే పోలీసు కానిస్టేబుల్ ఉద్యోగాలకు సన్నద్ధమైన వాళ్లూ , ఇబ్బందులు పడుతున్న విషయం తన దృష్టికి వచ్చిందన్నారు.



ఆ ఉద్యోగాలకు ప్రకటన వచ్చి ఏడాది దాటినా ఇప్పటికీ నియామకాలు చేయలేదన్నారు.. నిరుద్యోగుల ఆందోళనను గుర్తించే మనసు ఈ పాలకు లేదన్నారు. ఏటా జాబ్ క్యాలెండర్ ఇస్తామన్నారని, ఈ హామీని కూడ గాలికొదిలేశారన్నారు. ఏరుదాటి తెప్ప తగలేసిన ఈ పాలకులకు నిరుద్యోగుల ఆందోళన ఎలా ఉందో మన పార్టీ తరపున తెలియజేద్దామన్నారు.. భవిష్యత్‌పై ఎన్నో ఆశలు పెంచుకున్న యువతకు జనసేనపార్టీ భరోసా ఇస్తుందన్నారు. త్వరలో విడుదల చేసే ఉమ్మడి మేనిఫెస్టో వారి ఆకాంక్షలకు అనుగుణంగా ఉంటుందని పవన్ పేర్కొన్నారు.


శుక్రవారం మీడియా సమావేశంలో మాట్లాడుతున్న మాణికం ఠాగూర్

## అధికారంలోకి వస్తాం

### ప్రణాళికలు రూపొందిస్తున్నాం

### రాష్ట్ర కాంగ్రెస్ ఇన్‌చార్జి మాణికం ఠాగూర్

**అనంతపురం, ఫిబ్రవరి 16 ప్రభాతవార్త బ్యూరో :** ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో 2024లో కాంగ్రెస్‌పార్టీ అధికారంలోకి వచ్చేందుకు ప్రణాళికలు వేస్తున్నాం అని ఏపి కాంగ్రెస్ వ్యవహారాల ఇన్‌చార్జ్ మాణిక్యం ఠాగూర్ వెల్లడించారు. ఇక్కడ కాంగ్రెస్ ఎన్నికల ప్రచారానికి తెలంగాణ సీఎం రేవంత్‌రెడ్డి,కర్ణాటక సీఎం సిద్ద రామయ్య తదిత >>2

# నేడే సమాచార ఉపగ్రహ ప్రయోగం

### 'షార్'లో ఏర్పాట్లు పూర్తి

### ముహూర్తం సాయంత్రం 5.35 గంటలకు

### నిర్ణీత కక్ష్యకు చేరితే డిజిటల్ ఇంటర్నెట్ రంగాలకు ఎంతో మేలు

**శ్రీహరికోట (తడ), ఫిబ్రవరి 16 ప్రభాతవార్త:** భారత అంతరిక్ష పరిశోధన చరిత్రలో శాస్త్రవేత్తలు మరో అత్యంత కీలకమైన ఉపయో గాత్మకమైన ఉపగ్రహాన్ని శనివారం ప్రయోగిస్తున్నారు. శ్రీహరికోట లోని సెకండ్ లాంచ్ ప్యాడ్ నుంచి జిఎస్ఎల్‌వి ఎఫ్14 రాకెట్ ద్వారా ఇన్‌శాట్ 3డిఎస్ పేరుతో సమాచార సేవలకు ఉపగ్రహాన్ని అంతరిక్షంలోకి ప్రవేశపెట్టేందుకు సిద్ధమయ్యారు. 2274 కిలోల బరువు ఉన్న కనీసం పదేళ్ల పాటు దేశానికి సేవలు అందిస్తుందని అనుకుంటున్న ఇన్‌శాట్ 3డిఎస్ బహుళ ప్రయోజనాల కోసం రూపొందించబడింది. ఇప్పటికే భారత్ ఎన్నో ఇన్‌శాట్ ఉపగ్రహాలను అంతరిక్షంలోకి చేర్చి ఉంది. అయితే వాటిలో కొన్ని కాలం తీరాయి. మరికొన్ని ఉపగ్రహాలు విజయవంతంగా కక్ష్యకు చేరలేకపోయాయి. గతంలో భారీ ఉపగ్రహం ఇన్‌శాట్ 3డిని అనుకున్న కక్ష్యలోకి చేర్చలేకపోయిన శాస్త్రవేత్తలు ప్రస్తుతం ఇన్‌శాట్ 3డిఎస్ పేరుతో సరికొత్తగా శాటిలైట్‌ను రూపొందించి ప్రయోగిస్తున్నారు. ఈ ఉపగ్రహ నిర్మాణం కూడా కొత్త డిజైన్‌తో రూపొందించారు. జియో సింక్రనస్ శాటిలైట్ లాంచ్ వెహికల్ (జిఎస్ఎల్‌వి) సిరీస్‌లో ఇప్పటికి 15 రాకెట్లను శ్రీహరికోట నుంచి ప్రయోగించి ఉన్నారు. రెండు వేల కిలోలకు పైగా ఉపగ్రహాలను అలవోకగా అంతరిక్షంలోకి చేర్చగలిగే సామర్థ్యం కలిగిన ఈ తరహా రాకెట్లలో కొన్ని ఫెయిల్యూర్స్ ఉన్నాయి. అయితే ఇటీవల జిఎస్ఎల్‌వి ప్రయోగాలు కూడా మన సాంకేతిక పరిజ్ఞా నంతోనే రూపొందించబడి విజయవంతమయ్యాయి. ప్రస్తుతం 10వసారి పూర్తి స్వదేశీ సాంకేతిక పరిజ్ఞానంతో రాకెట్‌లోని మూడవ కీలకదశ అయిన క్రయోజనిక్ ఇంజన్‌ను రూపొందించుకొని శాస్త్ర వేత్తలు 16వ జిఎస్ఎల్‌వి ప్రయోగానికి సిద్ధమయ్యారు. ఈ రాకెట్ మూడు దశలతో నిర్మితం కాగా, >>2



ఇస్రో ప్రయోగిస్తున్న ఇన్‌శాట్ 3డిఎస్ ఉపగ్రహం

## 26 నుంచి కాంగ్రెస్ ఎన్నికల శంఖారావం

### అగ్రనేతలు ఖర్గే, ప్రియాంక రాక

**అనంతపురం, ఫిబ్రవరి 16 ప్రభాతవార్త బ్యూరో** అనంతపురంలో శుక్రవారం రాయలసీమలోని 8 జిల్లాల కాంగ్రెస్ పార్టీకి చెందిన మండల, పార్టీ నాయకులతో కాబోయే ఎన్నికల్లో అనుసరించాల్సిన వ్యూహంపై, ఈ నెల 26వ తేది అనంతపురంలో జరగబోయే సభను విజయవంతం గురించి ప్రత్యేక సమావేశం కాంగ్రెస్ పార్టీ నిర్వహించింది. అనంతపురం శివారులోని ఒకకళ్యాణ మండపంలో జరిగిన ఈ సమావేశంలో కాంగ్రెస్ >>2




శుక్రవారం న్యూఢిల్లీలో జరిగిన 'లక్ష్య' సమావేశంలో పాల్గొన్న కేంద్రమంత్రి అనురాగ్ ఠాకూర్ తదితరులు

# అధికారంలోకి వస్తాం

>> రులు వస్తారన్నారు. అనంతపురంలో శుక్రవారం రాయలసీమలో కాంగ్రెస్ పార్టీకి చెందిన మండల పార్టీ నాయకులతో కాబోయే ఎన్నికల్లో అనుసరించాల్సి న వ్యూహంపై ప్రత్యేక సమావేశం కాంగ్రెస్ పార్టీ నిర్వహించింది. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ అగ్రనేతలు ఎన్.రఘువీరారెడ్డి, డాక్టర్ సైలజనాథ్, తులసిరెడ్డి, రాజు, జంగా గౌతం, శంకర్, దాదా గాంధీ, కెటి శ్రీధర్, ప్రతాప్‌రెడ్డి, కోటా సత్యం, సుధా కర్ తదితరులు రాయలసీమలోని 8 జిల్లాల కాంగ్రెస్ నాయకులు నుంచి పాల్గొన్నారు. ఈ సందర్భంగా జరిగిన విలేకరుల సమావేశంలో ఆంధ్ర కాంగ్రెస్ వ్యవహారాల ఇన్‌చార్జ్ మాణిక్యం ఠాగూర్ మాట్లాడుతూ.. కాంగ్రెస్ పార్టీ ఎ న్నికలకు రెడీ గా ఉంది అని తెలంగాణ సీఎం రేవంత్‌రెడ్డి విశాఖపట్నం జరిగే కాంగ్రెస్ సభకి వస్తున్నారని ఆయన వెల్లడించారు. రాష్ట్రంలో జరిగే ఎన్నికల ప్రచారంలో తెలంగాణ సీఎంతో పాటు కర్ణాటక కాంగ్రెస్ ముఖ్యమంత్రి సిద్దరామయ్య కూడా పాల్గొంటారని ఆయన వెల్లడించారు. కాంగ్రెస్ అగ్రనాయకురాలు ప్రియాంకా గాంధీ కూడా ఎన్నికల ప్రచారంలో పాల్గొని ఏపిలో కాంగ్రెస్ అభ్యర్థుల విజయం కోసం పని చేస్తారన్నారు. కాంగ్రెస్ అగ్ర నాయకురాలు రాహుల్ గాంధీ ఏపికు ప్రత్యేక హోదాకు కట్టుబడి ఉన్నారు అని ఆయన స్పష్టం చేశారు. ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి వైఎస్.జగన్‌మోహన్‌రెడ్డి ఏపి ప్రయోజనాలను బిజెపి దగ్గర తాకట్టుపెట్టారని మాణిఖ్యం ఠాగూర్ విమర్శించారు. మా అజెండా చాలా క్లియర్‌గా ఉంది, రాబోయే ఎన్నికల్లో ఆంధ్రా లో కూడా తప్పకుండా గెలుస్తాం అని ఆయన జోష్యం చెప్పారు.

**26న అనంతపురం నుంచి ఎన్నికల ప్రచారం : రఘువీరారెడ్డి**

విలేకరుల సమావేశంలో కాంగ్రెస్‌పార్టీ సీనియర్ నాయకులు, సిడబ్ల్యూసీ మెంబర్ రఘువీరారెడ్డి మాట్లాడుతూ.. ఈ నెల 26న ఏఐసిసి అధ్యక్షులు ఖర్గేతో ఎన్నికల శంఖారావం అనంతపురం జిల్లా నుంచి ప్రారంభిస్తామన్నారు. ఈ సభకు పెద్ద ఎత్తున పెద్ద కాంగ్రెస్ అభిమానులు సమీకరించి ఎన్నికల ప్రచారాన్ని ప్రారంభిస్తాం అన్నారు. 26వ తేదిన ఖర్గే, షర్మిల, మాణిక్యం ఠాగూర్‌లతో కలసి ఎన్నికల ప్రచారం ప్రారంభిస్తామన్నారు. దురదృష్టం కొద్ది ప్రాంతీయ పాఈర్టలు మూడు ఏపిని నాశనం చేశార న్నారు. కాంగ్రెస్ పార్టీ తరపున మేనిఫెస్టో తయారవుతోంది. పోలవరం, రాజధాని, ప్రత్యేక హోదా ఇవ్వన్ని మేనిఫెస్టోలో ఉంటాయని చెప్పారు. ఎ న్నికల్లో పొత్తు పెట్టుకొన్న విషయం కాంగ్రెస్ పార్టీ ఇండియా కూటమితో వచ్చే అందరితో మాట్లాడతాం అన్నారు. కాంగ్రెస్ పార్టీ చనిపోయింది అన్న పెద్దిరెడ్డి వ్యాఖ్యలపై రఘవీరారెడ్డి ఫైర్ అయ్యారు. ఖూనీలు చేసే వారు కూడా మా గురించి మాట్లా డితే ఎలా అని మాజీ మంత్రి రఘువీరారెడ్డి తెలిపారు. బీజేపి మా పార్టీ ఖాతాలు ఫ్రీజ్ చేయడం చూస్తే మమ్మలని చూస్తే ఎంత భయంగా ఉందో అర్థం అవుతుంది. కాంగ్రెస్ పార్టీ ఖాతాలో ఉన్న డబ్బు లు అంత ప్రజల దగ్గర నుంచి సేకరించిన విరాళాలు తీసుకున్నదే అని ఆయన వ్యాఖ్యానించారు.

## రాష్ట్ర ఓబిసి చైర్మన్‌గా రంగనాథ్ నియామకం

>>స్థాయి కమిటీలను ఏర్పాటు చేయాలని ఓబిసిల సమస్యలపై వాటి పరిష్కార దిశగా శ్రమించాలని రంగనాథ్‌కు సూచనలు చేశారు. రాష్ట్ర ఓబిసి అధ్యక్షులుగా బాధ్యతలు చేపట్టిన రంగనాథ్ మాట్లాడుతూ తప్పకుండా ఆంధ్ర ప్రదేశ్‌లో ఓబిసిలు విద్యా ఉద్యోగ రాజకీయ రంగాల్లో బలోపేతం అయ్యే విధంగా పని చేస్తామని అన్నారు.

# నాణ్యమైన విద్య మనహక్కు

>> తనకు కావాల్సి న వర్టికల్స్ చదువుకునే వీలు కలుగు తుంది.విదేశాలకు వెళ్ళి అక్కడి మేటి కాలే జీల్లో చదువుకోలురి ఎంతో మంది విద్యార్థులు హర్వర్డ్,ఎంఐటీ, ఆక్స్ఫర్డ్,కేంబ్రిడ్జి, యుసిబర్క్లీ, లండన్ స్కూల్ ఆఫ్ ఏకనామిక్స్ వంటి ప్రపంచ ప్రసిద్ది చెందిన విశ్వవిద్యాలయాలు రూపొందించిన కోర్సు లను సులభంగా నేర్చుకునే వెసులుబాటు,ఆ విశ్వవిద్యాలయం వారే ఆ సబ్జెక్టులకు ఆన్‌లైన్‌లో పరీక్షలు నిర్వహించి సర్టిఫికెట్లు ఇస్తారు.ఆ క్రెడిట్స్ మన కరిక్యూమ్లో భాగమవుతాయి.తద్వారా మన పిల్లలు గ్లోబల్ స్టూడెంట్‌గా ఎదుగుతారు. వచ్చే పదేళ్ళలో టెన్త్ విద్యార్థి ఐబీ విద్యాబోధన అందించే దిశగా అడుగులు వేస్తున్నామన్నారు.ఐబీ వాళ్ళతో ఎంవోయూ చేసుకున్నామన్నారు. వచ్చే విద్యాసం వత్స రం టీచర్లుకు సామర్ధ్యాన్ని పెంచడంపై దృష్టిపెట్టామన్నారు.ఆరో తరగతి నుంచి ప్రతి తరగతి గదిని డిజిటలైజేషన్ చేస్తున్నామన్నారు.ట్యాబ్స్ ఇచ్చి పిల్లలకు చదువులు సులభంగా అర్థమయ్యేలా చేస్తున్నామన్నారు.బైజూస్ కంటెంట్‌తో అనుసంధానం చేసామన్నారు.ఈ ప్రయాణం,ఇక్కడితో ఆగిపోకూడదన్నారు. అత్యున్నత విద్యలో కుడా ఇలాంటి అడుగులు వేయాల్సి న అవసరాన్ని భావించి దానిపై దృష్టిపెట్టామన్నారు.ఈ ఐదేళ్ళలో కుడా హయ్యర్ ఎడ్యుకేషన్‌పై పెట్టిన ధ్యాస ఇక ముందు ఎవ్వరు కుడా పెట్టలేదు.పేదరికం పిల్లల చదువులకు అడ్డు రాకూడదన్నారు.దీని కోసం పూర్తి ఫీజు రీఎంబర్స్ మెంట్ ఇచ్చామన్నారు.ప్రతి ఏటా జూన్- జూలై,అలాగే విద్యాసంవత్సం చివరల్లో కుడా వసతి దీవెనను అందిస్తున్నామన్నారు,ఉద్యోగాల సాధనే ధ్యేయంగా పాఠ్య ప్రణాళిక తీసుకుని వచ్చామన్నారు.డిగ్రీలో కుడా బైలింగువల్: టెక్స్ట్ బుక్స్ తీసుకుని వచ్చామన్నారు.డిజిటల్ విద్యలో భాగంగా డిగ్రీలో కుడా బైలింగువల్ పాఠ్యపుస్తకాలు,400లకు పైగా ద్విభాషా పాడ్ క్యాస్ట్‌లు తీపుకుని వచ్చామన్నారు.రాష్ట్రంలోని 18 యూనివర్శిటీల్లో ఖాళీగా ఉన్న 3295 పోస్టుల భర్తీ చేయడానికి ప్రభుత్వం ముందుకు సాగుతోందన్నారు.ఇప్పటికే కోర్టు కేసులు అధిగమించి,నియామక ప్రక్రియ వేగంగా ముందుకు సాగుతొందన్నారు.2019 నాటికి 257 ఉన్నత విద్యాసంస్థలు మాత్రమే నాక్ గుర్తింపు పొందగా,ఈ రోజు రాష్ట్రంలో నాక్ గుర్తింపు పొందిన విద్యాసంస్థలు 437 ఉన్నాయ న్నారు.,ఎడెక్స్‌తో ఒప్పందంతో దాదాపు 2వేలుకు పైగా కోర్సు లు మన పాఠ్యప్రణాళికలో వర్టికల్స్ కింద మన పిల్లలకు అందుబాటులోకి వస్తున్నాయన్నారు.ఐంఐటీ,ఎల్ఎస్ఈ, హర్వర్డ్ ఇంకా ప్రఖ్యాత కాలేజీల కోర్సు లుకుడా దీని ద్వారా నేర్చుకోవచ్చునన్నారు.క్రెడిట్స్ మన పాఠ్య ప్రణాళికలో భాగం అవుతాయన్నారు.మన దగ్గర అందుబాటులో లేని కోర్సు లు కుడా నేర్చుకునే అవకాశం ఉంటుంది.అత్యుత్తమ విశ్వ విద్యాలయాల నుంచి సర్టిఫికెట్లు ఉండడం వల్ల ఉద్యోగం సాధన మరింత సులభతరం అవుతుందన్నారు. మన పిల్లలకు ఇవ్వగలిగిన ఆస్తి విద్య మాత్రమే అన్నారు.నాణ్యమైన విద్య వారికి అందించగలిగితే పేదరికం నుంచి బయటపడతారన్నారు,మంచి కంపెనీల్లో ఉద్యోగాలు లభిస్తాయన్నారు.టాప్-50ర్యాంకింగ్స్‌లో ఉన్న 320 కాలేజీల్లో సీట్లు వస్తే, రూ.1,2కోట్ల వరకు కూడా ప్రభుత్వమే చెల్లిస్తోందన్నారు, విద్యామంత్రి బొత్స సత్యనారాయణ మాట్లాడుతూ ఆన్‌లైన్‌కోర్సు లను ఇప్పుడు తమ ప్రభుత్వం అంతర్జాతీయ ప్రమాణాలతో తీసుకుని రావడం ద్వారా పేద విద్యార్థులకు ప్రపంచస్థాయిలో గుర్తింపు లభిస్తోందన్నారు.ఇప్పటికే మన ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులు అంత ర్జాతీయ స్థాయిలో గుర్తింపును అందుకున్నారన్నారు.ఈ కార్యక్రమంలో భాగంగా సీఎం జగన్ ఎడెక్స్ ఆన్‌లైన్ క్లాసులను ప్రారంభించారు.తన వద్దకు ఈ సందర్భంగా వచ్చిన విద్యార్థినీ,విద్యార్థులను రాష్ట్రంలో అందుబాటులోకి వచ్చిన నూతన విద్యావిధానం గురించి ప్రశ్నించారు.వర్చువల్‌గా వివిధ జిల్లా కలెక్టరేట్ల నుంచి ఆయన విద్యార్థుల అభిప్రాయాలను తీసుకున్నారు.

## నేడే సమాచార ఉపగ్రహ ప్రయోగం

>> అందులో మొదటిది ఘన ఇంధనం, రెండవది ద్రవఇంధనం, మూడవది క్రయోజనిక్ ఇంధనం కావడం విశేషం. ఈ రాకెట్‌తో కేవలం ఒకే ఒక్క ఉపగ్రహాన్ని అంతరిక్షంలోని జియో ట్రాన్స్ ఫర్ ఆర్బిట్‌లోకి చేరుస్తున్నారు. భూమికి 170 కిలోమీటర్లు తక్కువ దూరం, భూమికి 36,647 కిలోమీటర్ల ఎక్కువదూరం దీర్ఘ వృత్తా కార కక్ష్యలోకి చేరిన తర్వాత ఈ ఉపగ్రహాన్ని భూకేంద్రాల నుంచి నియంత్రించి నిర్ణీత కక్ష్యకు చేరుస్తారు. రాకెట్ ప్రయోగం జరిగిన తర్వాత 1123 నిమిషాలకు ఇన్‌శాట్ 3డిఎస్ కక్ష్యలో ప్రవేశిస్తుంది. **షార్‌లో మొదలైన కౌంట్‌డౌన్:** శ్రీహరికోటలో జిఎస్ఎల్‌వి ఎఫ్14 రాకెట్ ప్రయోగానికి సంబంధించి శుక్రవారం మధ్యాహ్నం 2.05గంటలకు కౌంట్‌డౌన్ ప్రారంభించారు. కేవ లం రెండవ దశలో ఇంధనాన్ని సమకూర్చడం, సాంకేతిక వ్యవస్థలను సరిచూసుకోవడం ఈ కౌంట్‌డౌన్ ప్రక్రియలో నిర్వహిస్తున్నారు. పదిహేడున్నర గంటల కౌంట్‌డౌన్ తర్వాత శనివారం సాయంత్రం 5.35 గంటలకు శ్రీహరికోటలోని రెండవ ప్రయోగ వేదిక నుంచి జిఎస్ఎల్‌వి ఎఫ్14 రాకెట్ నింగికి ఎగరనుంది. ఇస్రో ఛైర్మన్ ఎస్.సోమనాథ్ ఇప్పటికే షార్‌ను చేరుకొని ఏర్పాట్లు పర్యవేక్షిస్తున్నారు.



శుక్రవారం యాగంలో పాల్గొన్న చంద్రబాబు, భువనేశ్వరి దంపతులు

## చంద్రబాబు నివాసంలో రాజశ్యామల యాగం

**అమరావతి, ఫిబ్రవరి 16, ప్రభాతవార్త ప్రతినిధి:** టిడిపి జాతీయ అధ్యక్షుడు చంద్రబాబు నాయుడు నివా సంలో శుక్రవారం రాజశ్యామల యాగం చేపట్టారు. మూడు రోజుల పాటు ఈ యాగం జరగనుంది.. ఇందులో భాగంగాతొలిరోజున జరిగిన పూజా కార్యక్రమాలు , యాగ క్రతువులో చంద్రబాబునాయుడు, భువనేశ్వరి దంపతులు పాల్గొన్నారు. 50 మంది రిత్వికులు యాగ నిర్వహణలో పాల్గొన్నారు. రాజ శ్యామల యాగంలో భాగంగా మూడు రోజులపాటు పలురకాల పూజలు, క్రతవులు నిర్వహిం చనున్నారు. ఆదివారం పూర్ణాహుతితో యాగం ముగియనుంది.

## 'వికసిత్ భారత్' దిశగా అడుగులు

>> వద్ద జాతీయ పతాకం ఉన్నదన్నారు. 75 ఏండ్ల స్వాతంత్ర్య సంబారాలను పురస్కరించుకుని నిర్వహించిన ఆజాదీకా అమృత్ మహోత్స వాల్లో భాగంగా హర్ ఘర్ తిరంగా కార్యక్రమాన్ని నిర్వహించుకోవటం జరిగిందన్నారు. ప్రజల్లో దేశభక్తి భావాలను పాదుకొల్పేందుకు హర్ ఘర్ తిరంగా నిర్వహించారన్నారు. గౌరవ భారత ప్రధాని నరేంద్ర మోడి వికసిత్ భారత్ సంకల్పసిద్ధి దిశగా దేశ ప్రజలకు పిలుపునిచ్చారని, 2047 నాటికి భారత్‌ను అభివృద్ధి చెందిన దేశంగా నిలిపి బృహత్ కార్యక్ర మంలో ప్రతి ఒక్కరూ భాగస్వామి కావాలని ఆకాంక్షించారు. ప్రభుత్వవిప్ ఉదయభాను ప్రసంగిస్తూ ఎందరో మహనీయుల త్యాగాల ఫలితంగా మనకు స్వేచ్ఛాస్వాతంత్ర్యాలు లభించాయన్నారు. ఆంధ్రప్రదేశ్ గేట్-వే గావున్న జగ్గయ్యపేటలో ఈకార్యక్రమం నిర్వహించుకోవటం తనకు ఎంతో సంతోషంగా ఉందన్నారు. ఘన చరిత్ర కలిగిన జగ్గయ్యపేటను అన్ని విధాలుగా మరింత అభివృద్ధి చేసేందుకు శక్తివంచన లేకుండా కృషిచేస్తున్నామన్నారు. ఇక నుండి జాతీయ జెండా ప్రాంతాన్ని తిరంగ్ పార్కుగా నామకరణం చేస్తు న్నట్లు ఉదయభాను ప్రకటించారు. ఎంపి కేశినేని శ్రీనివాస్ మాట్లాడుతూ తెలుగుజాతి గర్వపడేలా ఇంత గొప్ప కార్యక్రమాన్ని ఇక్కడ నిర్వహించుకోవటం ఆనందాన్ని కలిగిస్తుందని, ఇందుకు విప్ ఉదయభానును అభినందిస్తున్నానన్నారు. మున్సి పల్ చైర్మన్ రంగాపురం రాఘవేంద్ర మాట్లాడుతూ నిజాయితీకి నిలువెత్తు నిదర్శనంగా పేరుపొందిన గవర్నర్ అబ్దుల్ నజీర్ చేతుల మీదుగా జాతీయ జెండా ఆవిష్కరించుకోవటం, ప్రభుత్వవిప్ ఉదయభాను చేపట్టిన చారిత్రాత్మక విశేషమన్నారు. జగ్గయ్యపేట బౌద్ధస్థూపం వద్ద పురావస్తు మ్యూజియంను ఏర్పాటు చేసేందుకు సహకరించాలని కోరుతూ గవర్నర్‌కు సభలో వినతిపత్రం సమర్పించారు. కలెక్టర్ ఢిల్లీరావు మాట్లాడుతూ జిల్లాలో ఈరోజు చాలా గొప్పరోజని కొనియాడారు. కాగా సభలో జాతీయపతాక సృష్టికర్త పింగళి వెంకయ్య మనుమడు జెవిఎన్ నరసింహం దంపతులను విప్ ఉదయభాను గవర్నర్ చేతుల మీదుగా ఘనంగా సత్కరించారు.

అలాగే జగ్గయ్యపేట అభివృద్ధిలో సిఎస్ఆర్ నిధులు అందిస్తున్న కెసిపి, అల్ట్రాటెక్, రాంకో, కొహేన్స లైఫ్ సైన్సెస్ తదితర కంపెనీల ప్రతినిధులను ఉదయభాను ఘనం గా సన్మానించారు. కార్యక్రమంలో స్థానిక నాయకులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. తొలుత గవర్నర్ దంపతులను పూర్ణకుంభంతో ఉదయభాను-విమలాభాను దంపతులు స్వాగతం పలికారు.

SINGAM KUIL ORANGE FRIDAY
DrawDate on:16/02/24

| DAY - SINGAM SERIES Dr No:226 | DAY - KUIL SERIES Dr No:226 |
|---|---|
| 1st Prize Rs.100000/- 115798 | 1st Prize Rs.100000/- 817331 |
| 2nd Prize Rs.7000/- 77141 | 2nd Prize Rs.7000/- 44470 |
| 3rd Prize Rs.3500/- | 3rd Prize Rs.3500/- |
| 04900 05558 11369 12067 41619 | 05622 15558 16810 30051 57737 |
| 43088 52175 75023 83521 94308 | 63504 84958 86846 91039 99034 |
| 4th Prize Rs.200/- | 4th Prize Rs.200/- |
| 0429 0442 0831 0854 3699 3953 8415 | 0091 0750 1316 1801 4637 5634 7119 |
| 8436 8770 9377 | 7674 8672 9338 |
| 5th Prize Rs.100/- | 5th Prize Rs.100/- |
| 1872 4329 4512 5159 6664 7179 7566 | 2475 2973 3218 4051 4720 5229 5374 |
| 8087 8203 8476 | 6591 7085 7890 |
| 6th Prize Rs.50/- | 6th Prize Rs.50/- |
| 0101 1723 3442 5207 6553 8082 9207 | 0019 1331 2758 3984 5547 7333 8208 |
| 0122 1783 3500 5220 6620 8086 9216 | 0068 1396 2786 4198 5592 7363 8260 |
| 0124 1990 3528 5241 6734 8259 9313 | 0097 1465 2812 4243 5649 7482 8610 |
| 0211 2172 3684 5245 6872 8309 9400 | 0340 1582 3018 4245 5829 7535 8914 |
| 0237 2275 3974 5334 6915 8407 9453 | 0344 1606 3083 4463 5904 7672 8968 |
| 0408 2330 4115 5375 6926 8514 9469 | 0396 1676 3312 4527 6043 7683 9152 |
| 0707 2460 4273 5384 7160 8569 9582 | 0435 1902 3376 4582 6358 7757 9165 |
| 0771 2562 4814 5446 7211 8605 9596 | 0638 1927 3418 4590 6694 7780 9260 |
| 0869 2634 4858 5539 7259 8679 9721 | 0704 1933 3427 5106 6924 7901 9344 |
| 0991 2739 4888 5781 7297 8749 9957 | 0855 1943 3453 5115 6986 7905 9688 |
| 1033 2750 4947 5846 7714 8751 | 0878 1995 3560 5156 6995 7981 |
| 1213 3079 4985 5989 7736 8794 | 0976 1997 3588 5189 7032 8001 |
| 1306 3163 5121 6153 7898 8802 | 0992 2161 3672 5192 7147 8003 |
| 1398 3177 5143 6251 7935 8906 | 1053 2238 3722 5459 7176 8034 |
| 1567 3256 5187 6321 8016 9041 | 1227 2357 3841 5497 7277 8204 |

ROSA DEAR GOLD FRIDAY
DrawDate on:16/02/24

| DAY - ROSA SERIES Dr No:226 | DAY - DEAR SERIES Dr No:226 |
|---|---|
| 1st Prize Rs.100000/- 486202 | 1st Prize Rs.100000/- 354100 |
| 2nd Prize Rs.7000/- 46098 | 2nd Prize Rs.7000/- 75337 |
| 3rd Prize Rs.3500/- | 3rd Prize Rs.3500/- |
| 03007 15779 17700 23235 33283 | 03029 13178 15291 23940 29172 |
| 56089 56090 58779 78505 85528 | 38005 77836 78533 88410 94675 |
| 4th Prize Rs.200/- | 4th Prize Rs.200/- |
| 1294 2343 2671 2839 3851 4578 5604 | 2275 2786 3888 5224 5983 6050 6835 |
| 8227 8877 9168 | 7822 8176 8555 |
| 5th Prize Rs.100/- | 5th Prize Rs.100/- |
| 1214 2170 2287 3350 4029 6162 6252 | 0412 0664 1752 2395 3182 3669 4164 |
| 7081 9698 9965 | 5852 6106 6208 |
| 6th Prize Rs.50/- | 6th Prize Rs.50/- |
| 0136 1599 3330 4336 6334 7727 9316 | 0004 1380 2701 4771 6887 7935 9383 |
| 0176 1626 3349 4379 6397 7744 9332 | 0037 1503 2779 4855 7133 7989 9399 |
| 0205 2042 3436 4438 6400 8044 9362 | 0346 1673 2914 4886 7181 8393 9478 |
| 0501 2165 3508 4523 6568 8306 9455 | 0367 1692 3195 4993 7189 8399 9501 |
| 0706 2253 3653 4538 6611 8383 9534 | 0429 1809 3626 5172 7223 8427 9527 |
| 0750 2282 3794 4654 6743 8434 9782 | 0552 1855 3707 5258 7241 8535 9632 |
| 0812 2352 3806 4739 6746 8609 9800 | 0564 1914 3902 5552 7304 8880 9689 |
| 0834 2385 3854 4770 6751 8790 9820 | 0897 2029 3931 5603 7333 8931 9856 |
| 0998 2466 3900 4834 6757 8832 9882 | 0906 2137 4353 5832 7378 9067 9933 |
| 1015 2574 3995 5096 6786 8860 9969 | 0932 2142 4390 5966 7397 9088 9995 |
| 1102 2635 4005 5208 7055 8902 | 1062 2230 4447 6068 7546 9124 |
| 1113 2741 4079 5243 7070 9079 | 1094 2375 4454 6395 7727 9158 |
| 1221 2948 4088 5511 7104 9151 | 1203 2413 4547 6419 7773 9285 |
| 1245 3159 4218 5513 7635 9213 | 1216 2534 4575 6671 7799 9331 |
| 1390 3292 4323 6082 7660 9239 | 1274 2603 4578 6693 7899 9357 |

THANGAM VAIRAM CHARM FRIDAY
DrawDate on:16/02/24

| DAY - THANGAM SERIES Dr No:226 | DAY - VAIRAM SERIES Dr No:85 |
|---|---|
| 1st Prize Rs.100000/- 263290 | 1st Prize Rs.50000/- 638675 |
| 2nd Prize Rs.7000/- 88185 | 2nd Prize Rs.7000/- 54827 |
| 3rd Prize Rs.3500/- | 3rd Prize Rs.3500/- |
| 06695 17334 18568 21915 42425 | 07497 30570 31930 40421 57221 |
| 44177 78274 79235 86644 98955 | 58361 60932 67129 84975 97424 |
| 4th Prize Rs.200/- | 4th Prize Rs.200/- |
| 0013 1793 3059 3242 3450 3840 6517 | 0472 1988 3732 4774 4835 4898 6715 |
| 6743 9687 9904 | 7231 8604 9525 |
| 5th Prize Rs.100/- | 5th Prize Rs.100/- |
| 1965 2729 3009 3120 4415 4643 4812 | 1766 2226 3309 5295 7596 8340 8759 |
| 5209 7550 9196 | 9176 9275 9297 |
| 6th Prize Rs.50/- | 6th Prize Rs.50/- |
| 0116 1980 3392 4905 6782 7716 9354 | 0041 1396 3561 4672 6494 8140 9431 |
| 0124 2012 3502 5028 6965 7792 9405 | 0172 1415 3616 4701 6646 8267 9516 |
| 0155 2115 3667 5150 7041 8144 9614 | 0213 1618 3668 4730 6734 8465 9536 |
| 0525 2161 3698 5471 7176 8472 9638 | 0347 1621 3728 4760 6794 8469 9549 |
| 0843 2183 3776 5704 7197 8556 9838 | 0359 1645 3748 4825 6808 8575 9723 |
| 0876 2184 3823 5911 7214 8727 9860 | 0403 1646 3970 4910 6831 8739 9768 |
| 0976 2249 4063 6002 7237 8743 9915 | 0448 1676 4044 4964 6937 8852 9790 |
| 1352 2326 4192 6274 7423 8781 9923 | 0462 1873 4054 5309 7233 8917 9808 |
| 1370 2385 4226 6337 7428 8871 9978 | 0576 2188 4099 5390 7390 8972 9946 |
| 1563 2462 4288 6357 7440 8898 9982 | 0614 2321 4226 5452 7537 9023 9976 |
| 1705 2500 4353 6461 7457 8952 | 0649 2941 4245 5610 7592 9026 |
| 1808 2558 4644 6511 7475 9012 | 0825 3481 4249 5739 7770 9042 |
| 1819 2670 4686 6531 7539 9078 | 0933 3486 4367 5745 7774 9100 |
| 1933 2730 4732 6628 7564 9120 | 0964 3544 4397 5857 7787 9205 |
| 1944 3049 4772 6630 7642 9217 | 1267 3556 4591 6198 8094 9401 |

NALLANERAM MANI CHARM FRIDAY
DrawDate on:16/02/24

| DAY - NALLANERAM SERIES Dr No:226 | DAY - MANI SERIES Dr No:85 |
|---|---|
| 1st Prize Rs.50000/- 946868 | 1st Prize Rs.50000/- 795697 |
| 2nd Prize Rs.7000/- 38134 | 2nd Prize Rs.7000/- 97572 |
| 3rd Prize Rs.3500/- | 3rd Prize Rs.3500/- |
| 00301 09849 12441 30265 31101 | 11353 33830 38945 44774 46538 |
| 31597 38522 71341 76815 88560 | 59287 80009 80157 90840 99072 |
| 4th Prize Rs.200/- | 4th Prize Rs.200/- |
| 0064 2105 2573 2877 4859 4897 5493 | 0220 1701 1927 3851 4125 5589 6115 |
| 8846 9248 9865 | 7787 8288 9365 |
| 5th Prize Rs.100/- | 5th Prize Rs.100/- |
| 1605 2540 2681 3904 4663 5865 6157 | 0490 0881 1764 2072 2698 3764 4873 |
| 7160 9965 9986 | 4875 6559 9790 |
| 6th Prize Rs.50/- | 6th Prize Rs.50/- |
| 0057 2124 3366 4700 6289 7381 8673 | 0045 1840 3628 4765 5939 7602 9081 |
| 0500 2241 3548 4739 6305 7412 8825 | 0139 1861 3724 4834 5989 7606 9123 |
| 0598 2337 3762 4801 6321 7736 9024 | 0159 1903 3736 4903 6140 7609 9184 |
| 0634 2342 3795 4918 6438 7852 9288 | 0343 1930 3791 4983 6191 7611 9238 |
| 0777 2410 3816 5059 6509 7907 9481 | 0457 2175 3835 5155 6300 7653 9474 |
| 0858 2477 3829 5138 6534 7971 9703 | 0476 2343 4010 5167 6387 7781 9477 |
| 1133 2484 3849 5529 6671 7993 9739 | 0543 2352 4065 5261 6400 8059 9655 |
| 1310 2772 3925 5687 6864 8188 9940 | 0775 2680 4098 5384 6502 8428 9684 |
| 1451 2825 3971 5763 6897 8201 9955 | 0878 2770 4223 5398 6689 8468 9771 |
| 1494 2848 4072 5780 6904 8269 9969 | 0961 2796 4367 5444 6860 8555 9827 |
| 1692 2888 4103 5926 7171 8296 | 1010 2852 4373 5496 7185 8606 |
| 1709 2955 4134 5954 7189 8319 | 1447 2876 4544 5692 7227 8743 |
| 1797 3272 4224 6035 7213 8416 | 1462 3057 4637 5731 7403 8789 |
| 1930 3276 4441 6127 7264 8579 | 1524 3245 4675 5877 7406 9036 |
| 2093 3297 4599 6139 7376 8672 | 1526 3293 4720 5889 7411 9066 |

KUMARAN VISHNU STORM FRIDAY
DrawDate on:16/02/24

| DAY - KUMARAN SERIES Dr No:226 | DAY - VISHNU SERIES Dr No:226 |
|---|---|
| 1st Prize Rs.50000/- 528476 | 1st Prize Rs.50000/- 842526 |
| 2nd Prize Rs.7000/- 63817 | 2nd Prize Rs.7000/- 76714 |
| 3rd Prize Rs.3500/- | 3rd Prize Rs.3500/- |
| 11253 40471 43141 44187 46071 | 10912 27654 35782 36944 55032 |
| 46248 56286 68009 75954 96717 | 59582 76703 80037 81659 92315 |
| 4th Prize Rs.200/- | 4th Prize Rs.200/- |
| 0906 1764 2056 3139 4920 5154 5463 | 1148 1422 1450 3549 4026 4096 4775 |
| 5828 9356 9423 | 5585 6338 8984 |
| 5th Prize Rs.100/- | 5th Prize Rs.100/- |
| 0666 0988 2073 3261 5048 6115 6281 | 1532 2205 3487 3498 4101 4593 5287 |
| 7711 7955 8185 | 7370 8746 9872 |
| 6th Prize Rs.50/- | 6th Prize Rs.50/- |
| 0155 1660 3354 4837 5709 7612 9106 | 0158 2547 3867 5191 6840 7925 9263 |
| 0165 1724 3395 4909 5856 7693 9279 | 0226 2549 3937 5240 6859 8009 9347 |
| 0225 1944 3433 4923 5872 7836 9283 | 0303 2600 4012 5412 6988 8212 9585 |
| 0379 2034 3521 4945 6125 7886 9297 | 0661 2671 4042 5647 7021 8298 9598 |
| 0582 2204 3704 4984 6695 7959 9382 | 1001 2698 4189 5853 7139 8339 9692 |
| 0705 2363 3898 4998 6723 7979 9493 | 1070 2950 4531 5961 7168 8379 9705 |
| 0805 2405 3924 5034 6814 8016 9652 | 1222 2969 4538 6100 7232 8469 9712 |
| 0824 2414 4043 5062 6874 8199 9711 | 1269 3081 4556 6291 7246 8472 9741 |
| 0943 2451 4055 5103 7137 8260 9776 | 1348 3151 4597 6292 7385 8484 9840 |
| 0973 2593 4113 5116 7177 8386 9892 | 1428 3247 4633 6381 7477 8602 9977 |
| 1264 2604 4216 5448 7348 8480 | 1688 3334 4662 6491 7527 8876 |
| 1357 2635 4221 5526 7467 8706 | 1901 3445 4671 6666 7533 9008 |
| 1406 2856 4260 5577 7488 8719 | 2181 3566 4793 6784 7570 9036 |
| 1415 3134 4268 5636 7550 8784 | 2380 3659 4887 6793 7787 9052 |
| 1491 3253 4794 5638 7562 8992 | 2383 3844 5056 6836 7922 9129 |

SWARNALAXMI LION DIAMOND FRIDAY
DrawDate on:16/02/24

| SWARNALAXMI SERIES Dr No:226 | DAY - LION SERIES Dr No:85 |
|---|---|
| 1st Prize Rs.50000/- 574300 | 1st Prize Rs.50000/- 638914 |
| 2nd Prize Rs.7000/- 41463 | 2nd Prize Rs.7000/- 73139 |
| 3rd Prize Rs.3500/- | 3rd Prize Rs.3500/- |
| 17354 17908 28589 39354 39736 | 16344 27236 38554 49379 49887 |
| 52454 63207 74879 85442 96936 | 51727 62187 73646 84736 95959 |
| 4th Prize Rs.200/- | 4th Prize Rs.200/- |
| 0374 0613 2171 4335 5267 7112 8829 | 2085 2410 2826 6019 7529 7634 8406 |
| 8914 9040 9703 | 8884 9239 9604 |
| 5th Prize Rs.100/- | 5th Prize Rs.100/- |
| 0657 3397 4282 5338 5582 7907 7986 | 2212 2722 3181 5360 5642 6505 6828 |
| 8922 9061 9988 | 7899 8895 9052 |
| 6th Prize Rs.50/- | 6th Prize Rs.50/- |
| 0060 1604 2884 4859 6267 7484 9095 | 0114 1203 2460 4116 5920 7092 8783 |
| 0075 1732 3217 4920 6282 7528 9171 | 0309 1225 2584 4181 6004 7402 8858 |
| 0087 1745 3361 4947 6379 7686 9179 | 0341 1273 2585 4365 6069 7468 9019 |
| 0142 1780 3398 4987 6533 7699 9202 | 0343 1357 2651 4368 6190 7532 9138 |
| 0215 1948 3514 5030 6599 7709 9565 | 0414 1492 2701 4371 6203 7667 9276 |
| 0512 2053 3543 5035 6633 7753 9596 | 0544 1568 2781 4493 6285 7792 9427 |
| 0692 2180 3644 5140 6784 8247 9646 | 0648 1597 2907 4596 6339 7913 9457 |
| 0859 2192 3783 5142 6945 8408 9860 | 0831 1714 3002 4823 6398 7971 9555 |
| 0992 2333 3800 5193 7202 8531 9960 | 0838 1765 3163 4824 6464 7993 9872 |
| 1118 2347 3850 5225 7242 8602 9981 | 0850 1813 3201 5427 6508 8074 9906 |
| 1272 2358 4129 5251 7250 8696 | 0889 1978 3591 5462 6612 8220 |
| 1440 2484 4402 5793 7339 8885 | 1044 1983 3614 5492 6744 8361 |
| 1482 2661 4422 5854 7347 8953 | 1086 2097 3806 5688 6973 8382 |
| 1524 2692 4701 6119 7441 9046 | 1121 2336 3905 5762 6976 8476 |
| 1543 2798 4826 6249 7452 9063 | 1191 2421 3999 5810 6986 8647 |

# దేశవ్యాప్త గ్రామీణ బంద్ విఫలం

### సరిహద్దులో కొనసాగుతున్న రైతుల నిరసన, రైతు మేలుకోసమే ప్రభుత్వ పథకాలు: మోడీ



పంజాబ్-హర్యానా శంభు సరిహద్దువద్ద వాహాలతో మొహరించిన రైతులు

**న్యూఢిల్లీ, ఫిబ్రవరి 16:** తాము పండించిన పంటలకు కనీస గిట్టు బాటు ధర లభించేలా చట్ట బద్ధమైన హామీ ఇవ్వాలని కోరు తూ నిరసన దీక్షలకు దిగిన రైతులు మంత్రు ల కమిటీ జరి పిన చర్చలు కూడా విఫలం కావడంతో ఢిల్లీ సరిహద్దుల్లో రైతులు మళ్లీ నిరసనలకే దిగారు. దేశవ్యాప్తంగా నిర్వహించిన గ్రామీణ బంద్ ఈరోజు దేశంలో పాక్షికంగానే కనిపించింది. కొన్ని రాష్ట్రాల్లో నామమాత్రంగాకూడా లేదన్న వార్తలం దాయి. రైళ్లు, బస్సులు ఇతరరవాణా వ్యవస్థ యధాతథంగా పనిచేసింది. సంయుక్త కిసాన్ మోర్చా సహా ఈనెల16న రైతుసంఘాలు బంద్‌కు పిలుపు నిచ్చిన సంగతి తెలిసిందే. తమ డిమాండ్లసాధనకు రైతులుచేపట్టిన ర్యాలీలో భాగంగా గ్రామీణ బంద్‌ను నిర్వహించాలని పిలుపు నిచ్చారు. ఈక్రమంలోనే శంభు సరిహద్దు వద్ద నిరసన తెలుపుతున్న 70 ఏళ్ల రైతు శుక్రవారం ఉదయం గుండెపోటుకు గురికావడంతో చికిత్స కోసం సమీప ఆసుపత్రికి తరలించారు. చికిత్స పొందుతూనే ఆ రైతు మృతిచెందాడు. మరోవైపు రోహ్‌తక్ హిస్సార్ జాతీయ రహదారిపై మదీనా టోల్‌ప్లాజా, రోహ్‌తక్ పానిపట్ రహదారిపై మక్రాలీ టోల్‌ప్లాజావైపు రైతులు ర్యాలీగా వెళ్లారు. మధ్యాహ్నం 12 గంటలనుంచి మూడు గంటలవరకూ టోల్‌ప్లాజా కార్యకలాపాలను స్తంభింపచేసేందుకు సిద్ధం అయ్యారు. భారత్ బంద్‌కారణంగా పంజాబ్‌లో బస్సు సర్వీసులురద్దయ్యాయి. దీనితో ప్రయాణీకులు తీవ్రఇబ్బందులు పడుతున్నారు. ప్రభుత్వం తమ డిమాండ్లను అంగీకరించేంతవరకూ నిరసన ఆగదని రాకేష్ తికాయిత్ వంటి నేతలు ప్రభుత్వానికి అల్టిమేటమ్ ఇచ్చారు. గిట్టుబాటుధర అనేది ఈరోజుకీరోజు తెచ్చేదికాదని, పరిశీలనలో ఉందని చెపుతున్నప్పటికీ రైతులు మాత్రం తమ డిమాండ్లు పరిష్కరించేంతవరకూ ఆందోళన ఆగదని తెగేసి చెప్పారు. కేంద్రమంత్రుల ముగ్గురు కమిటీ రైతు ప్రతినిధులతో హర్యానాలోచర్చలుజరుపుతున్న సంగతి తెలిసిందే. అయితేచర్చల వివరాలు మాత్రం బయటకు వెల్లడికాలేదు.

**రైతులకు మేలుచేసే పథకాలే: పధానిమోడీ**

ఇదిలా ఉంటే శుక్రవారం హర్యాణాలోపర్యటించిన ప్రధానిమోడీ మాట్లాడుతూ రైతులకు మేలుచేసేపథకాలపైనే మా ప్రభుత్వం పనిచేస్తోందని, గతంలో అన్నదాతలకు బ్యాంకులు రుణాలిచ్చేవికావని, కానీ ఇపుడు మేం వారికి గ్యారంటీ ఇచ్చామని మోడీ తెలిపారు. రైతులు ఆందోళన కొనసాగుతున్నవేళ ఈ వ్యాఖ్యలు ప్రాధాన్యతను సంతరించుకున్నాయి. ఇదిలా ఉంటే రైతులు ఢిల్లీ, పంజాబ్, హర్యానా, పశ్చిమ ఉత్తరప్రదేశ్ సరిహద్దుల్లోనే తమ నిరసనను కొనసాగిస్తున్నారు. ఎట్టిపరిస్థితుల్లోను ఢిల్లీలోనికి ప్రవేశిస్తామని రైతునేతలు ధీమా వ్యక్తంచేస్తున్నారు.

## 26 నుంచి కాంగ్రెస్ ఎన్నికల శంఖారావం

>> అగ్రనేతలు ఎన్.రఘువీరారెడ్డి, డాక్టర్ శైలజానాథ్, తులసిరెడ్డి, రాజు, జంగా గౌతం, శంకర్, దాదాగాంధీ, కెటి శ్రీధర్, ప్రతాప్‌రెడ్డి, కోటా సత్యం, సుధాకర్, వాసు తదితరులు పాల్గొన్నారు. రాయలసీమలోని 8 జిల్లాల కాంగ్రెస్ నాయకులు, క్రియాశీలక కార్యకర్తలు పాల్గొన్నారు. ఈ సందర్భంగా సభలో కాంగ్రెస్ నేతలు మాట్లాడుతూ.. ఈ నెల 26న ఏఐసిసి అధ్యక్షులు ఖర్గేతో ఎన్నికల శంఖారావం అనంతపురం జిల్లా నుంచి ప్రారంభిస్తామన్నారు. ఈ సభకు పెద్ద ఎత్తున పెద్ద కాంగ్రెస్ అభిమామనులు సమీకరించి ఎన్నికల ప్రచారాన్ని ప్రారంభిస్తాం అన్నారు. 26వ తేదిన జరుగు సభాలో ఖర్గే, షర్మిల, మాణిక్యం ఠాగూర్‌లతో కలసి ఎన్నికల ప్రచారం ప్రారంభిస్తాం అన్నారు. సభను విజయవంతం చేయాలని కాంగ్రెస్ కార్యకర్తలను నేతలను కోరారు.

## నామినేషన్లు సక్రమమే

>> నామినేషన్ తిరస్కరించామన్నారు..దీంతో రాజ్యసభకు జరిగే ఎన్నికల్లో వైకాంగ్రెస్ పార్టీకి చెందిన ముగ్గురు అభ్యర్దులే పోటీలో నిలిచారన్నారు.నిబంధనలను అనుసరించి ఈ నెల 20వ తేది సాయంత్రంం వరకు నామినేషన్లు ఉప సంహరణకు గడువు ఉందన్నారు.ఆ గడువు ముగిసిన తరువాత పోటీలో నిలిచిన ముగ్గురు అభ్యర్దులు ఏకగ్రీవంగా ఎన్నికయినట్లు ప్రకటిస్తామన్నారు.ఈ నామినే షన్లు పరిశీలన కార్యక్రమంలో పీవీ సుబ్బారెడ్డి, డిప్యూటీ సెక్రటరీ వనితా రాణి,అభ్యర్దుల తరపు ప్రతి నిధులు పాల్గొన్నారు.

### వారం - వర్జ్యం

తేది : 17-02-2024, శనివారం,
శ్రీ శోభకృత్ నామ సంవత్సరం,
మాఘ మాసం, ఉత్తరాయనం
శిశిర ఋతువు, శుక్లపక్షం
అష్టమి ఉ.8.16, కృత్తిక ఉ.8.45
వ.రా.1.10-2.48
దు.ఉ.6.42-8.16, ధనిష్ట కార్తె
శుభసమయం లేదు
రాహుకాలం-ఉ.9.00-10.30 వరకు

### వార్తాఫలం

**మేషం :** నిపుణుల సలహాలు పాటించి లాభపడతారు. సౌందర్య సాధకాల పట్ల ఆకర్షితులవుతారు.

**వృషభం :** సంవృద్ధికరమైన ఆర్థికవనరులు సంతోషానికి కారణం అవుతాయి.

**మిథునం :** సన్నిహితుల నుండి శుభవార్తలు అందుకుంటారు. క్రమశిక్షణకు ప్రాధాన్యతనిస్తారు.

**కర్కాటకం :** కార్యాలయంలో మీ ప్రతిపాదనలను ఏకగ్రీవంగా ఆమోదగిస్తారు.

**సింహం :** మంచి మాటతీరుతో పదుగురి మెప్పును పొందుతారు. దైవ సందర్శనం చేసుకుంటారు.

**కన్య :** దూరప్రాంతాలలోని మీ వారితో సంభాషణలు సాగిస్తారు. ఋణాలు మంజూరవుతాయి.

**తుల :** పుస్తక పఠనం పట్ల ప్రత్యేక శ్రద్ధ కనబరుస్తారు. ఇంటర్వ్యూలలో విజయం సాధిస్తారు.

**వృశ్చికం :** ఆధ్యాత్మిక ప్రసంగాల పట్ల ఆకర్షితులు అవుతారు. ఉద్యోగస్తులకు అనుకూలం.

**ధనుస్సు :** శత్రువర్గం బలహీనతలు తెలుసుకుని నేర్పుగా వ్యవహరిస్తారు. ఇంటర్వ్యూలలో విజయం సాధిస్తారు.

**మకరం :** గతంలో మీకు సానుకూల పడని వ్యవహారాలు నేడు సానుకూలపడతాయి.

**కుంభం :** బ్యాంకు లావాదేవీలు పరిశీలించుకుంటారు. సంతృప్తి పడతారు. హోదా పెరుగుతుంది.

**మీనం :** దీర్ఘకాలిక ఆశయాలను నెరవేర్చుకొనడానికి కీలక స్థానాలలో ఉన్న వ్యక్తులతో సంభాషణలు సాగిస్తారు.

- శ్రీమతి ములుగు శివజ్యోతి, కాం, హైదరాబాద్

# రాజధాని ఫైల్స్ సినిమా విడుదలపై హైకోర్టు స్టే ఎత్తివేత

**విజయవాడ,ఫిబ్రవరి16,ప్రభాతవార్త ప్రతినిధి:** రాజధాని ఫైల్స్ సినిమా విడుదలపై ఏపీ హైకోర్టు స్టేను ఎత్తివేసింది. స్వేచ్ఛగా ఈ చిత్రాన్ని ప్రదర్శించుకోవచ్చునని ఆదేశాలు శుక్రవారం జారీ చేసింది. సీఎం జగన్ ప్రభుత్వ ప్రతిష్టను దిగజార్చేందుకు ఈ సినిమా తీసారని, గతేడాది డిసెంబర్18న సీబీఎఫ్‌సీ జారీ చేసిన ధృవపత్రాన్ని రద్దు చేయాలంటూ వైకాంగ్రెస్‌పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి లేళ్ళ అప్పిరెడ్డి ఇటీవల కోర్టులో వ్యాజ్యం చేసారు. ఈ నెల 13న విచారణ జరిపిన హైకోర్టు సినిమా ప్రదర్శనను తాత్కాలికంగా నిలవరిస్తూ గురువారం మధ్యంత ఉత్తర్వులిచ్చింది, తాజా శుక్రవారం విచారణను చేపట్టిన హైకోర్టు సెన్సార్ బోర్డు రివైజింగ్ కమిటీ ఇచ్చిన ధృవపత్రాలను పరిశీలించింది. నిబంధనల మేరకు అన్ని సర్టిఫికెట్లు ఉన్నట్లు అభిప్రాయ పడింది. నేటి వరకు సినిమా విడుదలపై ఇచ్చిన స్టేను ఎత్తివేస్తున్నట్లు నేడు స్పష్టం చేసింది. నిబంధనల మేరకు అన్ని సర్టిఫికెట్ల జారీ స్పష్టం చేసింది. కౌంటర్‌ను దాఖలు చేయాలని ప్రతివాదులను హైకోర్టు ఆదేశించింది.

# సత్యవ్రత భాస్కర క్షేత్రంలో రథసప్తమి వేడుకలు

## సూర్యభగవానుని అభిషేకాలు



శ్రీకాళహస్తీశ్వరాలయంలో సూర్య భగవానునికి విశేష అభిషేకాలు నిర్వహిస్తున్న దృశ్యం

**శ్రీకాళహస్తి, ఫిబ్రవరి 16 ప్రభాతవార్త** సత్యవ్రత భాస్కర క్షేత్రంలో పురాణఇతిహాసాలు పేర్కొంటున్న శ్రీకాళహస్తి క్షేత్రంలో రథసప్తమి వేడుకలను ఘనంగా నిర్వహించారు. హిందూ సంస్కృతీ, సాంప్రదాయాల్లో రథసప్తమి విశిష్టమైన పర్వదినంగా భావిస్తారు. ఇంటింటా సూర్యపూజలను నిర్వహించి సూర్యదేవునికి విశేష పూజలను నిర్వహించటం ఆనవాయితి. ఈ నేప ధ్యంలో శుక్రవారం పూజల్లో ఆలయ ధర్మకర్తల మండలి ఛైర్మెన్ అంజూరు తారక శ్రీనివాసులు, ఇఓ నాగేశ్వరరావు దంపతులు పాల్గొన్నారు. ఉదయం నుంచి ఆలయంలో విశేష పూజలు నిర్వహించారు. శివయ్యసన్నిధిలో సూర్యభగవానునికి అభిషేకాలు:- శ్రీకాళహస్తీశ్వ రాలయం లో రథసప్తమి సందర్భంగా సూర్య దేవునికి విశేష పూజలు నిర్వహించారు. స్వామి వారి ఆలయంలోని సూర్యదేవుని విగ్రహానికి విశేష అభిషేకాలు నిర్వహించి పుష్పాలంకరణలు చేసి హారతులిచ్చారు. ఈ అభిషేకాల్లో ఇఓ నాగేశ్వరరావు దంపతులు పాల్గొని పూజలు జరి పించారు. ఆలయ ఇఓ పర్యవేక్షణలో ఏర్పాట్లు జరిగాయి. అభిషేకాల్లోనూ ఆలయానికి విచ్చేసిన భక్తజనం స్వామి వారి ఆలయంలోని సూర్య దేవున్ని దర్శించుకొని భక్తి శ్రద్ధలతో మొక్కు కున్నారు. అలాగే జలవినాయకుని సమీపంలోని సూర్యదేవుని ఆలయంలోనూ విశేష పూజలను నిర్వహించారు. స్వామివారికి అభిషేకాలు నిర్వహించి విశిష్ట అలంకారం చేశారు. స్థానిక భక్తులు పెద్ద సంఖ్యలో సూర్యదేవున్ని దర్శించుకొని పూజలు జరుపు కున్నారు. సూర్యపుష్కరిణి జలాలతో ఇక్కడే వెలసియున్న సూర్యపుష్కరిణి జలాలతో గతంలో స్వామి అమ్మవార్లకు నిత్యం అభిషేకాలను నిర్వహించే వారు. ఇక్కడి సూర్య పుష్కరిణి విశిష్టత గురించి పురాణాల్లో చెప్పబడి వుంది. సూర్య ప్రభ వాహనంపై స్వామి వారిని వుంచి గ్రామోత్సవం నిర్వహించారు. ఊరేగింపు: శ్రీకాళహస్తీశ్వ రాలయంలో శుక్రవారం రథసప్తమి సందర్భంగా ఆలయంలో అభిషేకాల నిర్వహణ తరువాత స్వామి అమ్మవార్లను గ్రామోత్సవానికి తరలించారు. ఉత్సవంతో పాటు ఆలయ ధర్మకర్తల మండలి ఛైర్మెన్ అంజూరు తారక శ్రీనివాసులు రాగా వాహనాల మండపం వద్ద శ్రీకాళ హస్తీశ్వరుని సూర్యప్రభవాహనంపై ప్రతిష్టించారు. పూజలు నిర్వహించి ఉత్సవాన్ని కదలించారు. ఉత్సవాలతో పాటు ఆలయ ఇన్స్పెక్టర్ హరి యాదవ్, సూపరింటెండెంట్ నాగ భూషణం , ఆలయ ఉత్సవ ఉభయదారులు వెంటరాగా ఉత్సవం కన్నుల పండువగా సాగింది, ఉత్స వానికి ఎలాంటి ట్రాఫిక్ ఇబ్బందుల్లేకుండా ఎఎస్ ఐ జనార్ధన్‌నాయుడు పర్యవేక్షించారు.

# తిరుమల సమాచారం

## సూర్యప్రభలో బాలమందిరం విద్యార్థుల సూర్యాష్టకం



**తిరుమల,ఫిబ్రవరి 16ప్రభాతవార్త ప్రతినిధి:** శేషాచలంకొండల్లో సూర్యజయంతి వేళ శుక్రవారం ఉదయం తొలిగా జరిగిన సూర్యప్రభ వాహనసేవలో తిరుపతి ఎస్వీ బాలమందిరం విద్యార్థులు సూర్యాష్టకం పఠించారు. బాలమందిరంలో చదువు కుంటున్న వంద మంది కిపైగా విద్యార్థులు ఆలపించిన "ఆదిత్య హృదయం, సూర్యాష్టకం"సంస్కృత శ్లోకాలు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. ఉత్తరమాఢవీధిలోకి సూర్యప్రభవాహనం చేరుకోగానే విద్యార్థులు లయబద్ధంగా ఈ సూర్యాష్టకం ఆలపించారు. కొన్నేళ్ళుగా బాలమందిరం విద్యార్థులు స్వామివారి వాహనసేవలో శ్లోకాలు ఆలపిస్తున్నారు. గతంలో జరిగిన శ్రీవారి బ్రహ్మోత్సవాలు, ఇతర ఉత్సవాల్లోనూ విద్యార్థులు శ్రీనివాసగద్యం తదితర సంస్కృత శ్లోకాలు ఆలపించి అందరినీ ఆకట్టుకున్నారు. ఈ కార్యక్రమంలో ప్రత్యక్షంగా టిటిడి ఛైర్మన్ భూమన కరుణాకర్‌రెడ్డి, టిటిడి ఇఒ ఏవి ధర్మారెడ్డి, జెఇఒ వీరబ్రహ్మం, సివిఎస్ఒ నరసింహకిశోర్, తిరుపతి జిల్లా ఎస్పి మల్లిక గర్గ్ పాల్గొని విద్యార్థులను అభినందించారు.

## స్థానిక ఆలయాల్లోనూ వేడుకగా రథసప్తమి



**తిరుమల,ఫిబ్రవరి 16ప్రభాతవార్తప్రతినిధి:** ధార్మికసంస్థ తిరుమలతిరుపతిదేవస్థానంకు అనుబంధంగా ఉన్న తిరుపతిలోని గోవిందరాజ స్వామి ఆలయం, కోదండరామస్వామి ఆలయం, తిరుచానూరు పద్మావతిఅమ్మవారి ఆలయం, శ్రీనివాసమంగాపురం కల్యాణవేంకటేశ్వరస్వామి ఆలయాల్లో రథసప్తమి వాహనసేవలు విశేషంగా నిర్వహించారు. ఉదయం నుండి రాత్రి వరకు పలు వాహనసేవలు ఆలయ మాఢవీధుల్లో ఊరేగగా భక్తులు స్వామివారి సేవలో తరించారు. ఉదయం తొలివాహనంగా సూర్యప్రభవాహనంపై స్వామిఅమ్మవార్లు భక్తులకు కటాక్షించారు. తిరుపతి కోదండరామస్వామి ఆలయంలో డిప్యూటీ ఇఒ నాగరత్న, సూపరింటెండెంట్ రమేష్, ఆలయ ఇన్‌స్పెక్టర్లు, చలపతి, సురేష్, గోవిందరాజస్వామి ఆలయంలో డిప్యూటీ ఇఒ వరలక్ష్మి, ఆలయ అర్చకులు, పద్మావతిఅమ్మవారి ఆలయంలో డిప్యూటీ ఇఒ గోవిందరాజన్ ఆలయ అధికారులు, అర్చకులు భక్తులకు ప్రశాంతంగా వాహనసేవలు వీక్షించేలా చూశారు.

## నేటినుండి తిరుపతి గోవిందరాజస్వామి తెప్పోత్సవాలు



**తిరుమల,ఫిబ్రవరి 16 ప్రభాత వార్త ప్రతినిధి:** తిరుమల తిరుపతి దేవస్థానం కు అనుబంధంగా ఉన్న తిరుపతిలోని గోవింద రాజస్వామి ఆలయం పుష్కరిణిలో వారం రోజులపాటు తెప్పోత్స వాలు జరగనున్నాయి. ఏటా స్వామివారికి జరిగే ఈ తెప్పోత్సవాలకు ఆలయ పుష్కరిణి సిద్ధమైంది. 17వతేదీ శనివారం సాయంత్రం నుండి 23వరకు వారంరోజులు వివిధ అలంకరణల్లో స్వామివారు తెప్పలపై విహరించి భక్తులను కటాక్షిస్తారు. 17వతేదీ శనివారం సాయంత్రం 6.30గంటల నుండి 8గటంల వరకు స్వామివారు దేవేరులతో కలసి గోవిందరాజ పుష్కరిణిలో కోదండ రామస్వామిగా, 18న రుక్మిణీ సత్యభామసమేత పార్ధసారధిస్వామిగా, 19న కల్యాణవేంకటేశ్వర స్వామి అలంకరణలో, 20న ఆండాళ్‌అ మ్మవారితో కలసి కృష్ణస్వామిగా, 21న 22,23న మూడు రోజులు గోవిందరాజ స్వామిగా ఉభయ దేవేరులతో కలసి కనువిందుచేస్తారు. చివరిరోజు తెప్పోత్సవం అనంతరం ఆల యానికి ఎదురుగా ఉన్న ఆంజనేయ స్వామి సన్నిధికి స్వామివారు వేంచేస్తారు.

## మినీబ్రహ్మోత్సవానికి తరలివచ్చిన అశేష భక్తులు

### - సంతృప్తికరంగా సౌకర్యాలు



**తిరుమల,ఫిబ్రవరి 16ప్రభాతవార్తప్రతినిధి:** సూర్యజయంతి సందర్భంగా కలియుగవైకుంఠం తిరుమలలో శుక్రవారం జరిగిన ఏడువాహనసేవల వీక్షణకు అశేషసంఖ్యలో భక్తులు తరలివచ్చారు. ఉదయం 5.30గంటల నుండి రాత్రి 9గంటల వరకు భక్తులు ఆలయ మాఢవీధుల్లోని గ్యాలరీల్లో ఏర్పాటుచేసిన తాత్కాలిక షెడ్లలో వేచివుండి స్వామివారి వాహనసేవలు వీక్షించారు. భక్తులందరికి నిరంతరాయంగా అన్నప్రసాదాలు,తాగునీరు శ్రీవారిసేవకులు పంపిణీ చేశారు. షెడ్లకు అనుబంధంగా మరుగుదొడ్లు, మూత్రవిసర్జనశాలలను భక్తులకు అందుబాటులో ఉంచారు. శ్రీవారి ఆలయం, ఇతర ముఖ్యకూడళ్ళలో శోభాయమానంగా పుష్పాలంకరణ, విద్యుద్దీపాలంకరణలు చేపట్టారు. భక్తుల రద్దీకి అనుగుణంగా కట్టుదిట్టమైన భద్రత ఏర్పాట్లు చేపట్టారు. 2,900మంది శ్రీవారి సేవకులు భక్తులకు సేవలందించారు. ఆలయ మాఢవీధుల్లోని నాలుగు మూలల్లో నాలుగు వైద్యబృందాలు అందుబాటులో ఉంచారు. టిటిడి ఛైర్మన్ భూమన కరుణాకర్‌రెడ్డి, ఇఒ ఏవి ధర్మారెడ్డి, తిరుపతి జిల్లా ఎస్పి మల్లికా గర్గ్ నేతృత్వంలో భక్తులకు సంతృప్తికరంగా సేవలందించారు. ఏడాదిలో జరిగే బ్రహ్మోత్సవాలకు విచ్చేసే తరహాలో రథసప్తమికి దాదాపు లక్షమంది వరకు భక్తులు తిరుమలకు చేరడంతో విశేషంగా సేవలందించారు.

# రూ.53కోట్లతో స్వర్ణముఖి ఆనకట్ట ఆధునీకరణ

## రూ2 కోట్లతో బట్టర్ పై లైట్ల ఏర్పాటు :ఎమ్మెల్యే బియ్యపు మధుసూధనరెడ్డి



స్వర్ణముఖి ఆనకట్ట పనులకు భూమి పూజ అనంతరం మాట్లాడుతున్న ఎంఎల్‌ఏ

**శ్రీకాళహస్తి,ఫిబ్రవరి 16 ప్రభాతవార్త** శ్రీకాళహస్తి నియోజకవర్గంలో మూడు రోజులుగా పాతిక శిలాఫలకాలు వేసామని మరో 100 వేయాల్సి ఉందని శాసనసభ్యుడు బియ్యపు మధుసూధనరెడ్డి అన్నారు. శుక్రవారం రూ. 53కోట్లతో స్వర్ణముఖి నది పై ఆనకట్ట, రూ. 2కోట్లతో నాలుగుమాడావీధుల్లో శ్రీ-కాళ-హస్తిని మరపించే విధంగా విద్యుత్ బట్టర్ ఫ్లై లైట్ల ఏర్పాటుకు ఆయన భూమి పూజలు జరిపారు. దేవస్థానం సారథ్యంలో పోలో మని ధర్మకర్తల మండలి ఛైర్మెన్ అంజూరు తారక శ్రీనివాసులు భూమి పూజలు, శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాలు, సంబాభిషేకాలు ఏర్పాటు చేసారు. ఎన్నికల కోడ్ రాకముందే తాము చేపట్టిన, చేపట్టబోయే పనులకు సంబంధించిన పునాది రాళ్ళ సంబరాలకు ప్రణాళిక రూపొందించి అమలు చేస్తున్నారు. సంజీవరెడ్డి నిర్మించారు:మధుసూధనరెడ్డి అభివృద్ధి చేస్తున్నా!! శ్రీకాళహస్తి నియోజకవర్గ రైతులకు సాగునీరు అందించుటకు 1956లో స్వర్ణముఖి నదిపై ఆనకట్ట నిర్మించి సుమారు 15వేల ఎకరాలకు చెరువుల ద్వారా నీటిని అందిచగా ఈ ప్రాజెక్టు వద్ద ప్రత్యేక ఆనకట్ట నిర్మాణానికి కేంద్ర ప్రభుత్వం నుంచి రూ. 53కోట్లు సాధించామని శాసనసభ్యుడు బియ్యపు మధుసూధనరెడ్డి వివరించారు. ఈ పనులకు శుక్రవారం శంకుస్థాపన చేసారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలుగుదేశం హయాంలో జపాన్ నిధులు రూ. 19కోట్లు మంజూరు కాగా అరా కొర పనులు చేసి కాంట్రాక్టర్, తెలుగుదేశం నాయకులు దిగమింగారన్నారు. నేడు రూ. 53కోట్లతో ఇక్కడ ప్రాజెక్టును రూపకల్పన చేసామన్నారు. ప్రస్తుతం ఆనకట్ట నిర్మించి ఇక్కడ నదిలో నీరు నిల్వ చేయటం వల్ల ఇదో మరో ట్యాంక్‌బండ్‌గా మారటానికి వీలుంటుందన్నారు. అంతేకాక పట్టణ ప్రజల దాహార్తిని తీర్చు భూగర్భ జలాలు పెరగటానికి వీలుంటుందని వివరించారు. మారి రైతు, ప్రజాసంక్షేమ ప్రభుత్వమన్నారు. గతంలో పరిపాలించిన వారిది ప్రకటనలు దిగమింగే పాలన అని సునిశితంగా విమర్శించారు. అంతేకాక స్వర్ణముఖి ఆనకట్ట ఆధునీకరణకు తుడా నిధులు రూ. 7కోట్లు వెచ్చించామన్నారు. రాబోవు రోజుల్లో రూ. 44కోట్లతో శివం టు శివం రింగ్ రోడ్డు నిర్మాణాన్ని స్వర్ణముఖి ఆనకట్ట పక్కనే ఏర్పాటు చేయనున్నామని వివరించారు. గతంలో మంత్రిగా ఉన్న నాయకుడు చేయలేని అభివృద్ధిని ఎంఎల్‌ఏగా ఐదేళ్ళలో చేయగలగటం గర్వకారణంగా ఉందన్నారు. ఇక దేవాలయం పరిసరాల అభివృద్ధికి కట్టుబడి పని చేస్తున్నామని ఎంఎల్‌ఏ మధుసూధనరెడ్డి వివరించారు. అలాగే నాలుగుమాడావీధుల్లో రూ. 15కోట్లు వెచ్చించి అండర్ గ్రౌండ్ విద్యుత్ కేబుల్‌ను ఏర్పాటు చేసామన్నారు. అభివృద్ధి మా అజెండా అని వివరించారు. తాముచేపట్టిన ప్రగతిని కరపత్రాలు ద్వారా ఇంటింటికి తెలియజేస్తామన్నారు. ఈ కార్యక్రమాల్లో ధర్మకర్తల మండలి ఛైర్మెన్ అంజూరు తారక శ్రీనివాసులుతో పాటు ఇరిగేషన్ ఇఇ మదనగోపాల్, ఇఓ నాగేశ్వరరావు, పట్టణ పార్టీ అధ్యక్షుడు పగడాల రాజు, మాజీ కౌన్సిలర్ కంఠాఉదయ్‌కుమార్, మాజీ ఛైర్మెన్ మ్యాగీక్లారా, నందా తదితరులు పాల్గొన్నారు.

# మృతుని కుటుంబసభ్యులు నేడు తిరుపతికి

## - సింహానికి బలైన మృతదేహం మార్చురీలోనే

**తిరుపతి,ఫిబ్రవరి 16ప్రభాతవార్తప్రతినిధి:** తిరుపతి ఎస్వీజూపార్కులో సింహాల ఎన్‌క్లోజర్‌పైకి ఎక్కి లోపలకు దూకి బలైన ప్రహ్లాద్‌గుజ్జర్(39) కుటుంబసభ్యులు శనివారం ఉదయం తిరుపతికి చేరుకుంటున్నారు. సింహం దాడిలో బలైన వ్యక్తి మృతదేహం తిరుపతి ఎస్వీవైద్యకళాశాల మార్చురిలోనే ఉంచారు. ఈ కేసుకు సంబంధించి తిరుపతి ఎంఆర్‌పల్లి పోలీసులు రాజస్థాన్ ఆళ్వార్‌జిల్లా పోలీసులకు సమాచారం అందించారు. అక్కడి పోలీసుల సహకారంతో మృతుని కుటుంబసభ్యులు తిరుపతికి వస్తున్నారు. మృతునికి పెళ్ళయిందని, కుటుంబకలహాలతో రెండు నెలల క్రిందట ఇంటినుండి అలిగి వచ్చేసిన గుజ్జార్ డ్రైవింగ్ లైసెన్స్ ఆధారంగా తిరుపతి పోలీసులు కుటుంబసభ్యులకు సమాచారమిచ్చారు. అతని కుటుంసభ్యులు నలుగురు తిరుపతికి వస్తున్నారు. వారు వస్తేగానీ ఘటనకు సంబంధించి పూర్తి వివరాలు తెలియవనేది పోలీసుల సమాచారం .అయితే గురువారం తిరుపతి జూలో ఎన్‌క్లోజర్‌లో ఉన్న రాజస్థాన్ నుండి వచ్చిన మగసింహం దొంగలపూర్ దాడిచేసి మనిషి రక్తం రుచిచూడటంతో దాన్ని జూలోనే నైట్‌సఫారీలో ఉంచారు. జూ అధికారులు ఈ సింహాన్ని బయటకు వదలడానికి కొంత సాహసం చేయడంలేదు. ఇప్పటికీ బోనులోనే ఉంచారు.

# ఎన్నికల సమయంలో చిత్తూరులో అరాచకాలు సృష్టిస్తారు

## -కేంద్రబలగాలు, పరిశీలకులను నియమించండి

### కేంద్ర ఎన్నికల కమిషన్‌కు అచ్చెన్నాయుడు లేఖ

**అమరావతి, ఫిబ్రవరి 16, ప్రభాతవార్త ప్రతినిధి:** 2021 స్థానిక సంస్థల ఎన్నికల సందర్భంలో ఎన్నికల సంఘాన్ని దూషిస్తూ, జిల్లా కలెక్టర్లను బెదిరించిన వైకాపా మంత్రి పెద్దిరెడ్డి రాబోయే సాధారణ ఎన్నికల్లో సైతం చిత్తూరులో అరాచకాలు సృష్టించే అవకాశం ఉందంటూ రాష్ట్ర టిడిపి అధ్యక్షుడు కె.అచ్చన్నాయుడు భారత ఎన్నికల కమిషనర్‌కు లేఖరాశారు. 2021లో వైకాపా మంత్రి పెద్దిరెడ్డి సాక్షాత్తూ మీడియా సమక్షంలో ఎన్నికల సంఘాన్ని దూషించి, కలెక్టర్లను బెదిరించారని పేర్కొ న్నారు. రాష్ట్రంలో వైకాపా ప్రభుత్వం చేసిన నిరంకుశ పాలన తీరుపై గతంలో ఎన్నికల సంఘానికి అనేకమార్లు ఫిర్యాదు చేసినట్టు తెలిపారు. వాటిని మరోమారు మీదృష్టికి తీసుకొస్తున్నామని పేర్కొన్నారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో అధికారపార్టీ వైకాపా నాయకులు అనేక అరాచకాలకు పాల్పడ్డారని, పోటీచేయాలనుకున్న వారి నామినేషన్ పత్రాలను బలవంతంగా లాక్కెళ్లారని తెలిపారు.. నామినేసన్ కేంద్రంలోకి సైతం వారిని అనుమతించలేదన్నారు. కొందరు వైకాపాశ్రేణులు రాష్ట్ర ఎన్నికల కమిషనర్‌ను సైతం లెక్కచేయలేదన్నారు. రాష్ట్ర ఎనినకల కమీషనర్‌పై మౌఖిక దాడులకు దిగారన్నారు.

# సప్తవాహనాలపై శ్రీనివాసుడు, తొలివాహనంగా సూర్యప్రభవాహనం, చివరి వాహనంగా చంద్రప్రభవాహనం

## రథసప్తమి సందర్భంగా బ్రహ్మోత్సవాలను తలపించిన భక్తుల రద్దీ



**తిరుమల,ఫిబ్రవరి 16ప్రభాతవార్తప్రతినిధి:** మాఘమాసం సప్తమితిధిలో శుక్రవారం సూర్యజయంతి పర్వదినాన శేషాచలదీశుడు శ్రీవేంకటేశ్వరుడు ఒకేరోజు ఏడువాహనాలను అధిరోహించిన భక్తులను కటాక్షించాడు. మినీబ్రహ్మోత్సవమ్‌గా పిలిచే ఈ వాహనసేవల్లో తొలివాహనంగా సూర్యప్రభపై ఉదయం 5.30గంటలకు శ్రీదేవిభూదేవితో కలసి వేంచేపుచేసిన శ్రీమలయప్పస్వామి ఆలయ నాలుగుమాఢవీధుల్లో ఊరేగారు. భక్తుల నుండి కర్పూరహారతులు అందుకున్నారు. ఏడుకొండలవాడా వేంకటరమణా గోవిందా గోవింద అంటూ భక్తులు సూర్యోదయం వేళ సప్తగిరుల్లో భక్తిభావం వెల్లివిరిసింది. రథసప్తమి వాహనసేవల్లో అత్యంత ప్రధానమైనది సూర్యప్రభవాహనసేవ. సర్వలోకాలకు చైతన్యాన్ని కలిగిస్తూ ఉదయించే సూర్యభగవానుడు తన ఉషారేఖలను స్వామివారి పాదాలపై స్పృశించి అంజలిఘటించాడు. ఈ వాహనసేవ అపురూప దృశ్యం తిలకించేందుకు తెల్లవారుజామున 4గంటలనుండే భక్తులు ఆలయ మాఢవీధుల్లోని గ్యాలరీల్లో భక్తితో పులకించారు. సూర్యుడు సకలరోగ నివారకుడు, ఆరోగ్యకారకుడు. సూర్యమండల మధ్యవర్తి శ్రీమన్నారయణుడే. మహాతేజ పూర్ణమైన సూర్యప్రభలో సూర్యనారాయణుడ్ని దర్శిస్తే ఇతోదిక బోగభాగ్యాలు, సత్సంతాన సంపదలు, ఆరోగ్యాలు సిద్దిస్తాయి. ఈ వాహనసేవలో టిటిడి ఛైర్మన్ భూమన కరుణాకర్‌రెడ్డి, టిటిడి ఇఒ ఏవి ధర్మారెడ్డి, జెఇఒ వీరబ్రహ్మం, సివిఎస్ఒ నరసింహకిశోర్, తిరుపతి జిల్లా ఎస్‌పి మల్లిక గర్గ్, అధికారులు, భక్తులు పాల్గొన్నారు. ూర్యజయంతిన శుక్రవారం ఉదయం తిరుమలలో ఐదుతలల శేషునిపై శ్రీమలయప్పస్వామి ఉభయదేవేరులతో కలసి ఊరేగారు. శేషవాహనాన్ని దర్శిస్తే భక్తులకు కుండలినీయోగ సిద్ధిఫలం లభిస్తుంది. వరుసగా గరుడవాహనంపై గజేంద్రమోక్షకుడు ఏడుకొండల దేవుడు భక్తులకు అభయమిచ్చాడు. తనకెంతో ప్రీతిపాత్రమైన గరుడుని వాహనంగా చేసుకుని రథసప్తమిన ఊరేగడం విశేషం. 108 దివ్యదేశాలలో గరుడవాహనానికి ఎంతో విశిష్టత ఉంది. భక్తులు గోవిందనామాలతో శ్రీవారిని దర్శించుకున్నారు. అనంతరం హనుమంతవాహనంపై శేషాచలదీశుడు రామునిగా భక్తులకు దర్శనమిచ్చాడు. హనుమంతుడు భగవత్ భక్తులలో అగ్రగణ్యుడు. త్రేతాయుగంలో శ్రీరాముడికి తనదైన సేవచేసిన భాగ్యం కావడంతో హనుమంతవాహనంగా ఊరేగారు. మధ్యాహ్నం చక్రస్నానం మహోత్సవం అత్యంత వేడుకగా జరిగింది. స్వామివారి ఆలయానికి పక్కనే ఉన్న పవిత్రమైన పుష్కరిణిలో చక్రత్తాళ్వార్‌కు విశేష అభిషేకాలు నిర్వహించిన అర్చకులు అనంతరం మూడుసార్లు పుణ్యస్నానాలాచరించారు. భక్తులు కూడా గోవింద నామస్మరణలతో పుణ్యస్నానాలాచరించారు. సాయంత్రం కల్పవృక్షవాహనం, సర్వభూపాలవాహనం, చివరగా చంద్రప్రభవాహనాలపై స్వామివారు మలయప్పస్వామి ఉభయదేవేరులతో కలసి తన భక్తులను కటాక్షించి మోక్షసిద్ధి కలిగించాడు. ఈ వాహనసేవల్లో పెద్దజీయర్‌స్వామి, చిన్నజీయర్‌స్వామి, టిటిడి ఛైర్మన్ భూమన కరుణాకర్‌రెడ్డి, టిటిడి ఇఒ ఏవి ధర్మారెడ్డి, జెఇఒ వీరబ్రహ్మం, సివిఎస్ఒ నరసింహకిశోర్, తిరుపతి జిల్లా ఎస్పి మల్లిక గర్గ్, ఆలయ ప్రధాన అర్చకుడు వేణుగోపాలదీక్షితులు, వివిఎస్ఒ నందకిశోర్, తిరుమల సిఐలు విజయకుమార్, సత్యనారాయణ, అధికారులు, భక్తులు పాల్గొన్నారు. టిటిడి అధికారులు సకలసౌకర్యాలు, భక్తులకు గ్యాలరీల్లో అన్నప్రసాదాలు, తాగునీరు, పాలు, టీ,కాఫీ, మజ్జిగ నిరంతరాయంగా పంపిణీ చేశారు. సౌకర్యాలతో భక్తులు ఆనందం వ్యక్తం చేశారు.

# రానున్నది కాంగ్రెస్ ప్రభుత్వమే

## -సుప్రీంకోర్టు తీర్పు పై కాంగ్రెస్ నేతల మొక్కులు




**తిరుపతి,ఫిబ్రవరి 16ప్రభాతవార్తప్రతినిధి** కేంద్రంలో ,ఆంధ్రప్రదేశ్‌లో జరగనున్న ఎన్నికల్లో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పాటుకానుందని, ఇందుకు ప్రజలు కూడా సిద్దంగా ఉన్నారని మాజీకేంద్రమంత్రి, మాజీ ఎంపి డాక్టర్ చింతామోహన్ చెప్పారు. ఇప్పటికే కేంద్రప్రభుత్వంపై అనేక రాష్ట్రాల ప్రజలు విసిగిపోయారని, ఆంధ్రప్రదేశ్‌లో వైసిపి ప్రభుత్వం, సిఎం జగన్ పాలన మోసాలమయంగా మారిందని ,ఎన్నికలు ఎప్పుడు జరిగినా ఓడించడానికి సిద్దంగా ఉన్నారని ఆయన పేర్కొన్నారు. ఎలక్ట్రోల్ బాండ్స్‌పై ఐదుమంది న్యాయమూర్తులతో కూడిన సుప్రీంకోర్టు బెంచ్ ఇచ్చిన తీర్పుపై ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారన్నారు. కాంగ్రెస్ పార్టీని గెలిపించేందుకు ప్రజలు సంసిద్ధతతో ఉన్నారన్నారు. సుప్రీంకోర్టు ధర్మాసనం తీర్పుపై శుక్రవారం ఉదయం తిరుపతి అలిపిరి పాదాలమండపం వద్ద కాంగ్రెస్ నేతలు గోవిందనామాలతో, కొబ్బరికాయలు కొట్టి మొక్కారు.

దేశంలో అన్ని వర్గాల ప్రజల సంక్షేమాన్ని కాంక్షించేది కాంగ్రెస్ పార్టీయేనని, సోనియాగాంధీ, మల్లికార్జునఖర్గే నాయకత్వంలో మళ్ళీ కాంగ్రెస్‌కు మంచిరోజులు వస్తాయని ఆయాన విశ్వాసం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో తిరుపతి జిల్లా కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.



'విధ్వంసం' పుస్తకాన్ని ఆవిష్కరించిన చంద్రబాబు, పవన్‌కళ్యాణ్ తదితరులు

# జగన్‌ది ఐదేళ్ల విధ్వంస పాలన

## -పుస్తకావిష్కరణలో చంద్రబాబు: హాజరైన పవన్‌కళ్యాణ్

**అమరావతి, ఫిబ్రవరి 16, ప్రభాతవార్త ప్రతినిధి:** సిఎం జగన్‌ది ఐదేళ్ల విధ్వంస పాలన అని 'విధ్వంసం' పుస్తకం ఒక జర్నలిస్టు ధర్మాగ్రహం అని టిడిపి అధినేత చంద్రబాబునాయుడు అన్నారు. ప్రజలతో సైకో అని పిలిపించుకునే ఏకైక సిఎం జగనే అని అన్నారు. బానిసలుగా ఉంటారో, తిరుగబడతారో ఆలోచించాలని పిలుపునిచ్చారు. సీనియర్ జర్నలిస్టు ఆలపాటి సురేష్‌కుమార్ రచించిన 'విధ్వంసం' పుస్తకావిష్కణ గురువారం రాత్రి విజయవాలోని ఏ1 కన్వెన్షన్‌లో జరిగింది.. ముఖ్యఅతిథిగా చంద్రబాబునాయుడు, జనసేన అధ్యక్షుడు పవన్‌కళ్యాణ్ హాజరయ్యారు. అనంతరం చంద్రబాబు మాట్లాడారు.. ఈ ప్రభుత్వంలో అందరూ బాధితులమే అని అన్నారు. దళితులు, అమరావతి రైతులు, ఉద్యోగులు, పవన్‌కళ్యాణ్, నేనూ బాధితుడ్నే అని అన్నారు. రేపో ఎల్లుండో ఆలపాటి సురేష్‌కుమార్ కూడా బాధితులవుతారని అన్నారు. ఐదేళ్లలో జరిగిన సంఘటనలు ధైర్యంగా, విధ్వంసం పుస్తకంలో పొందుపరిచారన్నారు. ఇది కేవలం పుస్తకం కాదని, సమాజాన్ని, ప్రభుత్వాన్ని దగ్గరగాచూసిన ధర్మాగ్రహం అని అనాననరు. దేశ చరిత్రలో ఒక సిఎం విధ్వంసకర పాలనపైపుస్తకం రాయటం మొదటిసారి అని అన్నారు. 185 అంశాలతో పలు సంఘటనల గురించిరాశారన్నారు.. ప్రజలు, భావితరాలకు గుర్తుండే విధంగా సురేష్ రాసిన పుస్తకం అమరావతి మహిలలకు, మహిళా రైతులకు అంకితం చేయటంలో నిజాయితీ ఉందన్నారు. ఒక రాజధాని ప్రజారాజధాని కావాలని, అన్ని దేవాలయాల్లో చర్చిల్లో, మసీదుల్లో పూజలు చేసి అక్కడి మట్టిని తీసుకొచిన పునీతం చేశామని, అంతమంది దేవుళ్లు కూడా ఈ దుర్మార్గుడి చెర నుంచి అమరావతిని కాపాడలేకపోయారన్నారు.. శత్రువు కూడ పడని బాధ అమరావతి రైతులు పడ్డారన్నారు. తెలుగుజాతి నెంబర్ 1గా ఉండాలని నాకు, పవన్‌కు ఉన్న సంకల్పం అని అన్నారు. తెలుగు జాతిలో పేదరికం లేకుండా చేయటానికి పనిచేస్తామన్నారు. ఎన్నికలు అంటే ద్వంద యుద్ధమని, చొక్కాలు మడతపెట్టటానికి కాదన్నారు.. మంచికి కూడ హద్దులు ఉంటాయని, ఇష్టానుసారంగా మాట్లాడితే ప్రజలే పరిష్కారం చూపిస్తారన్నారు.. ఐదేళ్ల నరకాన్ని ప్రతిఒక్కరూ చర్చించాలన్నారు.

వార్త

అందరిలోనూ మంచినే చూడటం మనం నేర్చుకుంటే మనలోని మంచి పెరుగుతుంది.

-రామకృష్ణ పరమహంస

# విస్తరిస్తున్న ర్యాగింగ్ భూతం

ఎన్ని చట్టాలు చేసినా కఠిన చర్యలు తప్పవని ఎందరు ఎన్నిసార్లు హెచ్చరించినా ర్యాగింగ్ భూతం వదిలిపెట్టడం లేదు. వికృతరూపం దాల్చిన ఈ ర్యాగింగ్‌కు ఇప్పటికే ఎందరో అమాయకులు బలైపోయారు. మరికొందరు విద్యాభ్యాసానికిస్వస్తి చెప్పిన సంఘటనలు కూడా చోటు చేసుకున్నాయి. వాటిలో కొన్నిమాత్రమే వెలుగు చూస్తున్నాయి. తమకు జరిగిన అవమానాలు భరించలేక, బయటకు చెప్పుకోలేక వారిలోవారు కుమిలిపోతున్నారు. ఇన్నేళ్లుగా చాపకింద నీరులా విస్తరిస్తున్న ర్యాగింగ్ కారకులపై పాలకులు నిర్దిష్టమైన కఠిన చర్యలు తీసుకోలేకపోతున్నారు. ఇలాంటి సంఘటనలు చాలాస్పష్టమైన సాక్ష్యాలతో వెలుగు చూసినప్పుడు కూడా వాటిని న్యాయస్థానం ముందుపెట్టి చట్ట ప్రకారం నిందితులకు శిక్షవేయించడంలో ప్రభుత్వ యంత్రాంగం ఘోరంగా విఫలమవుతున్నది.అందుకే పాలకులు ఎన్నిసార్లు హెచ్చరించినా ఈ ర్యాగింగ్ ఆగడం లేదు. తాజాగా మొన్న సోమవారం పెద్దపల్లిజిల్లా గోదావరి ఖని సింగరేణి ఇన్స్టిస్ట్యూట్ఆఫ్ మెడికల్ సైన్స్ కాలేజీలో కొందరు సీనియర్లు చేసిన వికృత చేష్టలు జూనియర్లను తీవ్ర ఇబ్బందులకు గురిచేశాయి. తలవెంట్రుకలు కత్తిరించడం లాంటి చర్యలతో భయాందోళనకు గురైన జూనియర్లు కాలేజీ వదిలి ఇళ్లకు వెళ్లిపోయినట్లు సమాచారం. ఈ విషయం కాలేజీ దృష్టికి రావడంతో ర్యాగింగ్‌కు పాల్పడిన సీనియర్లలో కొందరిని తప్పించి, మరికొందరిపై నామమాత్రపు చర్యలు తీసుకోవడంతో విద్యార్థులంతా ఒక్కసారిగా యాజమాన్యానికి వ్యతిరేకంగా నినాదాలు చేస్తూ ధర్నాకు దిగారు. దీంతో యాజమాన్యం మిగిలిన వారిపై చర్యలకు ఒడిగట్టింది. ఇక్కడేకాదు తెలుగు రాష్ట్రాల్లోనూ, ఆ మాటకొస్తే దేశంలోనూ ర్యాగింగ్ కొనసాగుతూనే ఉన్నది. చట్టాలకు సామాన్యులు లోకువైతే సమర్థులకు చట్టాలు లోకువవుతున్నాయి. ఈ కారణంగానే నిందితులు ఏదోరకంగా బయటపడుతున్నారు. వాస్తవంగా ర్యాగింగ్ భూతాన్ని ఆనాటి ఉమ్మడి రాష్ట్రం నుంచి పారద్రోలడానికి 1997లో చట్టం తీసుకువచ్చినా అది కాగితాలకే పరిమితమవుతున్నది. ర్యాగింగ్ అనేది ముందుగా కేవలం ఇంజినీరింగ్, మెడికల్ వంటి ప్రొఫెషనల్ కాలేజీలో 19వ శతాబ్దం ఆరంభంలోనే మొదలైనట్లు చెబుతారు. ఇది రానురాను అన్ని కళాశాలలకు పాకింది. ఎన్నో వ్యయప్రయాసలకు ఓర్చి సెకండరీ విద్యను పూర్తిచేసుకొని ఉజ్వల భవిష్యత్‌ను ఊహించుకుంటూ కాలేజీలోకి అడుగుపెట్టిన విద్యార్థులకు బెరకు,భయం పోగొట్టడానికి చేపట్టిన పరిచయ వినోద కార్యక్రమం ఇది. ప్రారంభంలో అంతవరకే పరిమితమై ఉండేది.కానీ ఆ తర్వాత శృతిమించి కొందరి విద్యార్థులకు ప్రాణాంతక వికృతకేళిగా మారిపోయింది. పాశ్చాత్య సంస్కృతి విషవలయంలో చిక్కుకొని ఆలోచనారహితంగా చేస్తున్న ఈ ర్యాగింగ్‌ను లేతమనసులు తట్టుకోలేకపోతున్నాయి. అశ్లీల సాహిత్యం, నీలిచిత్రాలు, మత్తుపదార్థాలు ఇతర బలహీనతలు తోడుకావడంతో ఈ అమానుషత్వం కొన్ని కాలేజీల్లో పరాకాష్టకు చేరింది. గతంలో మెరికల్లాంటి విద్యార్థులు ఎందరో దీనికి బలైపోయారు. ర్యాగింగ్‌కు భయపడి ఎందరో విద్యార్థులు విద్యాభ్యాసానికి స్వస్తిచెప్తున్న సంఘటనలు కూడా చోటు చేసుకుంటున్నాయి. ర్యాగింగ్‌ను అదుపు చేయడానికి ప్రభుత్వం అసలు ఏమీ చేయడం లేదని చెప్పడంలేదు. చర్చలు తర్జన భర్జనలు ఎన్నోసార్లు జరిగాయి. మితిమీరుతున్న ఈ విష సంస్కృతిని నిరోధించడానికి ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం సమగ్రమైన చట్టమే తీసుకువచ్చింది.1997 మార్చి18న రాష్ట్ర శాసనసభ ఆమోదించిన ర్యాగింగ్‌చట్టం ప్రకారం ర్యాగింగ్ వేధింపులకు గురి చేసినవారికి ఆరునెలలు జైలుశిక్ష, లేదా వెయ్యి రూపాయల జరిమానా, లేదా ఏకకాలంలో రెండు శిక్షలు విధించవచ్చు. ర్యాగింగ్ పేరుతో దౌర్జన్యం చేస్తే యేడాదిపాటు జైలు,లేదా రెండువేల రూపాయల జరిమానా, లేక ఏకకాలంలో రెండు శిక్షలు విధించవచ్చు.అలాగే గాయపరిస్తే ఐదువేల రూపాయల జరిమానా, లేదా రెండేళ్ల జైలుశిక్ష, లేక రెండు శిక్షలు అమలు చేయవచ్చు. కిడ్నాప్ చేసినా, ఇతర అసహజ చర్యలకు పాల్పడినట్లు రుజువైతే ఐదేళ్ల జైలుశిక్షతోపాటు పదివేల రూపాయల జరిమానా విధించవచ్చు. మరణానికి కారకులైనా, ఆత్మహత్యలకు ప్రేరేపించినా జీవితకాలం, లేదా పదేళ్లపాటు జైలు, పదివేల రూపాయల జరిమానా విధించవచ్చు. వీటన్నింటికి మించి ర్యాగింగ్ చేసిన విద్యార్థులను ఆయా విద్యాసంస్థల నుంచి తొలగించడమేకాక వారిని మరోచోట ఎక్కడా చేర్చుకోరాదని చట్టంలో పేర్కొన్నారు. చట్టమైతే చేశారు కానీ దాన్ని త్రికరణశుద్ధిగా అమలు చేసే చిత్తశుద్ధి పాలకులకు లోపించింది. అందుకే ఈ రాక్షసక్రీడ విస్తరిస్తూనే ఉన్నది.సంఘటనలు వెలుగు చూసినప్పుడు నాలుగైదు రోజులపాటు అధికారులు,నేతలు,హడావుడిచేయడం, సస్పెన్షన్ లాంటి కంటితుడుపు చర్యలతో సరిపెట్టి ఆ తర్వాత మరచిపోవడం పరిపాటిగా మారిపోయింది. అందుకే రాష్ట్రంలో ఇన్ని సంఘటనలు జరుగుతున్నా రాక్షసక్రీడ ఇంత వికృతరూపం దాలుస్తున్నా ఒక్క కేసులో కూడా నిందితులను సాక్ష్యాలతో న్యాయం స్థానం ముందు ఉంచి శిక్ష వేయించలేకపోయారంటే ఏమనుకోవాలి? ప్రాణప్రదంగా పెంచుకున్న తమ బిడ్డలు కళ్ల ముందే చదువు సంస్కారం ఉందనుకున్న కొందరు వింతపశువుల వికృత చేష్టలకు బలవుతుంటే ఆ గర్భశోకాన్ని ఏమిచ్చి తీర్చగలం. రాజ కీయాలకు అతీతంగా నిర్దిష్టమైన చర్యలు తీసుకొని ర్యాగింగ్ పాల్పడేవారికి ప్రోత్సహించేవారికి తిరుగులేని హెచ్చరికలు అందించాలి. అప్పుడే ఈ ర్యాగింగ్ భూతాన్ని రాష్ట్రం నుంచి పారద్రోలగలుగుతాం. ఈ రకమైన దృఢసంకల్పం లోపించినప్పుడు ఈ చట్టాలు, చర్చలు అన్నీ నిష్ప్రయోజనమే.

నీ శత్రువుకన్నా, నీ నిర్లక్ష్యమే నీకు ఎక్కువగా కీడు చేస్తుంది.



బెర్నార్డ్ షా

సంతృప్తే మనిషికి సహజమైన సంపద. భోగాలు, విలాసాలు కృత్రిమమైన దారిద్ర్యం వంటివి.



సోక్రటీస్

# ప్రజారోగ్యాన్ని కాటేస్తున్న కల్తీపాలు

**ప్రధానంగా పాలల్లో కల్తీ రానురాను ప్రమాదకరంగా మారుతున్నది. మనిషి మనుగడనే ప్రశ్నార్థకంగా చేసే సూచనలు కన్పిస్తున్నాయి. అసలు స్వచ్ఛమైన పాల లభ్యత అనేది సమస్యగా మారిపోయింది. కల్తీపాల ద్వారా దేశంలో కోట్లాది మంది అనారోగ్యం బారినపడుతున్నట్లు భారత ఆహార భద్రతా ప్రమాణాల ప్రాధికారి సంస్థ సర్వేలో వెల్లడైంది. చక్కెర, ఉప్పు, గంజిపొడి, బియ్యపుపిండి, యూరియా, గ్లూకోజ్,హైడ్రోజన్ పెరాక్సైడ్, కాస్టిక్ సోడా, వంటసోడా, డిటర్జెంట్, మైలమన్‌పొడి, నూనె తదితర పదార్థాలతో కల్తీ పాలను తయారు చేస్తున్నారు. కల్తీ పాలు తాగితే అజీర్తి సమస్యలతో ప్రారంభమై కడుపునొప్పితోపాటు మూత్రపిండాలు, కాలేయం, నాడీ వ్యవస్థపై ప్రభావం పడుతుంది. రసాయనికాలతో కూడిన పాలు దీర్ఘకాలం తీసుకుంటే కేన్సర్ వచ్చే ప్రమాదం ఉందని వైద్యనిపుణులు హెచ్చరిస్తున్నారు.**

దామెర్ల సాయిబాబ

మానవుడికే కాదు పశుపక్ష్యాదుల ఆరోగ్యానికి సంకటంగా మారుతున్న కల్తీని నిరోధించేందుకు పాలకులు చేస్తున్న ప్రయత్నాలు ఏమాత్రం ఫలించడం లేదు. దేశంలో రానురాను కల్తీ పెరిగిపోతున్నది. తాగే నీటిలో కల్తీ, పప్పులో కల్తీ చివరకు ప్రాణాపాయం నుండి కాపాడే మందుల్లో కల్తీ, పౌష్టికాహారంగా వయసుతో ప్రమేయం లేకుండా పసిపిల్లల నుండి వృద్ధుల వరకు సేవించే పాలల్లో కల్తీ అదీఇది అని తేడా లేకుండా మొత్తం కల్తీమయంగా మారిపోతున్నది. అన్నింటికంటే ప్రధానంగా పాలల్లో కల్తీ రానురాను ప్రమాదకరంగా మారుతున్నది. మనిషి మనుగడనే ప్రశ్నార్థకంగా చేసే సూచనలు కన్పిస్తున్నాయి. అసలు స్వచ్ఛమైన పాల లభ్యత అనేది సమస్యగా మారిపోయింది. కల్తీపాల ద్వారా దేశంలో కోట్లాది మంది అనారోగ్యం బారినపడుతున్నట్లు భారత ఆహార భద్రతా ప్రమాణాల ప్రాధికారి సంస్థ సర్వేలో వెల్లడైంది. చక్కెర, ఉప్పు, గంజిపొడి, బియ్యపు పిండి, యూరియా, గ్లూకోజ్,హైడ్రోజన్ పెరాక్సైడ్, కాస్టిక్ సోడా, వంటసోడా, డిటర్జెంట్, మైలమన్‌పొడి, నూనె తదితర పదార్థాలతో కల్తీ పాలను తయారు చేస్తున్నారు. కల్తీ పాలు తాగితే అజీర్తి సమస్యలతో ప్రారంభమై కడుపునొప్పితోపాటు మూత్రపిండాలు, కాలేయం, నాడీవ్యవస్థపై ప్రభావం పడుతుంది. రసాయనికాలతో కూడిన పాలు దీర్ఘకాలం తీసుకుంటే కేన్సర్‌వచ్చే ప్రమాదంఉందని వైద్యనిపుణులు హెచ్చరిస్తున్నారు.ఇక పాలల్లో చిక్కదనం రావాలని ఇటీవల కాలంలో ప్రొటీన్‌శాతాన్ని పెంచేందుకు ప్రమాదకరమైన మైలమన్ రసాయన పొడిని కలుపుతున్నారు. 2008లో చైనాలో ఈ రసాయనిక పొడులు కలిపిన పాలుతాగి మూడులక్షల మందికిపైగా పిల్లలు అస్వస్థలకు గురయ్యారు. అందులో కొందరు చిన్నారులు మృత్యువాతపడ్డారు. అది ప్రపంచ వ్యాప్తంగా కలకలంరేపింది.ఆ దేశపు ప్రభుత్వం పటిష్టమైన, కఠిన చర్యలకు శ్రీకారం చుట్టింది. మనదేశంలో మహారాష్ట్రలో 2019లో పాలల్లో మైలమన్ పొడిని కలిపినట్లు పరీక్షల్లో బయటపడింది. ఇక క్రిమిసంహారక మందులు పిచికారి చేసిన మేతను పశువులకు వేయడంతో దుష్ప్రభావాలకు కారణాలవుతున్నాయి. మరికొన్ని సందర్భాల్లో పాడిపశువులకు గాలికుంటు లాంటి వ్యాధులు సోకినప్పుడు,అనారోగ్యానికి గురైన కొన్ని మందులు వాడినపుడు పాలు పితకకూడదు. కానీ అవేమీ పాటించడం లేదు. ఇలాంటి ఎన్నో కారణాలతో పాలు కల్తీ అయిపోతున్నాయి. భారతదేశానికి సంబంధించి ఎన్నో సందర్భాల్లో సర్వోన్నత న్యాయస్థానం కల్పించుకోవాల్సిన పరిస్థితులు కూడా ఏర్పడ్డాయి. దేశ ప్రజలకు విక్రయించే పాలల్లో అరవైశాతంపైగా కల్తీయేనన్న వాస్తవాన్ని సాక్ష్యాత్తు జాతీయ ఆహార భద్రతా ప్రమాణాల మండలి ఏనాడో వెల్లడించింది.యేడాది యేడాదికి పాల వినియోగం అంతకంతకు పెరుగుతుంటే ఉత్పత్తులు ఆస్థాయిలో జరగడం లేదు. ప్రస్తుత లెక్కల ప్రకారం దేశవ్యాప్తంగా ముప్పైశాతం లోటు కన్పిస్తున్నట్లు అధికార గణాంకాలే వెల్లడిస్తున్నాయి. వేసవి కాలంలో ఇది మరింత పెరుగుతుంది. హోటళ్లల్లో విక్రయించే పన్నీర్‌బటర్ మసాల కూరల్లో సింథటిక్ పాలను అధికంగా వాడుతున్నట్లు బయటపడింది. బీహార్, ఒడిశా, ఉత్తరప్రదేశ్ జార్ఖండ్ లాంటి రాష్ట్రాల్లో తనిఖీ చేస్తే భారీఎత్తున కల్తీ జరిగినట్లు ఎఫ్‌ఎఫ్‌ఎస్‌ఐ వెల్లడించింది. తెలుగు రాష్ట్రాల్లో కల్తీ చేస్తున్న వ్యాపారులు ఎన్నోసార్లు పట్టుబడ్డారు. ఒక పాలవ్యాపారి ఇంటిపై దాడి చేసి యూరియా, డిటర్జెంట్ వంటి రసాయనికాలతో తయారు చేసిన కృత్రిమ పాలను స్వాధీనం చేసుకున్నారు. గ్రామాల నుంచి వచ్చే పాల అమ్మకందార్లు ఏనీళ్లను అంటే ఆ నీళ్లను పాలల్లో కలుపుతున్నారు. ఫ్లోరైడ్, తదితర రసాయనికాలు ఉన్న నీళ్లను కలపడంతో ప్రజారోగ్యంపై ఎంత

## ఒక్క మాట

ప్రభావం పడుతుందో గుర్తించడం లేదు. పాల ఉత్పత్తిని పెంచేందుకు పాలకులు ప్రవేశపెడుతున్న పథకాలు అంతగా సఫలీకృతం కావడం లేదు. భారీఎత్తున చిన్న,సన్నకారు రైతులకు సమృద్ధిగా పాలుఇచ్చే సంకరజాతి ఆవులను, గేదెలను సరఫరా చేశారు.అందుకు అవసరమైన మౌలిక వసతులు కల్పించడంతో ఎనభైశాతంమంది రైతులు పాడిపశువులను అమ్ముకున్నారు.పాలరైతులకు ఇచ్చే ప్రోత్సాహకాలు అంతంత మాత్రంగానే ఉన్నాయి. గ్రామాల నుంచి కాకుండా పట్టణాలు, నగరాల నుంచి గ్రామాలకు ప్యాకెట్ పాలు సరఫరా అయ్యే దురదృష్టపు రోజులు దాపురించాయి. ప్రభుత్వ ఆధీనంలో నడుపుతున్న డయిరీలు నష్టాల ఊబిలో దిగబడిపోతున్నాయి. ప్రభుత్వం వద్ద ఒక నిర్దిష్టమైన ప్రణాళిక లేకపోవడం, పాల అవసరాలను దృష్టిలో పెట్టుకొని చర్యలు తీసుకోకపోవడం వల్లనే ఈ పరిస్థితులు దాపురించాయి. మహాత్ముడు కూడా వ్యవసాయ అనుబంధ రాబడి పెంచితే తప్ప కోట్లాది గ్రామీణ పేదలపరిస్థితి మెరుగుపడదని ఎన్నోసార్లు వక్కాణించారు. పాల ఉత్పత్తికి అది ఒకమార్గం. కానీ స్వాతంత్ర్యం వచ్చిన మొదట్లో దేశంలో ఆనాడు సదుపాయం లేకపోవడంతో పాలపొడిని తయారుచేస్తేనే వర్షాకాలంలో మిగులు, ఎండాకాలంలో కొరతను అధిగమించి రైతులకు గిట్టుబాటు ధరను కల్పించవచ్చుననే అభిప్రాయాలు వెల్లడయ్యాయి. నెదర్లాండ్ నుంచి కంపెనీ ప్రతినిధులు మనదేశానికి వచ్చి అప్పటి దేశ పరిస్థితులు పరిశీలించి బహిరంగ మరుగుదొడ్ల వల్ల వాతావరణం అంతా బ్యాక్టీరియాతో కలుషితమైందని ఆవు పాలు తప్ప గేదెపాలతో కండెన్స్‌పాలను తయారు చేయలేమని నిస్సహాయత వ్యక్తం చేశారు. ఆనాడు సర్దార్‌వల్లభాయ్ పటేల్ ప్రోత్సాహంతో కురియన్ రంగప్రవేశం చేసి గేదెపాలతో పాశ్చాత్య దేశాలకు దీటుగా కండెన్స్‌పాలను తయారు చేశారు.నిజం చెప్పాలంటే భారతదేశంలో క్షీరవిప్లవానికి నాందిపలికిన వ్యక్తి కురియన్. ఇక్కడ కురియన్ గురించి కొంత ప్రస్తావించాల్సిన అవసరం ఉంది. కేరళ రాష్ట్రానికి చెందిన కురియన్ అమెరికాలో చదువు పూర్తి చేసుకొని గుజరాత్‌లో ఆనంద్ అనే గ్రామానికి ఒక చిన్న పరిశ్రమలో ఉద్యోగిగా చేరాడు. సర్దార్‌వల్లభాయ్ పటేల్ సహచరుడు కేశవ్‌భాయ్ పటేల్ కురియన్‌లో దాగివున్న అసాధారణ ప్రతిభను గుర్తించి అప్పటికే గ్రామాల్లో నష్టాల ఊబిలో నడుస్తున్న పాల ఉత్పత్తిదారుల సంఘం నిర్వహణకు సహకరించమని అభ్యర్థించారు. ఆయన అందుకు ముందుగా నిరాకరించినా ఆ తర్వాత అంగీకరించి భాగస్వామ్యం కావడంతో ఆ పాలసంఘాల ఆర్థిక పరిస్థితి ఒక్కసారిగా మారిపోయింది.దశలవారీగా పాల ఉత్పత్తి ఉద్యమం గుజరాత్ రాష్ట్రమంతా విస్తరించి ఢిల్లీకి చేరింది. ఆనాటి ప్రధాని జవహర్‌లాల్‌నెహ్రూ కూడా కొంతవరకు ప్రోత్సహించారు.ఆ తర్వాత ప్రధానిగా వచ్చిన లాల్‌బహదూర్ శాస్త్రి ఈ విషయం తెలుసుకొని అందులో నిజానిజాలను క్షేత్రస్థాయికి వెళ్లి చూడాలని ఆ గ్రామంలోని ఒక రైతు ఇంటికి వెళ్లాడు. కానీ ఆ రైతుకు తన ఇంటికి వచ్చింది ఎవరో తెలియదు. ఆ రాత్రి శాస్త్రి రైతు ఇంట్లోనే ఉండి ఆ కుటుంబం మొత్తానికి కావలసిన రొట్టెలు తానే స్వయంగా చేసి ఇచ్చారు. అలా వారిని మాటల్లోకి దింపి పాలఉత్పత్తిలోని సాధకబాధకాలను,ఎలా వారు విజయపథంలో నడిచింది తెలుసుకున్నారు.మరుసటి రోజు ఉదయం అధికారులు వచ్చిశాస్త్రిని కలిసేవరకు తమ ఇంటికి వచ్చింది, తమతో గడిపింది దేశ ప్రధాని అనే విషయం ఆ రైతుకు కానీ, గ్రామ ప్రజలకు తెలియదు. అక్కడ పరిస్థితులు గమనించిన శాస్త్రి నేషనల్ డయిరీ డెవలప్‌మెంట్ బోర్డును స్థాపిస్తానని, దానికి నేతృత్వం వహించేందుకు ఢిల్లీకి రమ్మని ఎంత నచ్చచెప్పే ప్రయత్నం చేసినా కురియన్ మర్యాదపూర్వకంగా తిరస్కరించారు. తాను ఢిల్లీ రాలేనని, వచ్చినా ఉపయోగం ఉండదని అక్కడ అధికారులు తప్ప పాల రైతులు ఉండరని కురియన్ శాస్త్రికి సూటిగా చెప్పాడు.అందులోని వాస్తవాన్ని గ్రహించిన లాల్‌బహదూర్ శాస్త్రి నేషనల్ డయిరీ డెవలప్‌మెంట్ బోర్డు కేంద్ర కార్యాలయాన్ని ఢిల్లీలో కాకుండా కురియన్ ఉంటున్న ఆ గ్రామంలోనే నెలకొల్పి సారథ్యం,బాధ్యత ఆయనకి అప్పగించారు. ఒక వ్యక్తి త్రికరణశుద్ధిగా ప్రయత్నం చేస్తే ఎంత మేలు చేయవచ్చో కురియన్ చేతల్లో చేసిచూపించారు. గుజరాత్ పాలసహకార సంఘాలఉత్పత్తి ఆనాడు కేవలం రెండు వందల నలభైఏడు లీటర్లు మాత్రమే. ఇప్పుడది ఆరేడు వందల కోట్ల లీటర్లకు చేరుకుంది. ప్రపంచంలో భారీగానే పాలఉత్పత్తిని చేసి భారతదేశానికి ఖ్యాతిగడించింది.అమూల్ బ్రాండ్‌కు విశ్వవ్యాప్తంగా గుర్తింపు లభించింది. కురియన్ సాధించిన క్షీర విప్లవంవల్ల దేశంలో కోట్లాది రైతు కుటుంబాలు ఆర్థికంగా స్థిరపడ్డాయి. ఒకనాడు ఉండటానికి చిన్న ఇల్లు ఇవ్వడానికి ఇష్టపడని ఆ గ్రామప్రజలకు ఆ తరువాత ఆయన ఆరాధ్యదైవం అయ్యారు. కురియన్‌ను ఆదర్శంగా తీసుకోవాలి. అంతటి అంకితభావంతో పనిచేయకపోతేపోయారు ఆ బాటలో పయనించే దిశగా పాలకులు అడుగులు వేస్తే పాల ఉత్పత్తి పెరిగి కల్తీ బెడద తగ్గిపోతుంది. ●

# కోర్టు తీర్పులతోనే భారత ప్రజాస్వామ్య నడక!

ఐ.ప్రసాదరావు

భారతదేశంలో అత్యున్నతంగా పారదర్శకంగా, ప్రజాస్వామ్య పద్ధతిలో పరిపాలన అందరికీ అందించాలనే ఉద్దేశంతో స్వాతంత్ర్య సమర యోధులు, మన రాజ్యాంగ నిర్మాతలు ఆశించారు.దానికి అనుగుణంగా డాక్టర్ బి.ఆర్‌అంబేద్కర్ రాజ్యాంగాన్ని రచించి మనకు అందించారు.కొన్ని దశాబ్దాల పాటు ముఖ్యంగా ప్రజాప్రతినిధులు సేవానిరతితో పనిచేశారు. నైతిక, ప్రజాస్వామ్య, లౌకిక, సామ్యవాద, ఫెడరల్ ఆశయాలసాధనకై కృషి చేశారు.మంచి చట్టాలు చేశారు. ప్రజాస్వామ్య గౌరవాన్ని కాపాడారు. ఆత్మసాక్షిగా పనిచేశారు. అందుకే రైలు ప్రమాదంజరిగితే లాల్ బహదూర్‌శాస్త్రి నైతిక బాధ్యతవహిస్తూ రాజీనామా చేసి తనపై ఉన్న గౌరవాన్ని మరింత ఉన్నంతగా తీర్చిదిద్దుకున్నారు.మరి నేటి మన ప్రజాస్వామ్యదేశంలో ప్రజా ప్రతినిధులుగా ఉన్నవారు ఏ ప్రజాస్వామ్య, నైతిక విలువలతో ప్రవర్తిస్తున్నారో అవలోకనం చేసుకోవాల్సిన అవశ్యకత ఉంది. ముఖ్యంగా 1958 నుంచే అధికార పార్టీలకు కార్పొరేట్ సంస్థలు, వ్యక్తులు భారీ స్థాయిలో విరాళాలు ఇవ్వడానికి సిద్ధంగా ఉన్న తరుణంలోనే జస్టిస్ చాగ్లా తన తీర్పుతో ముకుతాడు వేయడం జరిగింది. కారణం కార్పొరేట్ వ్యక్తులకు ప్రభుత్వం లొంగి,వారికి అనుకూలమైన విధానాలు,చట్టాలుచేసి,సామాన్య ప్రజలను గాలికి వదిలేస్తుందని, ప్రజాస్వామ్యాన్ని పక్కదోవ పట్టిస్తుందని భావించారు. అయితే 1968 నుంచి భారత ప్రజాస్వామ్య వ్యవస్థలో అనేక వక్రమార్గాలు వేళ్లనుకూంటూ నేడు బడా పారిశ్రామికవేత్తలకు, సంస్థలకు అనుకూలంగా పనిచేసే ప్రభుత్వాలు అటుకేంద్రంలోనూ, ఇటు రాష్ట్రాలలోనూ కొలువు తీరుతున్నాయి. 1990-91 నుంచి దేశంలో ఆచరణలోకి వచ్చిన సరళీకృత ఆర్థిక విధానాలు మరింత వేగంగా అన్నిరంగాల్లో అమలు చేయడంతో మొత్తం రాజకీయ పార్టీలు, నాయకులు పెద్దఎత్తున కార్పొరేట్ చేతుల్లోకి వెళ్లిపోయింది. వాస్తవానికి నేడు మనదేశంలో శాసనసభల్లో, పార్లమెంటు సభ్యుల్లో ఎక్కువ మంది వ్యాపారవేత్తలు, కార్పొరేట్ వ్యక్తులు, ధనికులున్నారు అంటే అతిశయోక్తి కాదు. అందుచేతనే భవిష్యత్తులో తమ అడుగుజాడల్లో నడిచే ప్రభుత్వాలే కేంద్రంలో, రాష్ట్రాల్లో ఉండాలనే ఉద్దేశ్యంతోనే వారికి అనుకూలమైన చట్టాలు తయారు చేయించుకుంటున్నారు. వీరికి ఉపయోగపడే రాజకీయ పార్టీలకు వివిధ రూపాల్లో ఎన్నికలవేళ భారీ విరాళాలు వివిధరూపాల్లో అందిస్తున్నారు.దీనిలో భాగంగా గతంలో కేంద్రప్రభుత్వం చేసిన వ్యవసాయ చట్టాలు, ఎన్నికల బాండ్లు, నూతన పెన్షన్ స్కీమ్, లేబర్ కోడ్ సవరణ చట్టాలు తదితరమైనవి. అందుచేతనే ప్రజలకు, ఉద్యోగ, ఉపాధ్యాయ కార్మికులకు, రైతులకు వివిధ వర్గాల వారికి నష్టం వాటిల్లే చట్టాలపై తరచూ ఆయా ప్రజలు ధర్నాలు, రాస్తారోకోలు, ర్యాలీలు నిర్వహిస్తున్నారు. అందులో భాగంగానే ప్రస్తుతం దేశరాజధాని న్యూఢిల్లీలో జరుగుతున్న రైతులు నిరసనలు, దేశవ్యాప్తంగా బంద్‌లు, 'హిట్ అండ్ రన్' చట్టానికి వ్యతిరేకంగా లారీ, ట్రక్కుల వారి ఆందోళన, సి.పి.యస్ రద్దు చేయాలని ఉద్యోగ, ఉపాధ్యాయ కార్మికవర్గం ఆందోళనలు, నూతన లేబర్ కోడ్ వ్యతిరేకంగా శ్రామికులు ధర్నాలు, కొన్ని వర్గాల వారిని అణచివేసే ధోరణులకు వ్యతిరేకంగా మణిపూర్‌లో ఆందోళనలు, ఇంకా నిరుద్యోగం, అధిక ధరలు వంటి వాటిపై అనేక పోరాటాలు రోజురోజుకు ఉధృతం అవుతూ, దేశం అంతా అలజడులతో నిండిపోతుంది. కానీ మనదేశం అభివృద్ధి చెందుతున్నది అని నేటిపాలకులు ఊదరగొడుతూ ఉపన్యాసాలుఇస్తున్నారు. ఇటువంటి పరిస్థితుల్లో అటు కేంద్రంలోనూ ఇటు రాష్ట్రంలోనూ 'న్యాయస్థానాలే' కీలకపాత్రపోషిస్తూ కేంద్ర, రాష్ట్రప్రభుత్వాలను తమ తీర్పులతో నియంత్రణ చేస్తున్నాయి. కొన్ని సందర్భాల్లో ఇటీవల కాలంలో కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు చేస్తున్న చట్టాలను రద్దు చేస్తూ సంచలన తీర్పు ఇస్తున్నారు. తాజాగా 'ఎలక్టల్ బాండ్లు రద్దు తీర్పుప్రజాస్వామ్య వ్యవస్థలో పార్లమెంటు, శాసనసభ్యులు, శాసనమండలి సామాన్య ప్రజలకు అవసరమైన చట్టాలు చేయాలి. ప్రజల సామాజిక ఆర్థిక స్థాయినిపెంచి, అందరూ సమాన అభివృద్ధి, ఐక్యరాజ్యసమితి కోరుకుంటున్నట్లు సుస్థిర అభివృద్ధి లక్ష్యాలు చేరే విధంగా ప్రజాస్వామ్య వ్యవస్థలు పనిచేయాలి.కానీ నేడు ప్రజాస్వామ్య వ్యవస్థలు కార్పొరేట్ సంస్థలకు, వ్యక్తులకు లాభాలు చేకూర్చే విధానాలు అమలు చేస్తూ, సామాన్య ప్రజలకు తీవ్రమైన అన్యాయం చేస్తున్నారు.అందుచేతనే వివిధ ఆందోళనల ద్వారా ప్రజలు, స్వచ్ఛంధ సంస్థలు తమ బాధలు, ఇబ్బందులు 'పిల్' వివిధ న్యాయ పద్ధతుల ద్వారా న్యాయస్థానాలను ఆశ్రయించి ఏకపక్షంగా చేస్తున్న చట్టాలను రద్దుచేయించుకోవడం సర్వసాధారణం అయిపోతున్నది. కొన్ని సందర్భాల్లో సుమోటోగా కొన్ని కేసులు నమోదుచేసి విచారణ జరుపుతున్నారు.ప్రజా ప్రతినిధులు తమకు సహకరించే కార్పొరేట్ వ్యక్తులకు, కొన్ని ఇతరసంస్థలకు అనుకూలంగా పనిచేయడానికి సిద్ధపడుతున్నారు. అందుచేతనే భారత రాజ్యాంగ నియమాలు, ఆశయాలు, ప్రజాస్వామ్య లౌకికసామ్యవాద ఫెడరల్ విధానాలు సక్రమంగా అమలు చేయడానికి సాక్షాత్తు న్యాయవ్యవస్థలే నేడు మన ప్రజాస్వామ్యాన్ని కాపాడుతున్నాయంటే అతిశయోక్తికాదు. ●

# ఢిల్లీ సరిహద్దులో అన్నదాతల ఆందోళన

జాజుల దినేష్

రెండువేల ఇరవైలో కేంద్ర ప్రభుత్వానికి వ్యతిరేకంగా ఏడాదిపాటూ రైతులు ఢిల్లీ సరిహద్దుల్లో ఆందోళనలు చేశారు. అప్పట్లో మూడు కీలక వ్యవసాయ బిల్లుల సవరణను కేంద్రం వెనక్కి తీసుకుంది. ఇప్పుడు మళ్లీ ఆందోళనకు రైతులు సిద్ధమయ్యారు. ఉత్తరప్రదేశ్, హర్యానా, పంజాబ్ రాష్ట్ర రైతు సంఘాలు 'మెగా మార్చ్' నిర్వహించనున్నారు. కనీస మద్దతు ధరకు చట్టబద్ధత కల్పించడంతో పాటు తమ ఇతర డిమాండ్లు పరిష్కరించేలా కేంద్రంపై ఒత్తిడి తెచ్చేందుకు యునైటెడ్ కిసాన్ మోర్చా (నాన్ పొలిటికల్), కిసాన్ మజ్దూర్ మోర్చాతోపాటు మరికొన్ని రైతు సంఘాలు దాదాపు 200కుపైగా రైతుసంఘాలు 'చలో ఢిల్లీకి' మార్చ్ నిర్వహించ తలపెట్టాయి.2021లో రైతులు తమ ఆందోళనను విరమించుకున్నప్పుడు పెట్టిన షరతుల్లో తమ డిమాండ్లు నెరవేర్చాలని కోరుతూ పార్లమెంటు ఎదుట నిరసనకు సిద్ధమయ్యాయి. ఇప్పుడు తమ డిమాండ్ల సాధనకు మరోసారి హస్తినబాట పట్టేందుకుసిద్ధమయ్యారు.ఈ క్రమంలోనే వివిధరాష్ట్రాల నుంచి ఢిల్లీకి మెగామార్చ్ నిర్వహించాలని నిర్ణయించారు.ఈక్రమంలోనే రైతుల ఉద్యమాన్ని అణచివేసేందుకు కేంద్ర ప్రభుత్వం అన్నిరకాల ముందస్తు చర్యలతో సిద్ధం అయింది. ఇందులో భాగంగానే మార్చి 12వ తేదీవరకు నెల రోజుల పాటు ఢిల్లీలో 144 సెక్షన్ విధిస్తూ పోలీసులు ఆదేశాలు జారీచేశారు. ఢిల్లీలోకి రైతులు ప్రవేశించకుండా కొన్ని ప్రాంతాల్లో సరిహద్దులను మూసివేసింది. ఇక మరికొన్ని సరిహద్దుల వద్ద బారికేడ్లు ఏర్పాటు చేసి భారీ భద్రతా బలగాలను రంగంలోకి దింపింది. శాంతి, భద్రతల సమస్య తలెత్తవచ్చున్న ఆందోళనల నేపథ్యంలో నిర్ణయం తీసుకున్నామని ఢిల్లీ పోలీసులు తెలిపారు. రైతుల నిరసనల కారణంగా ఉద్రిక్త పరిస్థితులు తలెత్తే అవకాశంతో పాటు హింస చెలరేగే అవకాశం ఉందన్న ఇంటెలిజెన్స్ హెచ్చరికల నేపథ్యంలో ఈ నిర్ణయం తీసుకున్నట్లు ఢిల్లీ పోలీసులు విడుదల చేసిన ప్రకటనలో తెలిపారు. డిమాండ్ల



సాధన కోసం దేశవ్యాప్తంగా రైతులు మరోసారి కదం తొక్కేందుకు సిద్ధం అయ్యారు. ఈ క్రమంలోనే దేశ రాజధాని చలో ఢిల్లీకి పిలుపునిచ్చారు. ఈ నేపథ్యంలోనే అసలు రైతులు ఎందుకు ఆందోళన చేస్తున్నారు. రైతుల డిమాండ్లలో మరికొన్ని ఉన్నాయి. 2020-21లో తమపై పెట్టిన కేసుల్ని తొలగించాలనీ, లఖింపూర్ ఖేరీ ఘటనలో బాధితులకు న్యాయం చేయాలని, 2023ఎలక్ట్రిసిటీ సవరణ బిల్లును వెనక్కి తీసుకోవాలని, ఎమ్ఎస్‌పిపై స్వామినాథన్ కమిషన్ రిపోర్టును అమలు చేయాలని, దేశవ్యాప్తంగా రైతులు, రైతుకూలీల రుణాలను మాఫీ చేయాలని, ప్రపంచ వాణిజ్య సంస్థ నుంచి భారత్ తొలగాలనీ,వ్యవసాయ ఉత్పత్తుల దిగుమతులపై ఇంపోర్ట్ డ్యూటీ తగ్గించడం మానుకోవాలనీ, ఇంపోర్ట్ డ్యూటీ పెంచి దేశీయ రైతులను కాపాడాలనీ ఇలా చాలా డిమాండ్లను రైతులు వినిపిస్తున్నారు. అన్నదాతలు ట్రాక్టర్ ర్యాలీని 13న ఉదయం ప్రారంభించారు.పంజాబ్ ఫతేగడ్ సాహిబ్ నుంచి వేలాదిమంది రైతులు ట్రాక్టర్లతో ఢిల్లీ బయలుదేరారు. కొన్ని బృందాలుగా ఇంద్రప్రస్థ దిశగా కదిలింది. దీంతో దేశ రాజధాని సరిహద్దుల్లో పరిస్థితి ఉద్రిక్తంగా మారిపోయింది.వాహనాల రాకపోకలకు అంతరాయం కూడా ఏర్పడింది. సుదీర్ఘ ఆందోళనకు సిద్ధపడి అందుకు తగిన ఏర్పాట్లను చేసుకుని వచ్చినట్లు రైతులు వెల్లడించారు. ఆరు నెలలకు సరిపడే సామాగ్రి, వాహనాలకు డీజిల్‌ను తమవెంట తెచ్చుకున్నామని పంజాబ్‌కు చెందిన రైతులు తెలిపారు. సాగు చట్టాలకు వ్యతిరేకంగా 13 నెలల పాటు ఆందోళన నిర్వహించిన విషయాన్ని గుర్తుచేశారు. తమ సహనానికి పరీక్ష పెట్టినా డిమాండ్లు నెరవేరే వరకు నిరసనను కొనసాగిస్తామని తెలియ చేస్తున్నారు. రైతులను అరెస్టు రూపంలో అరికట్టడం సాధ్యపడదు అని చెదరగొట్టేందుకు టియర్ గ్యాస్ ప్రయోగించారు. డ్రోన్ల సహాయంతో టియర్ గ్యాస్‌ను ప్రయోగించడంతో, ఆందోళనకారులు తలోదిక్కు పరుగులుతీశారు.అయినా వెనక్కి తగ్గని అన్నదాతలు గతంలో నిరసన తెలిపిన రైతులు ప్రభుత్వం ఇచ్చిన హామీలతో విరమించారు. అసలు ఆ హామీల అమలు ఎక్కడి వరకు వచ్చింది.మరి నేటి రైతుల ఆందోళనలపై ప్రభుత్వం ఏం చర్యలు తీసుకుంటుందో అని దేశవ్యాప్తంగా సంచలనంగా మారింది. ●

# ప్రజావాక్కు



## సిరిధాన్యాలకు మద్దతేది?

దేశంలో జీవనశైలి వ్యాధులు విజృంభిస్తున్నాయి. 25 శాతం భారతీయులు మధుమేహం, బి.పి వంటి వాటితో బాధపడుతున్నారు. పాతికశాతం భారతీయులు పోషకాహారలోపంతో బాధపడుతున్నారు.వీటికి పరిష్కారం ప్రజల ఆహారపు అలవాట్లలో సిరిధాన్యాలకు తగినంత పెంచడం.గతసంవత్సరం 2023చిరుధాన్యాల సంవత్సరంగా ప్రపంచమంతా పాటించినప్పటికీ ప్రజలలో వీటి వినియోగంపై ఆశించినగుణాత్మక మార్పురాలేదు. ప్రభుత్వం వైపు నుంచి కూడా చిరుధాన్యాలు పండించే రైతులకు తగిన సహకారం అందడం లేదు. చిరుధాన్యాలలో ఎనిమిది రకాలున్నప్పటికీ కేవలం సజ్జలు, రాగులకే మద్దతు ధరలు అందుతున్నాయి. వీటి విత్తనాలను కూడా రైతులకు రాయితీపై ప్రభుత్వం సమకూర్చడం లేదు. ఆరోగ్యకర సమాజం ఏర్పడడానికి ప్రభుత్వం చిరుధాన్యాలు పండించే రైతులను ప్రోత్సహించడంతోపాటు ప్రజల ఆహారపు అలవాట్లలో మార్పులు తీసుకురావడానికి తగిన ప్రచారం కల్పించాలి.

-శాగ శ్రీనివాస్, చిన్న పెండ్యాల, జనగామ జిల్లా

## ఉచితాలు ఇవ్వడం మానుకోండి

ప్రతి వస్తువు ఉచితంగా ఇస్తే ఎవ్వరూ కష్టపడరు. అందరూ కష్టపడాల్సిందే. ఉచితంగా భోజనం, విద్య, వైద్యం, పేదరికంతో ఉన్నవాళ్లకి ఇవ్వాలి.అంతేగాని అందరికీకాదు. ఉద్యోగులకు, పెన్షనర్‌లకు ఉచిత పథకాలు రద్దు చేయాలి. సాధారణంగా ఆరోగ్యం, విద్య వంటి వాటి దగ్గర ఎవరూ పసినారితనం చేయరు.డబ్బులు ఖర్చు చేస్తారు. అలాంటి వాళ్ల ప్రభుత్వ పథకాలు వదులుకోవాలి.అలా చేస్తే పేదవాళ్లకి ఆసరా కల్పించినవారవుతారు.

-వి.వివేక్, విశాఖపట్నం

## సామాజిక మాధ్యమాలతో ముప్పు

ప్రస్తుత కాలంలో సామాజిక మాధ్యమాల వల్ల ఎన్ని ప్రయోజనాలున్నాయో అంతకురెట్టింపు నష్టాలు కూడా ఉన్నాయి.ఏదైనా ఆరోగ్య సమస్యలు వచ్చినప్పుడు వైద్యుడి దగ్గరికివెళ్లి సంప్రదించకుండాసొంతంగా యూట్యూబ్, గూగుల్ వంటి సోషల్‌మీడియాలో వెతికి వచ్చిన రోగానికి సంబంధించిన మందులను మెడికల్ దుకాణాల్లో తెచ్చుకొని వేసుకుంటున్నారు. వీటివల్ల తాత్కాలిక ఉపశమనం లభించినా దీర్ఘకాలికంగా నష్టాలే ఎక్కువగా ఉన్నాయి.

-ఎన్.రామారావు, కర్నూలుజిల్లా

## మద్దతు ధర పెంచాలి

ఈ సంవత్సరం వర్షాకాలంలో వానలు సరిగా పడక అనావృష్టి ఏర్పడింది. వర్షాలు సకాలంలో కురవకపోవడం వల్ల ప్రతికూల వాతావరణంలో పత్తి దిగుబడులు చాలావరకు తగ్గిపోయాయి. ప్రసుత్తం మార్కెట్లో పత్తి క్వింటాలుకు 6,500 రూపాయలుగా ఉంది. పెరిగిన పంటసాగు ఖర్చులకు ఈ ధరలు రైతులందరికీ ఏ మాత్రం గిట్టుబాటు కావడం లేదు. అన్నదాతలు ఆరుగాలం కష్టపడి పనిచేసి పంటలు పండించే పంటల మద్దతు ధరలను మాత్రం కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు పెంచడం లేదు. పంట సాగు కోసం పెట్టిన పెట్టుబడిలో 50 శాతం కలిపి మద్దతు ధరనునిర్ణయించాలని 'స్వామినాథన్'కమిటీ సిఫార్సులను కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు అమలు చేయడంలేదు. దీనివల్ల రైతులు తీవ్రంగా నష్టపోతున్నారు.కావునా కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ఇప్పటికైనా కర్షకుల సమస్యలను పరిష్కరించాలి.

-జి. నారాయణ, నల్గొండజిల్లా

## ట్రాఫిక్ నియమాలు పాటించండి

ప్రజల ప్రాణాలు తీసే హక్కు ఎవరికీ లేదు. ప్రతి వ్యక్తి రోడ్డు మీద ప్రయాణించేటప్పుడు గమనిస్తూనేఉంటారు. ప్రమాదాలు ముఖ్యంగా నాలుగు రకాలుగా జరుగుతున్నాయి. అవి ఒకటి యువకులు 2వీలర్‌లో ప్రయాణం చేసే వారికి లైసెన్సులు ఉండవు.అయినప్పటికీ అతివేగంగా ప్రయాణం చేయడంతోప్రమాదాలు చేస్తూ ఉంటారు. మరొకటి కొంతమంది ఆటోవాళ్లు అతివేగంగా ప్రయాణం చేయడం వల్ల ప్రమాదాలకు గురి చేస్తూ ఉంటారు. మరో కొంత మంది అల్లరిమూకలు డ్రంక్ అండ్ డ్రైవ్ చేయడం వల్ల అత్యధిక ప్రమాదాలు జరుగుతున్నాయి.

-కె.సుబ్బరాయుడు, సాయిపేట, కడప

## నీటిఎద్దడిని అరికట్టలేమా?

గత సంవత్సరం ఆద్యంతం వరుణుడు మొరాయించి, బొత్తిగా కరుణించక అటు రాష్ట్రవ్యాప్తంగా, రైతు సోదరులు అనావృష్టి పరిస్థితులతో తీవ్రంగా తమ వ్యవసాయరంగంలో నష్టపోవడంతోపాటు,ఇటు ఈ రాష్ట్ర నప్రజలు కూడా చాలా తీవ్రంగా తాగునీటికి ఈపాటికే అష్టకష్టాలు చవిచూశారు అనేమాట అక్షర సత్యం. ఇది ఇలావుంటే అతి త్వరలో రానున్న మండువేసవి కాలంలోతాగునీటికి ప్రజలఇంకెంత ఇబ్బందుల పాలుకావాలో, ముఖ్యంగా గ్రామాల్లోని ప్రజలు నీటికోసం ఎన్నికిలోమీటర్లు ప్రయాణించాలో తెలియని అగమ్యగోచర పరిస్థితి వారిది. కనుక వెంటనే సమస్యకు పరిష్కారం కనుగొనాలి.

-బి.మధుసూదన్, బేతంచెర్ల, నంద్యాల జిల్లా

**ఎడిట్ పేజీకి..**

ఆర్థిక, సాంఘిక, రాజకీయ పరిణామాలకు సంబంధించిన విశ్లేషణాత్మక వ్యాసాలు పంపగోరేవారు ఈ కింది ఈ మెయిల్ చిరునామాకు పంపగలరు e-mail: editpage@vaartha.com

# అసెంబ్లీలో కేజ్రీవాల్ విశ్వాస పరీక్ష తీర్మానం

## నేడు చర్చ.. ఓటింగ్

### ఇడి అరెస్టు వార్తల నేపథ్యంలో తాజా వ్యూహం



**న్యూఢిల్లీ, ఫిబ్రవరి 16:** మద్యం పాలసీ కుంభకోణంలో తన ప్రమేయం ఉందన్న ఆరోపణలపై ఈడీ అధికారులు పంపించిన ఆరు సమన్లను వ్యతిరేకించిన కేజ్రీవాల్‌ను ఏనిమిషంలో నయినా ఈడీ అధికారులు అరెస్టులు చేయవచ్చన్న ప్రచారం జోరందుకున్న నేపథ్యంలో కేజ్రీవాల్ ఢిల్లీ అసెంబ్లీలో హటాత్తుగా విశ్వాసపరీక్షకు తీర్మానం ప్రవేశపెట్టారు. ఈ తీర్మానంపై శనివారం చర్చ జరగనున్నది. అసెంబ్లీ కార్యకలాపాలకు అంతరాయం కలిగిస్తున్నారన్న నేపథ్యంలో ఏడుగురు బిజెపి ఎమ్మెల్యేలపై సస్పెన్షన్ విధించిన తర్వాత కేజ్రీవాల్ ఆకస్మికంగా విశ్వాసపరీక్షకు ప్రాధాన్యతనిచ్చారు. మొత్తం 21 మంది ఎమ్మెల్యేలను బిజెపి కొనుగోలు చేస్తోందని, ఒక్కొక్కరికీ రూ.25కోట్ల చొప్పున ఇస్తోందని, త్వరలోనే మీ సీఎం కేజ్రీవాల్‌ను ఈడీ అదికారులు అరెస్టులు చేస్తారని ఇద్దరు బిజెపి నేతలు తమ ఎమ్మెల్యేలను సంప్రదించారని కేజ్రీవాల్ మీడియాకు తెలిపారు. ఇద్దరు ఎమ్మెల్యేలను సంప్రదించిన బిజెపి నేతలు వారికి భారీ ఆఫర్లు ఇచ్చినా వారంతా తిరస్కరించారని ముందు 21 మంది ఎమ్మెల్యేలు వస్తున్నారని చెప్పారని, ఆ తర్వాత ఏడుగురితో చర్చలు జరిపామని చెపుతున్నారని ఇదంతా బిజెపి మైండ్‌గేమ్ అని పేర్కొన్నారు. ఇతర రాష్ట్రాల్లో కేసులు నమోదు చేసినట్లుగానే ఢిల్లీలో కూడా ప్రజాస్వామ్య బద్ధంగా ఎన్నికైన ప్రభుత్వాలను కూలదోసేందుకు ఇలాంటి నీచమైన కొనుగోళ్ల ప్యాకేజిలను బిజెపి అమలుచేస్తోందని, ఒకసారి విఫలం అయిన బిజెపి మరోసారి ఆపరేషన్ లోటస్ చేపట్టిందని కేజ్రీవాల్ ఆరోపించారు. అందుకే తమ ఎమ్మెల్యేలంతా సంఘటితంగా ఆప్‌తోనే కొనసాగుతున్నారని ప్రజల్లో విశ్వాసం పెంపొందించేందుకే తాము విశ్వాసపరీక్ష పెడుతున్నట్లుచెప్పారు. 70 మంది ఎమ్మెల్యేలున్న ఢిల్లీ అసెంబ్లీలో ఆమ్ ఆద్మీపార్టీకి 62 మంది ఎమ్మెల్యేలుంటే, బిజెపికి ఎనిమిది మంది ఎమ్మెల్యేలున్నారు. శనివారం చర్చల అనంతరం నిర్వహించే విశ్వాసపరీక్ష ఓటింగ్‌లో కేజ్రీవాల్ నిస్సందేహంగా నెగ్గుతారు. అయితే ఈడీ అధికారులు ఇప్పటికే మంత్రి అతిషి, కేజ్రీవాల్‌లకు నోటీసులు జారీచేసింది.

బిజెపి తమ ఎమ్మెల్యే లను కొనుగోలు చేసేందుకు కుట్రలు చేస్తోందని వీరు చేసిన ఆరోపణలపై ఢిల్లీ పోలీసులు నోటీసులు జారీచేసారు. తమ పార్టీ ఎమ్మెల్యేలను ప్రలోభాలకు గురిచేయడం బిజెపికి ఇది రెండోసారి అని వీరు ఆరోపించిన సంగతి తెలిసిందే. 2022లో కూడా ఆప్‌ప్రభుత్వం ఇదే విధంగా విశ్వాసపరీక్షను ప్రవేశపెట్టి ఓటింగ్‌లో విజయం సాధించిందని అన్నారు.

## గుజరాత్ హైకోర్టులో కేజ్రీవాల్‌కు చుక్కెదురు!

**న్యూఢిల్లీ, ఫిబ్రవరి 16:** ఆప్ నేతలకు గుజరాత్ హైకోర్టులో చుక్కెదురైంది. ప్రధాని నరేంద్ర మోడీ విద్యా ర్హతపై చేసిన వ్యాఖ్యలపై ఓ విశ్వ విద్యాలయం దాఖలు చేసిన పరువు నష్టం కేసులో ఆ పార్టీ నేతలు అరవింద్ కేజ్రీవాల్, సంజయ్ సింగ్‌లకు ఊరట లభించలేదు. ఈ కేసుకు సంబంధించి ట్రయల్ కోర్టు జారీ చేసిన సమన్లను రద్దు చేయాలంటూ వారు హైకోర్టును ఆశ్రయించిన విషయం విదితమే. ఈ అభ్యర్థనలపై జస్టిస్ హస్ముఖ్ సుతార్ స్పందిస్తూ, ట్రయల్ కోర్టులోనే వారి వాదనలు వినిపించాలని సూచిస్తూ పిటిషన్లు కొట్టేశారు. తమ వ్యాఖ్యలపై గుజరాత్ యూనివర్శిటీ సెషన్స్ కోర్టును ఆశ్రయించకుండా, మేజిస్ట్రేట్ కోర్టులో పిటిషన్ దాఖలు చేయలేరని ఆప్ నేతలు వాదించారు. పిఎం మోడీ డిగ్రీ విషయంలో ఆప్ నేతల వ్యా ఖ్యలు వెకిలిగా, అవమానకరంగా ఉన్నాయంటూ గుజరాత్ యూనివర్శిటీ గతేడాది ఏప్రిల్‌లో మెట్రో పాలిటిన్ కోర్టును ఆశ్రయించింది. అదే నెలలో 15వ తేదీన న్యాయస్థానం ఇద్దరు నేతలకూ సమన్లు జారీచేసింది. దీంతో కేజ్రీవాల్, సంజయ్‌సింగ్‌పై కోర్టులో ఈ సమన్లను సమీక్షించాలని కోరారు. అక్కడ దిగువ న్యాయ స్థానం చర్యలను సెషన్స్ కోర్టు సమర్థించింది. దీంతో ఇద్దరు నేతలు తాత్కాలిక స్టే కోసం హైకోర్టును ఆశ్రయించగా అక్కడ ఊరటలభించలేదు. దీంతో సుప్రీంకోర్టుకువెళ్లగా విచారణకు నిరాకరించారు. ఆతర్వాత సెషన్స్‌కోర్టు కొత్తబెంచ్‌కు ఈ విషయాన్ని అప్పజెప్పిన తర్వాత 10రోజుల్లో విచారణ పూర్తి చేయాలని హైకోర్టు సూచించింది.

# రష్యా ప్రతిపక్షనేత అలెక్సీ నవాల్నీ జైలులో మృతి



**మాస్కో, ఫిబ్రవరి 16:** రష్యా ప్రతిపక్ష నాయకుడు అలెక్సీ నవాల్నీ ఆర్కిటిక్ జైలు కాలనీలో మృతి చెందినట్లు అధికారులు ప్రకటించారు. రష్యా ఫెడరల్ విచారణాధికారుల కేసుల్లోనే నవాల్నీకి 19 ఏళ్ల జైలుశిక్షను విధించారు. జైలులో ఉదయం లేచిన తర్వాత కొంతదూరం నడిచేందుకు వెళ్లిన నవాల్నీ స్పృహ కోల్పోయారని జైలులోని వైద్యులు ఆయనకు సపర్యలుచేసినా ఫలితం కనిపించలేదని మరణించినట్లు ధృవీకరించారని జైలు అధికారులు తెలిపారు. తిరిగి స్పృహలోకి వచ్చేవిధంగా అన్ని చర్యలు చేపట్టారని, అయితే సానుకూల ఫలితాలు రాలేదని, పారామెడికల్‌సిబ్బంది ఈ ఖైదీ చనిపోయినట్లు ధృవీకరించారన్నారు. మరణానికి గల కారణాలను గుర్తించాల్సి ఉందని రష్యా అధికారులు చెప్పారు. రష్యా విచారణకమిటీ మాట్లాడుతూ ఇందుకు సంబంధించి దర్యాప్తునకు ఆదేశించామన్నారు. నవాల్నీ ప్రెస్ కార్యదర్శి కీరా యార్మిస్ మాట్లాడుతూ నవాల్నీ మరణం సమాచారాన్ని తమకు ఇప్పటివరకూ అందించలేదని ఆరోపించారు. అలెక్నీ న్యాయవాది ఇపుడు ఖార్ప్ ప్రాంతానికి వెళుతున్నారని, జైలు అధికారులను కలిసి మొత్తం వివరాలు రాబడతారని చెప్పారు. నవాల్నీ మృతి సమాచారాన్ని రష్యా అధ్యక్షుడు పుతిన్‌కు కూడా చేరవేసారు. 47ఏళ్ల నవాల్నీ రష్యాలో పేరుపొందిన ప్రతిపక్ష నాయకుడిగా ఉన్నారు. వ్లాదిమిర్‌పుతిన్ అవినీతి పాలనపై ఆయన గళమెత్తారు. ఆయనకున్న యూట్యూబ్ ఛానల్‌లో పుతిన్ అవినీతిని ఎండగట్టారు. వేలాదిగా రష్యన్లు ఆయన విడియోలుచూసి వీధుల్లోకి వచ్చి నిరసనప్రదర్శనలు చేసారు. రష్యాలో ప్రభుత్వ వ్యతిరేక ప్రదర్శనలపై కఠిన చట్టాలున్నప్పటికీ ప్రజలు వీధుల్లోకి వచ్చారు. జర్మనీనుంచి రష్యాకు వచ్చిన వెంటనే రష్యా దర్యాప్తు అధికారులు 2021 తొలినాళ్లలోనే అరెస్టుచేసారు. జర్మనీలోనే నవాల్నీపై నోవిచోక్ అనే ప్రమాదకర రసాయనంతో ఆయనపై దాడిచేసారు. ఆయనపై నమోదయిన కేసులను విచారించిన రష్యా కోర్టులు ఆయనకు 19 ఏళ్ల జైలుశిక్షణు వేసాయి. గత ఏడాది చివరిలోనే నవాల్నీని రష్యాకు ఉత్తర ప్రాంత సైబీరియాలోని ఆర్కిటిక్‌ప్రిజన్‌కాలనీకి అంటే కఠినమైన జైలుకు తరలించారు. నవాల్నీ టెలిగ్రామ్ ఛానల్‌లో నవాల్నీ మృతికి ఘననివాళులు అర్పించారు. ప్రేమికులరోజునే నవాల్నీ తన భార్యకు నివాళులర్పిస్తూ పోస్టుచేసినట్లు ఆయన బృందం వెల్లడించింది. ప్రతిపక్షనేతగా ప్రజల్లో విస్తృత ప్రాచుర్యం పొందిన నవాల్నీని 74వ ఏటవరకూ జైలులోనే ఉంచేవిధంగా పుతిన్ ప్రభుత్వం కేసులునమోదుచేసి ఆయన్ను జైలుకు పంపించింది. 19 ఏళ్ల జైలుశిక్షకు అదనంగా మరో ఐదు తీర్పులతో మొత్తం 12 ఏళ్ల జైలు శిక్షను జోడించారు. నవాల్నీపై పుతిన్ ప్రభుత్వం అనుసరిస్తున్న దమననీతిపై పాశ్చాత్యదేశాలు ఇప్పటికీ విమర్శిస్తూనే ఉన్నాయి. 2021నుంచి నవాల్నీ జైలులోనే ఉన్నారు. అంతకుముందు ఆయనకు జర్మనీనుంచి మాస్కోకు వస్తుండగా విమానంలోనే విషప్రయోగం జరిగిందన్న ఆరోపణలున్నాయి. రష్యా ఆసుపత్రినుంచి బెర్లిన్‌కు చికిత్సకోసం ఆయన్ను తరలించారు. ఐదునెలల తర్వాత రష్యాకువచ్చిన వెంటనే నవాల్నీని మళ్లీ అరెస్టుచేసారు. రెండున్నరేళ్లపాటు జైలులో ఉంచారు. ఇలా జైలుశిక్షను పొడిగిస్తూనే ఉన్న తరుణంలో గత ఏడాది డిసెంబరునుంచి ఆయన జైలులో కనిపించడంలేదన్న వార్తలు కూడా భగ్గుమన్నాయి. ఆ తర్వాత కొన్నిరోజులకు పోలార్ తోడేలు అన్న పేరున్న ఆర్కిటిక్ జైలుకు నవాల్నీని తరలించారు. జైలులో ఉండగానే నవాల్నీ కన్నుమూసారు.



## నేవీ నిఘా విమానాల కొనుగోలు!

### రూ.29 వేల కోట్ల డీల్‌కు రక్షణ మంత్రిత్వ శాఖ ఆమోదం!

**న్యూఢిల్లీ, ఫిబ్రవరి 16:** భారత నావికా దళానికి తొమ్మిది సముద్ర నిఘా విమానాలు, కోస్ట్‌గార్డ్‌కు ఆరు గస్తీ విమానాలను కొనుగోలు చేసేందుకు రక్షణ మంత్రిత్వశాఖ ఆమోదం తెలిపింది. మేడ్ ఇన్ ఇండియా ప్రాజెక్టు కింద దేశంలో 15 మారిటైమ్ పెట్రోల్ ఎయిర్‌క్రాఫ్ట్‌లను తయారు చేయనున్నారు. వీటితో పాటు సి295 రవాణా విమానాలను సైతం తయారు చేయనున్నారు. ఈ డీల్ విలువ మొత్తం రూ.29 వేల కోట్లు. రక్షణ మంత్రిత్వ శాఖ కాన్పూర్‌కు చెందిన కంపెనీతో రూ.1752. 13 కోట్లతో ఒప్పందం చేసుకున్నది. ఈ డీల్ కింద 12.7 ఎంఎం రిమోట్ కంట్రోల్డ్ గన్స్ 463 కొనుగోలు చేయనున్నది. ఈ గన్స్‌ను నేవీతో పాటు కోస్ట్‌గార్డ్ సిబ్బందికి అందించనున్నారు. ఈ ఒప్పందాలు భారతదేశ సముద్రశక్తిని పెంచడంతో పాటు స్వావలంబన భారత్‌కు ప్రోత్సాహం అందిస్తాయని రక్షణశాఖ మంత్రిత్వ శాఖ వర్గాలు పేర్కొన్నాయి. టాటా అడ్వాన్స్‌డ్ సిస్టమ్స్, ఎయిర్‌బస్ సంయుక్తంగా విమానాలను తయారు చేయనున్నారు. వీటిలో అత్యాధునిక రాడార్, సెన్సార్లు అమరుస్తారు. హిందు మహాసముద్రంలో పట్టు సాధించేందుకు చైనా ప్రయత్నిస్తున్నది. అదే సమయంలో అంతర్జాతీయ షిప్పింగ్ మార్గాలపై దాడులు పెరుగుతున్నాయి. ఈ సవాళ్లను ఎదుర్కొనేందుకు భారత నావికాదళం సామర్థ్యం నిరంతరం పెంచుకుంటున్నది. భారత వైమానిక దళం ప్రకారం, 16 విమానాలను స్పెయిన్‌లో తయారు చేస్తారు. మిగతా 40విమానాలను గుజరాత్‌లోని వడోదరలో టాటా కంపెనీ తయారు చేయనున్నది.

# భారత్ సైన్యానికి మార్షల్ ఆర్ట్స్‌లో శిక్షణ

## చైనా దూకుడుకు చెక్



**న్యూఢిల్లీ, ఫిబ్రవరి 16:** ప్రపంచంలోనే అత్యంత శక్తివంతమైన సైన్యంలలో భారత్ సైన్యం కూడా ఒకటి. దేశాన్ని రక్షించడం కోసం ఎలాంటి సమయాల్లోనైనా ఎలాంటి యుద్ధానికైనా ముందుంటారు. ఇక సైన్యం అలా సిద్ధంగా ఉండటానికి వారికి కఠోర శిక్షణ ఇస్తారు. ఈ క్రమంలోనే 2020లో చైనాతో గల్వాన్ లోయ లో జరిగిన ఘర్షణ తర్వాత కేంద్ర ప్రభుత్వం.. భారత సైనికుల శిక్షణలో కీలక మార్పులు చేసింది. ఆ ఘటన తర్వాత సైన్యానికి మార్షల్ ఆర్ట్స్ శిక్షణ ఇప్పించి.. వారిని రాటుదేలుస్తోంది. ఆయుధాలు వాడనిసమయంలో కూడా ప్రత్యర్థిని మట్టికరిపించి..దేశాన్ని రక్షించేందుకు సైన్యాన్ని తయారు చేస్తున్నారు. ఇండియన్ ఆర్మీలోని ఆయా రెజిమెంట్ల సైనికులకు రోజువారీ ఫిట్‌నెస్ శిక్షణతోపాటు.. వివిధ మార్షల్ ఆర్ట్స్‌ను కూడా నేర్పిస్తున్నట్లు సైనిక వర్గాలు చెప్పినట్లు నేషనల్ మీడియాలో ఒక కథనాన్ని ప్రచురించింది. పంజాబ్ రెజిమెంట్‌లోని సైనికులకు ఘాతక్.. గూర్ఖా రెజిమెంట్‌కు కుక్రీ డ్యాన్స్.. మద్రాస్ రెజిమెం ట్‌కు కలిరిపయట్టు వంటి మార్షల్ ఆర్ట్స్ నేర్పిస్తున్నట్లు తెలుస్తోంది. ఈ క్రమంలోనే ఇప్పటికే పంజాబ్ రెజిమెంట్ సైనికులను అరుణాచల్‌ప్రదేశ్‌లోని కిబితు ప్రాంతంలో ఉన్నతాధికారులు మోహరించారు. ఆ రెజిమెం ట్‌కు చెందిన సైనికులు ఇటీవలే జర్నలిస్టుల ముందు మార్షల్ ఆర్ట్స్‌ను ప్రదర్శించడంతో బయటపడింది. ఇక పంజాబ్ రెజిమెంట్ యూనిట్‌కు చెందిన మేజర్ కార్తికేయ జైస్వాల్ ఈ మార్షల్ ఆర్ట్స్ ట్రైనింగ్ గురించి మీడియాతో మాట్లాడారు. స్థానికంగా విధులు నిర్వర్తించే భూభాగం, ఆ ప్రాంతాలతోపాటు సైనికులు సరిహద్దుల్లో గస్తీ కాసే సమయంలో ఎదురయ్యే సవాళ్లు భిన్నంగా ఉంటాయని పేర్కొన్నారు. వేగంగా ప్రవహించే నదులు, ముళ్లు,వర్షాలు, ఎప్పటికప్పుడు త్వరంగా మారిపోయే వాతావరణం, ఎత్తయిన శిఖరాలు సరిహద్దుల్లో ఉంటాయని తెలిపారు. అందుకోసం సైనికులకు రోజువారీ శిక్షణ అవసరమని వెల్లడించారు. అందులో మార్షల్స్ ఆర్ట్స్ కూడా భాగమని వివరించారు. ఇక మేజర్ కార్తికేయ జైస్వాల్ చెప్పిన విషయాన్నే పంజాబ్ రెజిమెంట్ యూనిట్ కమాండింగ్ అధికారి కర్నల్ ప్రిన్స్ రోహిత్ కూడా వెల్లడించారు.

చైనా సైనికులతో భారత్ సైనికులు 2020జూన్‌లో గల్వాన్ లోయ ల్ ఘర్షణ పడిన తర్వాత ఇండియన్ ఆర్మీ ఈ మార్షల్‌ఆర్ట్స్‌ను మిలటరీ ట్రైనింగ్‌లో ప్రవేశపె ట్టింది. ఉధంపూర్‌లోని నార్తన్ కమాండ్.. ఇజ్రాయెల్‌కు చెందిన క్రావ్ మాగా అనే మార్షల్ ఆర్ట్స్‌ను ట్రైనింగ్‌లో భాంగం చేశారు. ఈ మేరకు ఆయా యూనిట్లకు నార్తర్న్ కమాండ్ లేఖలు రాసింది. ఈ నేపథ్యంలోనే ఆయా యూనిట్లు తమకు అవసరమైన మార్షల్ ఆర్ట్స్‌ను ఎంచుకు న్నాయని సైనిక అధికారి ఒకరు వెల్లడించారు. భారత సైనికులకు ప్రస్తుతం నేర్పించిన మార్షల్స్ ఆర్ట్స్ కారణంగా ఇప్పుడు సరిహద్దుల వెంట ఘర్షణలు జరిగినా ఎం ఆందోళన చెందాల్సిన అవస రం లేదని పేర్కొన్నారు.

# ఏడుగురు కేంద్ర మంత్రుల్ని తిరిగి రాజ్యసభకు పంపని బిజెపి



**న్యూఢిల్లీ, ఫిబ్రవరి 16:** దేశంలోని 15 రాష్ట్రాల్లో ఉన్న 56 రాజ్యసభ స్థానాలకు ద్వైవార్షిక ఎన్నికలు ఈ నెలలో జరగనున్నాయి. ఈ నెల 27న జరిగే ఈ ఎన్నికల్లో అధికార, విపక్ష పార్టీలకు చెందిన పలువురు అభ్యర్థులు పోటీ పడుతున్నారు. అయితే కేంద్రంలో అధికారంలో ఉన్న బిజెపి రాజ్యసభ ఎన్నికల విషయంలో తీసుకుంటున్న నిర్ణయాలు చర్చనీయాంశమవుతున్నాయి. ఇదే క్రమంలో ఇప్పటికే రాజ్యసభ సభ్యులుగా ఉన్న ఏడుగురు కేంద్రమంత్రుల్ని మరోసారి బిజెపి నామినేట్ చేయకపోవడం ప్రాధాన్యం సంతరించుకుంది. కేంద్ర ఆరోగ్య మంత్రి మన్సుఖ్ మాండవియా, విద్యామంత్రి ధర్మేంద్రప్రధాన్, జూనియర్ ఐటి మంత్రి రాజీవ్ చంద్రశేఖర్, పర్యావరణ మంత్రి భూపేందర్ యాదవ్, మత్స్య మంత్రి పురుషోత్తమ్ రూపాల, మైక్రో, చిన్న, మధ్యతరహా పరిశ్రమల మంత్రి నారాయణ్ రాణే, జూనియర్ విదేశాంగ మంత్రి వి.మురళీధరన్‌లకు ఈసారి బిజెపి రాజ్యసభ టికెట్లు నిరాకరించింది. అయితే మరికొన్ని రోజుల్లో లోక్‌సభ పదవీకాలం ముగియనున్న నేపథ్యంలో కేంద్రమంత్రులుగా ఉన్న వీరిని కాదని ఇతరులను బిజెపి రాజ్యసభకు పంపుతోంది. అదే సమయంలో వీరిని లోక్‌సభ ఎన్నికల్లో బరిలోకి దింపబోతోంది. ఈసారి అయోధ్య రామమందిరం నిర్మాణం పూర్తికావడంతో దేశ వ్యాప్తంగా బిజెపి గాలి బలంగా ఉంటుందన్న అంచనాలున్నాయి. ఈ నేపథ్యంలో వీరిని లోక్‌సభ ఎన్నికల్లో బరిలోకి దింపితే సునాయాసంగా గెలిచి వస్తారని బిజెపి లెక్కలేస్తోంది. దీంతో వీరికి బదులుగా ఇతరుల్ని రాజ్యసభకు పంపుతోంది.

# కార్టోశాట్-2 ఉపగ్రహం తీసి పంపించిన భూమి చిత్రాలు



కార్టోశాట్-2 తీసి పంపించిన భారత భూభాగం

**శ్రీహరికోట (తడ), ఫిబ్రవరి 16 ప్రభాతవార్త:** భారత అంతరిక్ష పరిశోధన సంస్థ గతంలో ప్రయోగించిన కార్టోశాట్-2 ఉపగ్రహం హై రిజల్యూషన్ ఇమేజింగ్‌తో భూమి చిత్రాలను తీసి శాస్త్రవేత్తలకు పంపించింది. అత్యంత శక్తివంతమైన ఈ రిమోట్ సెన్సింగ్ ఉపగ్రహం ఈ నెల 14న ఇస్రో శాస్త్రవేత్తలకు విలువైన సమాచారం అందించినట్లు శుక్రవారం ప్రకటించారు. భూమికి 635 కిలోమీటర్లు-380 కిలోమీటర్ల మధ్య దూరంలో పరిభ్రమిస్తున్న కార్టోశాట్-2 ఉపగ్రహం అక్కడి నుంచే మన దేశంలోని భూభాగాన్ని నిశితంగా పరిశీలించి ఫోటోల ద్వారా సమాచారం అందించింది. ఈ ఫోటోలను ఇస్రో తన ఎక్స్ ఖాతాలో ప్రచురించింది.

## అయోధ్య రామాలయం ప్రతిరోజు గంటసేపు మూసివేత!



**అయోధ్య, ఫిబ్రవరి 16:** అయోధ్యలో రామాలయాన్ని ఈ శుక్రవారం నుంచి ప్రతిరోజు ఒక గంట సేపు మూసి ఉంచనున్నారు. మధ్యాహ్నం వేళ ఆలయాన్ని మూసివేయనున్నారు. ఆ ఆలయ ప్రధాన పూజారి ఈ విషయాన్ని తెలిపారు. జనవరి 22వ తేదీన ఆలయాన్ని ఓపెన్ చేసిన విషయం తెలిసిందే. అయితే భారీ సంఖ్యలో భక్తులు వస్తున్న నేపథ్యంలో ఇప్పటి వరకు ఆలయాన్ని మధ్యాహ్నం మూసివేయలేదు. ఉదయం 6 నుంచి రాత్రి 10 గంటల వరకు ఆలయాన్ని తెరిచి ఉంచుతారు. తెల్లవారుఝామున 4 గంటలకే బాలరాముడికి పూజలు చేస్తారు. కానీ రెండు గంటలు విరామం తీసుకుని ఆరు గంటల నుంచి దర్శనానికి అవకాశం కల్పిస్తారు. రామ్‌లల్లా అయిదేళ్ల బాలుడు అని అన్ని గంటలపాటు విశ్రాంతి తీసుకోకుండా ఆ చిన్నారి ఉండలేరని, రామ్‌లల్లాకు విశ్రాంతి అవసరమని, మధ్యాహ్నం 12.30 నిమిషాల నుంచి 1.30 వరకు ఆలయాన్ని మూసివేయాలని ట్రస్ట్ నిర్ణయించినట్లు ఆచార్య సత్యేంద్ర దాస్ తెలిపారు. రామాలయాన్ని తెరవడానికి ముందు టెంటులో ఉన్న సమయంలో ఉదయం 7 నుంచి సాయంత్రం 6 గంటల వరకు దర్శనం ఉండేది. దాంట్లో మధ్యాహ్నం 1.30 నుంచి 3.30 వరకు బ్రేక్ తీసుకునేవారు.

# ఎయిర్‌పోర్టులో వీల్‌చైర్ లేక.. నడుచుకుంటూ వెళ్లి వృద్ధుడి మృతి

**ముంబై, ఫిబ్రవరి 16:** మహారాష్ట్రలోని ముంబై ఎయిర్‌పోర్టులో విషాదకర ఘటన చోటు చేసుకుంది. చక్రాల కుర్చీ అందుబాటులో లేకపోవడంతో 80యేళ్ల వృద్ధుడు ప్రాణాలు కోల్పోయారు. విమానం నుంచి ఇమ్మిగ్రేషన్ కౌంటర్ వద్దకు నడుచుకుంటూ వెళ్లి అక్కడే కుప్పకూలి చనిపోయాడు. ఫిబ్రవరి 12న జరిగిన ఈ ఘటన ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. అమెరికాలోని భారత సంతతికి చెందిన వృద్ధుడు గత సోమవారం తన భార్యతో కలిసి ఎయిరిండియా విమానంలో న్యూయార్క్ నుంచి ముంబై చేరుకున్నారు. టిక్కెట్ కొనుగోలు సమయంలోనే వీరిద్దరూ వీల్‌చైర్ ప్రయాణికులుగా బుక్ చేసుకున్నారు. ఎయిర్‌పోర్టులో సరిపడా చక్రాల కుర్చీలు అందుబాటులో లేకపోవడంతో వీరికి ఒకటే ఇచ్చారు. అందులో తన భార్యను కూర్చోబెట్టిన అతడు, ఆమె వెంట నడుచుకుంటూ వెళ్లాడు. విమానం దిగిన ప్రాంతం నుంచి దాదాపు 1.5 కిలోమీటర్లు నడిచిన అతడు ఇమ్మిగ్రేషన్ కౌంటర్ వద్దకు రాగానే ఒక్కసారిగా కుప్పకూలిపోయాడు. ఎయిర్‌పోర్టు సిబ్బంది వెంటనే అతడిని ఆసుపత్రికి తరలించగా, అప్పటికే మృతి చెందినట్లు వైద్యులు తెలిపారు. గుండెపోటుతో ప్రాణాలు కోల్పోయినట్లు ధ్రువీకరించారు. ఘటనపై ఎయిరిండియా దిగ్భ్రాంతి వ్యక్తం చేసింది. 'ఇది దురదృష్టకర ఘటన. ఆ రోజు వీల్‌చైర్‌లకు డిమాండ్ ఎక్కువగా ఉంది. చక్రాల కుర్చీని ఏర్పాటు చేసే వరకు ఎదురుచూడాలని మేం ఆ ప్రయాణికుడికి చెప్పాం. కానీ ఆయన తన భార్య వెంటే నడుచుకుంటూ వెళ్తానని చెప్పారు. మృతుడి కుటుంబంతో మేం సంప్రదింపులు జరుపుతున్నాం. వారికి అవసరమైన సాయం అందిస్తాం' అని ఎయిరిండియా తన ప్రకటనలో వెల్లడించింది.

ఘటనపై ముంబై ఎయిర్‌పోర్టు ప్రతినిధులు స్పందించలేదు. న్యూయార్క్ నుంచి ముంబై చేరుకున్న ఆ విమానంలో 32 మంది వీల్‌చైర్ కోసం బుక్ చేసుకున్నట్లు ఎయిర్‌పోర్టు వర్గాలు వెల్లడించాయి. గ్రౌండ్ సిబ్బంది వద్ద కేవలం 15 మాత్రమే అందుబాటులో ఉన్నా యని పేర్కొన్నాయి.

# ఆస్పత్రిలో చేరిన ప్రియాంకగాంధీ



**న్యూఢిల్లీ, ఫిబ్రవరి 16:** కాంగ్రెస్ పార్టీ అగ్రనేత ప్రియాంక గాంధీవాద్రా ఆస్పత్రిలో చేరారు. ఈ విషయాన్ని ఆమె స్వయంగా వెల్లడించారు. అనారోగ్యం కారణంగా ఆస్పత్రిలో చేరానని, అందువల్ల శుక్రవారం భారత్ జోడో న్యాయ్ యాత్రలో పాల్గొనలేనంటూ ట్వీట్ చేశారు. కాగా, ప్రియాంక గాంధీ సోదరుడు, కాంగ్రెస్ అగ్రనేత రాహుల్‌గాంధీ చేపట్టిన భారత్ జోడో న్యాయ్‌యాత్ర శుక్రవారం సాయంత్రం బీహార్ రాష్ట్రం నుంచి ఉత్తరప్రదేశ్‌లోకి ప్రవేశించనుంది. న్యాయ్ యాత్ర యుపిలోకి ప్రవేశించిన తర్వాత చందౌలీలో తన సోదరుడితో ప్రియాంకగాంధీ చేరాల్సి ఉంది. అయితే అనారోగ్యం కారణంగా ఆస్పత్రిలో చేరడంవల్ల ఇవాళ యాత్రలో పాల్గొనలేనంటూ వెల్లడించారు. 'భారత్ జోడో న్యాయ్ యాత్ర ఉత్తరప్రదశ్‌కు చేరుకోవడానికి నేను ఎంతో ఆసక్తిగా ఎదురు చూశాను. కానీ అనారోగ్యం కారణంగా ఈరోజే నేను ఆస్పత్రిలో చేరాల్సి వచ్చింది. ఆరోగ్యం కుదు టపడగానే యాత్రలో చేరతాను' అంటూ ట్వీట్ చేశారు. యాత్ర యుపిలో ప్రవేశిస్తున్న సందర్భంగా తన సోదరుడు రాహుల్‌గాంధీ, ఇతర కాంగ్రెస్ నాయకులకు శుభాకాంక్షలు తెలిపారు.

# కాంగ్రెస్ బ్యాంకు ఖాతాల స్తంభన! ఐటి ట్రిబ్యునల్‌లో అప్పీలుతో మళ్లీ పునరుద్ధరణ

## ఇదంతా ఎన్డీయే కుటక్రోణమేనన్న కాంగ్రెస్

**న్యూఢిల్లీ, ఫిబ్రవరి 16:** దేశంలో సార్వత్రిక ఎన్నికల హడావుడి నడుస్తోన్న తరుణంలో కాంగ్రెస్ పార్టీ తీవ్ర ఆరోపణలు చేసింది. తమ పార్టీ బ్యాంకు ఖాతాలు స్తంభించాయని శుక్రవారం ప్రకటించింది. వాటిలో యూత్ కాంగ్రెస్ ఖాతాలు కూడా ఉన్నాయని తెలిపింది. ఆదాయపు పన్నుశాఖ అధికారులు తమ ఖాతాలను స్తంభింపచేసారని ప్రకటించిన వెనువెంటనే కొద్దిసేపటికే మళ్లీ ఖాతాలను పునరుద్ధరించారు. 'ఇది ప్రజాస్వామ్య ప్రక్రియకు విఘాతం కలిగించే దెబ్బ' అని కాంగ్రెస్ పార్టీ ప్రతినిధి అజయ్ మాకెన్ ఆగ్రహం వ్యక్తం చేశారు. ఖాతాలను ఆదాయపన్ను శాఖ స్తంభింపచేసిందని చెప్పారు. 'ఖాతాల స్తంభనపై ఆదాయపు పన్నుశాఖ ఢిల్లీ అప్పిలేట్ ట్రిబ్యునల్‌లో అప్పీలుచేయడంతో ఖాతాలపై స్తంభనను తొలగించారని డిపిసిసి అధ్యక్షుడు అజయ్‌మాకెన్ చెప్పారు. విద్యుత్ బిల్లులు, సిబ్బందికి జీతాలు ఇవ్వడానికి ప్రస్తుతం మా చేతిలో ఒక్క రూపాయి కూడా లేదు. న్యాయ యాత్రతో పాటు పార్టీకి చెందిన రాజకీయ కార్యకలాపాలపై ఈ నిర్ణయం ప్రభావం చూపనుంది. మేం జారీచేసిన చెక్కులను బ్యాంకులు అంగీకరించడం లేదని మాకు సమాచారం అందించింది.కాంగ్రెస్, యూత్ కాంగ్రెస్ బ్యాంకు ఖాతాలు ఫ్రీజ్‌అయ్యాయి. క్రౌడ్ ఫండింగ్ ద్వారా వచ్చిన డబ్బు నిలిచిపోయింది' అని మాకెన్ తెలిపారు.



## ఢిల్లీలో ఘోర అగ్నిప్రమాదం..11 మంది సజీవ దహనం

**న్యూఢిల్లీ,ఫిబ్రవరి 16:** దేశ రాజధాని ప్రాంతంలో ఘోరం జరిగింది. అలీపూర్ పెయింట్ ఫ్యాక్టరీలో పేలుడు సంభవించిన మంటలు చెలరేగగా పదకొండు మంది మృతిచెందారు.మంటలు అదుపులోకి వచ్చినప్పటికీ మరికొందరి ఆచూకీ లేకపోవడంతో మృతులసంఖ్య ఇంకా పెరగవచ్చని భావిస్తున్నారు.అలీపూర్ దయాల్‌పూర్ మార్కెట్‌లో ఓపెయింట్ ఫ్యాక్టరీలో మంటలు చెలరేగగా అవి చుట్టుపక్కల ఇళ్లు, దుకాణాలకు సైతం వేగంగా వ్యాపించాయి.సమాచారం అందుకున్న అగ్నిమాపక దళం అక్కడికి చేరుకని గాయపడినవారిని ఆస్పత్రికి తరలించారు.సమాచారం 5గం.లకు సమాచోరాం చేరగా అక్కడికి చేరుకుని 9గం.లలోపు మంటలు అదుపులోకి వచ్చాయి.22 ఫైరింజన్లలో అతికష్టం మీదే అదుపులోకి వచ్చాయని గాయపడినవారిని ఆసుపత్రికి తరలించారన్నారు. సహాయక చర్యలు కొనసాగుతున్నాయన్నారు.


## మణిపూర్‌లో మళ్లీ హింస: ఇద్దరు మృతి

**ఇంఫాల్, ఫిబ్రవరి 16:** మణిపూర్‌లో మరోసారి హింసాత్మక పరిస్థితులు నెలకొన్నాయి. కుకీ, జో తెగలు అధికంగా ఉండే చురచంద్‌పూర్ జిల్లాలో గురువారం అర్ధరాత్రి వందలాది మంది పోలీస్ సూపరిండెంట్ కార్యాలయంపై దాడికి పాల్పడ్డారు. దీంతో ఇద్దరు మృతి చెందగా, 25 మందికిపైగా గాయపడ్డారు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం, ఈ నెల 14న చురచంద్‌పూర్ జిల్లాకు చెందిన పోలీస్ హెడ్ కానిస్టేబుల్ సియామ్‌లాల్‌పాల్ రాష్ట్రంలో అల్లర్లకు పాల్పడుతున్న సాయుధ వ్యక్తులతో సెల్ఫీ దిగిన విడియో సోషల్ మీడియాలో వైరలైంది. దీంతో జిల్లా ఎస్పీ శివానంద్ ఆయనను విధుల నుంచి సస్పెండ్ చేశారు. ఈ నేపథ్యంలో హెడ్ కానిస్టేబుల్‌ను అన్యాయంగా సస్పెండ్ చేశారని ఆరోపించారు. తిరిగి విధుల్లోకి తీసుకోవాలని డిమాండ్‌తో సుమారు 400 మందితో కూడిన సాయుధ గుంపు ఎస్పీ కార్యాలయంపై దాడికి పాల్పడింది. ఆఫీస్‌లోకి చొరబడి ఆస్తులను ధ్వంసం చేశారు. అంతేకాకుండా రాళ్లతో విరుచుకుపడ్డారు. ఈ దాడికి ప్రతిస్పందనగా భద్రతా బలగాలు ఆందోళన కారులపైకి టియర్ గ్యాస్ షెల్స్‌ను ప్రయోగించారు. ఈ క్రమంలోనే ఇద్దరు మరణించగా, 25 మందికిపైగా గాయపడ్డట్టు పోలీసులు తెలిపారు. కాగా చురచంద్‌పూర్ కుకీ-జో తెగల ఆధిపత్యం ఉన్న జిల్లా. గతేడాది ప్రారంభమైన జాతి ఘర్షణల వల్ల ఎక్కువగా ప్రభావితమైన ప్రాంతం ఇదే కావడం విశేషం.

పశ్చిమగోదావరి,ఏలూరు
వార్త

# శ్రీ శోభనాచల స్వామి వారి దివ్యతిరు

**- గోవింద నామస్మరణతో మారుమోగిన శోభనగిరి. - రథ సప్తమి భారీ అన్నదానం.**



ఆగిరిపల్లి ఫిబ్రవరి 16 ప్రభాత వార్త. : శ్రీ శోభనాచల వ్యాగ్ర లక్ష్మీ నరసింహ స్వామి వారి గోదా కళ్యాణము రథోత్సవంలో భాగంగా రథసప్తమి పురస్కరించుకొని శుక్రవారం ఆలయం వద్ద స్వామివారికి విశేషాలు భక్తుల దర్శనము శాంతి కళ్యాణములు వైభవంగా నిర్వహించారు. సాయంత్రం స్వామి వారి కల్ప వృక్షవాహన ఉత్సవము ప్రభుత్వ సేవ ఎదురుకోల ఉత్సవము విశేష పుష్పాలంకరణ శ్రీ భూ నీల సమేత శోభనాచల వ్యాఘ్ర లక్ష్మీనరసింహస్వామి వార్లకు కళ్యాణోత్సవము అత్యంత వైభవంగా నిర్వహించారు. ఉదయం 5 గంటల నుండి మంచం సైతం లెక్కచేయకుండా మహిళలు భక్తులు అధిక సంఖ్యలో మెట్ల పూజ చేయడం జరిగింది. ఉదయం నుండి సాయంత్రం వరకు శోభనగిరిపై ఉన్న 700 మెట్లు ఎక్కి మూలవిరాట్ను కొండ మల్లన్న స్వామిని భక్తుల దర్శించే చేసుకోవడం జరిగింది. భారీ అన్నదానం... రథసప్తమి పురస్కరించుకొని ఆలయం వద్ద సుమారు 20000 మందికి అన్న ప్రసాద వితరణ కార్యక్రమం నిర్వహించారు. స్వామివారి క్యాలెండర్లు పంపిణీ. పొన్నం విజయ కన్వెన్షన్ వారు క్యాలెండర్లు పంపిణీ చేశారు. ఈ క్యాలెండర్ సురేష్ ఆవిష్కరించడం జరిగింది. స్థానిక రాధా రైస్ మిల్ వారు క్యాలెండర్ను పంపిణీ చేయడం జరిగింది. పొన్నం లక్ష్మణరావు, శేషగిరి రాము సోదరులు స్వామివారి లడ్డు ప్రసాదం మంచినీరు ప్యాకెట్లు వితరణగా అందజేశారు. ఈ కార్యక్రమాలు ఆలయ ఈవో పర్యవేక్షణలో ఆలయ అర్చకులు వేదాంతం శేషబాబు జి అనంతకృష్ణ లీల మనోహర్ ప్రసాద్ నిర్వహించగా భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. సీఐ బాల సురేష్ పర్యవేక్షణలో ఎస్సై సురేంద్ర కుమార్ ఎటువంటి అవాంఛనీయ సంఘటన జరగకుండా బందోబస్తు నిర్వహించారు.



నరసాపురంసూర్య దేవాలయం వద్ద వైభవం గా జరిగిన రథ సప్తమి.

## ఆత్మీయతకు మారుపేరు .. పశ్చిమ గోదావరి జిల్లా.. కలెక్టర్ ప్రశాంతి

భీమవరం ఫిబ్రవరి 16 ప్రభాతవార్త :పశ్చిమ గోదావరి జిల్లా ఆత్మీయతకు మారుపేరని, ఎటువంటి మంచి కార్యక్రమాలు చేపట్టిన అందరూ సంపూర్ణ సహకారం అందిస్తారని జిల్లా కలెక్టర్ పి ప్రశాంతి అన్నారు. బదిలీపై వెళుతున్న కలెక్టర్ ప్రశాంతిని శ్రీవెంకటేశ్వర స్వామి మందిరం అధ్యక్షులు కంతేటి వెంకటరాజు, సంఘ సేవకులు చెరుకువాడ రంగసాయి తదితరులు కలిసి ఆత్మీయ సత్కారం చేశారు. కలెక్టర్ ప్రశాంతి మాట్లాడుతూ స్వచ్ఛంద సంస్థలు చేసే అభివృద్ధి దాతృత్వ కార్యక్రమాలు అద్వితీయమని, భీమవరం జిల్లా కేంద్రం అయినప్పటికీ నుంచి చైతన్య కార్యక్రమాలకు అందరి సహకారం మరువలేనిదని అన్నారు. వెంకటరాజు, రంగసాయి మాట్లాడుతూ జిల్లా కలెక్టర్ ప్రశాంతి ప్రధానమంత్రి కార్యక్రమం, 4 సార్లు ముఖ్యమంత్రి కార్యక్రమాలను నిర్విరామంగా



నిర్వహించారని, కలెక్టర్ సేవలు వెలకట్ట లేనివని అన్నారు. అనంతరం రాష్ట్ర క్షత్రియ కార్పొరేషన్ చైర్మన్ పాతపాటి శ్రీనివాస్ రాజు, వెంకటరాజు, రంగసాయి సత్కరించి తిరుమల ప్రసాదాన్ని అందించారు.




# తెర వెనుక దాగున్నదేవరు

కైకలూరు ఫిబ్రవరి 15 (ప్రభాతవార్త) ప్రభుత్వ భూమి కనిపిస్తే చాలు.. గద్దల్లా వాలిపోతున్నారు అక్రమార్కులు. లక్షల రూపాయల విలువైన భూమి అన్యాక్రాంతమవుతున్నా అధికారులు పట్టించుకోవడం లేదు. ముడుపులు తీసుకోవడంలో ఉన్న శ్రద్ధ వారి పనితీరుపై లేదని ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. కొందరు బడా బాబులు నాయకులతో చేతులు కలిపి ఈ తంతు నడిపిస్తున్నారనే ఆరోపణలు కూడా లేకపోలేదు. వివరాల్లోకి వెళ్తే కైకలూరు మండలం వరహాపట్నం,రాచపట్నం సర్కిల్ సెంటర్ నందు ఆటపాక వెళ్లే రహదారి మార్గంలో 117 సర్వేనెంబర్ లో గల భూమిని కొంతమంది బడాబాబులు ఆక్రమించి అర్ధరాత్రి సమయాల్లో టిప్పర్లతో మట్టిని తరలించి సుమారు 50 సెంట్లు గల భూమిని పూడిక చేస్తున్నారు. ఈ భూమిని ప్రభుత్వం వారు గతంలో ఇండ్ల స్థలాలకు కేటాయించడం జరిగింది. అది తెలుసుకున్న ఆ భూమి యొక్క సాగుదారుడు కోర్టును ఆశ్రయించడంతో కోర్టు విషయంలో రెవెన్యూ వారు తమ వద్ద ఉన్న రికార్డును కోర్టు వారికి సమర్పించారు. రికార్డును పరిశీలించిన కోర్టు వారు ఆ యొక్క భూమి గవర్నమెంట్ కు చెందిన భూమి అని నిర్ధారించినా ఇటీవల వరాహపట్నం సెంటర్ అభివృద్ధి చెందడంతో కొంతమంది బడా బాబులు దానిని ఆక్రమించుకొని పూడిక చేసి కమర్షియల్ బిల్డింగులు కట్టుటకు ప్లాన్ చేస్తున్నారు. ఇంత జరుగుతున్నా సదరు గ్రామ రెవెన్యూ అధికారి ఏమీ తెలియనట్లు వ్యవహరించడం దారుణమని, కాబట్టి దీనిపై ఉన్నతాధికారులు చర్యలు చేపట్టి పూడిక చేసిన వారిపై కఠిన చర్యలు తీసుకొని ఆ భూమిని ప్రభుత్వం వారు స్వాధీనం చేసుకొని ఇల్లు లేని నిరుపేదలకు ఇళ్ల స్థలాలు కేటాయించాలని పలువురు గ్రామస్తులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ప్రభుత్వ భూమి కబ్జా అయిన విషయం తెలిసినా కూడా పట్టించుకోవడం లేదని ప్రజలు చెబుతున్నారు. పలుమార్లు రెవెన్యూ అధికారుల కు ఫిర్యాదు చేసినా కూడా పట్టించుకోకుండా ఏదో ఒకటి చెప్పి దాటా వేస్తున్నారని ప్రజలు ఆరోపిస్తున్నారు. ప్రభుత్వ భూమి కబ్జా విషయంలో అన్ని తెలిసినా కూడా ఉన్నత అధికారులు స్పందించడం లేదంటే ఆంతర్యం ఏంటో అని ప్రజలు చర్చించుకుంటున్నారు. ఇప్పటికైనా ఉన్నతాధికారులు స్పందించి ప్రభుత్వ భూమిని కబ్జా నుంచి విముక్తి చేసి ప్రజావసరాలకు వినియోగించాలని గ్రామ ప్రజలు కోరుతున్నారు. ఈ కథనంపై అధికారులు స్పందించి చర్యలు తీసుకుంటారా లోలోపల కప్పి పుచ్చుకుంటారా వేచి చూడాల్సిందేనని గ్రామ ప్రజల నుంచి వినిపిస్తున్న మాటలు. తెర వెనుక దాగున్నదేవరు వరహాపట్నం,రాచపట్నం సర్కిల్ సెంటర్ నందు ఆటపాక వెళ్లే రహదారి మార్గంలో



117 సర్వేనెంబర్ లో గల భూమిని సాగుదారుడు తన అవసరాల నిమిత్తం గతంలోనే గ్రామంలోని ముగ్గురు బడాబాబులకు అమ్మేయడమే కాకుండా అగ్రిమెంట్ చేసుకోవడం జరిగింది. ఇప్పుడు అమాంతంగా భూములు రేట్లు పెరగడంతో ఈ ముగ్గురు బడా బాబులు కలిసి సాగుడారుడిని అడ్డు పెట్టుకొని భూమిని పూడుస్తున్నారు. ఏది ఏమైనా ప్రభుత్వ భూమిని అమ్మినా కొనుగోలు చేసినా చట్ట రీత్యా నేరం. కాబట్టి రెవెన్యూ అధికారులు ఏ విధంగా స్పందిస్తారు వేచి చూడాల్సిందే?

## అమ్మ జన్మనిస్తే హెల్మెట్ పునర్జన్మ నిస్తుంది

భీమవరం ఫిబ్రవరి 16 ప్రభాతవార్త :రహదారుల భద్రతపై యువత విస్తృత అవగాహన కలిగి ఉండాలని, అమ్మ జన్మనిస్తే – హెల్మెట్ పునర్జన్మ నిస్తుందని జిల్లా రవాణా అధికారి టి. ఉమామహేశ్వరరావు అన్నారు. 2024 జనవరి 20 నుండి ఫిబ్రవరి 19 వరకు జుతీయ రహదారి భద్రతా మాసోత్సవాల్లో భాగంగా ఎస్ ఆర్ కె ఆర్ ఇంజినీరింగ్ కళాశాలలో జిల్లా రవాణా శాఖ ఆధ్యర్యంలో విద్యార్థులకు రోడ్డు భద్రతపై అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా జిల్లా రవాణా శాఖ అధికారి టి.ఉమా మహేశ్వరరావు మాట్లాడుతూ జాతీయ స్థాయి రోడ్డు ప్రమాదాల్లో చనిపోయిన వారిలో 60 శాతం మంది విద్యార్థులు, యువత ఉన్నారన్నారు. ద్విచక్ర వాహనదారులు హెల్మెట్ ధరించని కారణంగా ఎక్కువగా ప్రాణాలు కోల్పోతున్నారనే విషయాన్ని



విద్యార్థులు, యువత గమనించాలని కోరారు. డ్రైవింగ్ చేసే ప్రతి వ్యక్తి తన కుటుంబ సభ్యులను గుర్తు పెట్టుకొని డ్రైవింగ్ చేయాలని, వాహనాలు నడిపే ప్రతి వ్యక్తి సీట్ బెల్ట్, హెల్మెట్ తప్పని సరిగా పెట్టుకోని డ్రైవింగ్ చేయడం వల్ల క్షేమంగా ఉంటుందన్నారు, అమ్మ జన్మనిస్తే – హెల్మెట్ పునర్జన్మ నిస్తుందన్నారు.







నరసాపురం లలితా ఘాట్ లో శ్రీశ్రీశ్రీ సూర్యనారాయణ స్వామి వారి రథసప్తమి కళ్యాణ మహోత్సవం లో నరసాపురం మాజీ శాసన సభ్యులు బండారు మాధవ నాయుడు పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. జనసేన రాష్ట్ర నాయకులు చాగంటి మురళి పాల్గొన్నారు. అనంతరం అఖండ అన్న సమారాధన కార్యక్రమంలో పాల్గొన్నారు.ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ కుటుంబ సభ్యులు పాల్గొన్నారు ప్రభాతవార్త నరసాపురం

# అభివృద్ధి ధ్యేయంగా పనిచేస్తున్నాను - ముదునూరి



నరసాపురం ప్రభాతవార్త :నియోజకవర్గ అభివృద్ధి ధ్యేయంగా పనిచేస్తున్నాను రాష్ట్ర ప్రభుత్వ చీఫ్ విప్ ముదునూరి ప్రసాదరాజు నరసాపురం పురపాలక సంఘం పరిధిలో రెండవ వార్డు చలవపేటలో రూ: 12 లక్షలు ఎంజీఎఫ్ నిధులతో నిర్మించిన సిమ్మెంటు రహదారిని శుక్రవారం చైర్ పర్సన్ బర్రె శ్రీ వెంకటరమణ,నరసాపురం పార్లమెంట్ ఇంచార్జ్ గూడూరి ఉమాబాలతో కలసి రాష్ట్ర ప్రభుత్వ చీఫ్ విప్ ముదునూరి ప్రసాదరాజు ప్రారంభించారు. అనంతరం స్థానిక మున్సిపల్ కార్యాలయం వద్ద రూ:3.30 కోట్లతో నిర్మిస్తున్న ఆడిటోరియంను (కళ్యాణ మండపం) పరిశీలించారు. ఈ సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వ చీఫ్ విప్ ముదునూరి ప్రసాదరాజు మాట్లాడుతూ నరసాపురం పట్టణంలో రెండో వార్డు లోతట్టు ప్రాంతమైన చలవపేట లో ప్రజల ఉపయోగార్థం రూ :12 లక్షలతో నిర్మించిన సిమెంట్ రహదారిని ప్రారంభించమన్నారు. నియోజకవర్గం అభివృద్ధి ప్రధాన ధ్యేయంగా పనిచేస్తున్నామని ఆయన అన్నారు. రూ: 3.30 కోట్లు నిధులు మంజూరు చేసుకుని సామాన్య ప్రజలకు అందుబాటులో ఉండేలా మున్సిపల్ ఆడిటోరియం (కళ్యాణ మండపమును) నిర్మిస్తున్నామని ఆయన అన్నారు. రూ 2,కోట్లు వరకు నిధులు ఖర్చు చేసి పనులు చేయడం జరిగిందన్నారు. ఇంకా మిగిలి ఉన్న రూ:1.30 కోట్లు పని వేగంగా పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకురావడం జరుగుతుందని ఆయన అన్నారు. నియోజకవర్గం లో మంచినీటి ప్రాజెక్టు అభివృద్ధి పనులు, పట్టణంలో అండర్ గ్రౌండ్ డ్రైనేజీ నిర్మాణము పనులు మొదలు పెట్టి పూర్తి చేసి ప్రారంభించుకోవడం జరుగుతుందని రాష్ట్ర ప్రభుత్వ చీఫ్ విప్ ముదునూరి ప్రసాదరాజు



అన్నారు. ఈ కార్యక్రమంలో చైర్ పర్సన్ బర్రె శ్రీ వెంకటరమణ, నరసాపురం పార్లమెంట్ ఇంచార్జి గూడూరి ఉమాబాల, మున్సిపల్ కమిషనర్ డా: కె వెంకటేశ్వరరావు, కోఆప్షన్ సభ్యులు ఏడిది కోట సత్యనారాయణ, కౌన్సిలర్లు కేసరి గంగరాజు, జిల్లెల్ల దిలీప్, వంగ శ్రీకాంత్ (కన్న),గోరు సత్తిబాబు, మల్లాడి బుజ్జి, కాగిత సత్యవాణి, మున్సిపల్ డి ఈ ఆర్ .రమేష్ బాబు తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వాసుపత్రిలో మౌలికసదుపాయాలు కల్పించాలి

జంగారెడ్డిగూడెం – ప్రభాతవార్త : జంగారెడ్డిగూడెంలోని ప్రభుత్వ ఏరియా ఆసుపత్రిలో పూర్తి స్థాయి మౌలిక సదుపాయాలు లేవని, సంబంధిత వైద్యులు లేని కారణంగా నమోదవుతున్న మరణాలకు నిరసనగా శుక్రవారం స్థానికక ఏరియా ప్రభుత్వాసుపత్రి వద్ద ఆర్‌బీఎన్ మీడియా, , ఉయ్5న్యూస్ నిర్వాహకులు తానంకి అమల్‌రాజ్ ఆధ్వర్యంలో శాంతియుత దీక్ష నిర్వహించారు. వివిధ ప్రజాసంఘాలు,రాజకీయ పార్టీల నాయకులు అచ్యుత శ్రీనివాసరావు,డాక్టర్ దాసరి శేషు, దాకారపు నరసింహమూర్తి, దాకారపు కృష్ణ,కొప్పాక శ్రీనివాసరావు,మద్దాల ప్రసాద్ తదితరులు మద్దతు ప్రకటించారు. ఈ దీక్షా శిబిరంలో తానంకి అమల్‌రాజ్, కొదమ వెంకటేశ్వరరావు, బి.ప్రసాద్,



కలపాల రాజ్‌కుమార్, కలపాల ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.



## సీఎస్ టీఎస్ కళాశాలలో కంప్యూటర్స్ డే వేడుకలు

జంగారెడ్డిగూడెం – ప్రభాతవార్త : నేటి తరంలో అత్యంత ప్రాముఖ్యం కలిగిన పరికరం కంప్యూటర్ అని నేడు ఉద్యోగాలన్నీ కూడా కంప్యూటర్ రంగంపైనే ఆధారపడి ఉన్నాయని సీఎస్ టీఎస్ ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ ప్రసాద్‌బాబు అన్నారు. శుక్రవారం స్థానిక డిగ్రీ కళాశాలలో కంప్యూటర్స్ దేను కంప్యూటర్స్ విభాగం ఆధ్వర్యంలో నిర్వహించారు. కంప్యూటర్ విభాగాధిపతి జె.రాజాశ్రీకాంత్, వైస్ ప్రిన్సిపల్ బి.శ్రీనివాసరావు, అధ్యాపక, అధ్యాపకేతర సిబ్బంది పాల్గొన్నారు.

## అత్తిలి లో జగనన్న ఆరోగ్య సురక్ష

అత్తిలి – ఫిబ్రవరి 16( ప్రభాత వార్త ): రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా 2 వ విడత ప్రవేశ పెట్టిన జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలని అత్తిలి సర్పంచ్ గంటా విజేత నాగరాజు అన్నారు . అత్తిలి లో నిర్వహించిన కార్యక్రమములో సర్పంచ్ విజేత శిబిరాన్నిప్రారంభించారు. .జగనన్న ఆరోగ్య సురక్ష కిట్లను అందచేశారు. కార్యక్రమములో అత్తిలి పిహెచ్సి వైద్యులు కె. నాగరాజు , కిరణ్మయి , వి . రామకృష్ణ మూర్తి,ఆర్ . కోటేశ్వరరావు , పి మురళి , పి . అమ్మాజీ , వెంకటరాజు, జేఎస్ గనిరాజు పాల్గొన్నారు. వైద్య శిబిరంలో సాధారణ పరీక్షలు 274, ఎముకల వైద్య సేవలు 63, కంటి వైద్య సేవలు 15మంది కి అందించారు.




## ప్రజలు స్వేచ్ఛాయుత వాతావరణంలో ఓటు వినియోగానికి పటిష్ట చర్యలు : సిఐ ప్రభాకర్

ప్రభాతవార్త–ఏలూరు : త్వరలో జరగబోయే సార్వత్రిక ఎన్నికల్లో ప్రజలు తమ ఓటు హక్కును స్వేచ్ఛాయుత వాతావరణంలో వినియోగించుకునేందుకు అన్ని చర్యలు తీసుకున్నట్లు ఏలూరు టూ టౌన్ సిఐ ప్రభాకర్ అన్నారు. ఏలూరు జిల్లా ఎస్పీ డి.మేరీ ప్రశాంతి, ఏలూరు డిఎస్పి ఈ.శ్రీనివాసులు ఆదేశాలపై టూ టౌన్ సిఐ ప్రభాకర్, సబ్ ఇన్స్పెక్టర్లు, సిబ్బందితో కలిసి సమస్యాత్మక ప్రాంతమైన 44వ డివిజన్ పరిధిలో గల గన్ బజార్ ఏరియాలలో ఫుట్ పెట్రోలింగ్ ను నిర్వహించారు. ఈ సందర్భంగా ఏలూరు టూ టౌన్ ఇన్స్పెక్టర్ పలు ప్రాంతాలలో సార్వత్రిక ఎన్నికల నిర్వహణ కొరకు ఎంపిక చేసిన పోలింగ్ కేంద్రాలను పరిశీలన చేసి ఆయా పోలింగ్ కేంద్రాలలో ఏర్పాటు చేసిన సదుపాయాలు పరిశీలించి ప్రజలు తమ ఓటు హక్కును వినియోగించుకోవడం కోసం ఏర్పాటుచేసిన మౌలిక సదుపాయాలు ఇతరత్రా సదుపాయాలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా సిఐ ప్రభాకర్ మాట్లాడుతూ ప్రజలు స్వేచ్ఛగా తమ ఓటు హక్కును వినియోగించుకునేందుకు పటిష్ట బందోబస్తు చర్యలు తీసుకుంటున్నామన్నారు. ప్రజలు ఎటువంటి ప్రలోభాలకు తలొగ్గకుండా స్వేచ్ఛ వాతావరణంలో సమర్థవంతమైన నాయకత్వాన్ని ఎన్నుకునేందుకు ఓటు హక్కును తప్పనిసరిగా వినియోగించాలన్నారు. నిస్వార్ధంగా తమ ఓటును వినియోగించుకొని సమర్థులను చట్టసభలకు పంపినప్పుడే రాష్ట్ర, ప్రాంతాల అభివృద్ధి సాధ్యపడుతుందని



వివరించారు. అందువల్ల ప్రజలు ఎన్నికల సమయంలో డబ్బు మద్యం ఇతరత్రా వస్తువులకు లోబడకుండా నిస్వార్ధ నాయకత్వాన్ని ఎన్నుకునేందుకు ఓటు వినియోగించుకోవాలని సిఐ ప్రభాకర్ సూచించారు.

# ఘనంగా రధసప్తమి



అత్తిలి – ఫిబ్రవరి 16( ప్రభాత వార్త ): అత్తిలి ఉమా సిద్దేశ్వరస్వామి వారి ఆలయంలో గల సూర్య దేవాలయంలో రద సప్తమి పర్వదినాన్ని ఘనంగా నిర్వహించారు. తెల్లవారు ఘమున స్వామి వారికీ అభిషేకం విశేష పూజలు జరిపారు. అనంతరం స్వామి వారి కళ్యాణం ఘనంగా నిర్వహించారు . రాష్ట్ర పౌర సరఫరాల శాఖ మంత్రి కారుమూరి వెంకట నాగేశ్వరరావు కాళ్యాణోత్సవంలో పాల్గొన్నారు. సాయంత్రం పుష్పయాగోత్సవం నిర్వహించారు. ఆలయ అర్చకులు ఐలూరి రాజశేఖర శర్మ సాయి , సిద్దేశ్వర శర్మ ఆధ్వర్యంలో కార్యక్రమాలు జరిగాయి .

## సకల జనుల చైతన్య యాత్ర 20 న ప్రారంభం




అత్తిలి – ఫిబ్రవరి 16( ప్రభాత వార్త ):సకల జనుల చైతన్య యాత్ర పాదయాత్ర అత్తిలి మండలం కే .ఎస్. గట్టు గ్రామం లో ఈ నెల 20 న ప్రారంభిస్తున్నట్లు తణుకు మాజీ ఎమ్మెల్యే ఆరిమిల్లి రాధాకృష్ణ తెలిపారు. నియోజకవర్గం ప్రజలు అందరూ గమనించి ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు.తాను 2013 లో రాజకీయ ప్రవేశం చేసిన తర్వాత 2014 లో జరిగిన ఎన్నికలలో తణుకు నియోజకవర్గం నుండి పోటీచేసి విజయం సాధించిన తర్వాత నియోజకవర్గాన్ని రాష్ట్రంలో ప్రధమ స్థానంలో నిలిపానన్నారు .2019 ఎన్నికల్లో స్వల్ప ఓట్ల తేడాతో ఓటమి చెందినా నియోజక వర్గ సమస్యలపై పోరాడుతున్నా ఈ ప్రభుత్వం పట్టించుకోవటం లేదన్నారు. నియోజకవర్గంలో అభివృద్ధి కుంటుపడిందన్నారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ రాష్ట్ర ఆర్గనైజింగ్ కార్యదర్శి దొమ్మేటి వెంకట సుధాకర్, పశ్చిమగోదావరి జిల్లా తెలుగుదేశం పార్టీ ఉపాధ్యక్షులు బసవ రామకృష్ణ,తణుకు నియోజకవర్గ బీసీ సెల్ అధ్యక్షులు గుబ్బల శ్రీనివాస్, ఇరగవరం మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు గోపిశెట్టి రామకృష్ణ, రాష్ట్ర మహిళా కార్యదర్శి తామరపు రమణమ్మ, తణుకు మండల అధ్యక్షులు పితాని మోహన్ , తణుకు పట్టణ అధ్యక్షులు కలవర వెంకటకృష్ణ, జిల్లా మహిళా కార్యదర్శి తణుకు రేవతి, తణుకు నియోజకవర్గ ఎస్సీ సెల్ అధ్యక్షులు కొండేటి శివ తణుకు పట్టణ ఎస్సీ సెల్ అధ్యక్షులు చదలవాడ నాని, రాష్ట్ర ఎస్సీ సెల్ కార్యదర్శి అబ్బు దాసరి లాజర్, రాష్ట్ర మైనార్టీ సెల్ కార్యదర్శి షేక్ సుర్రా సాహెబ్ తెలుగుదేశం పార్టీ నాయకులు పాల్గొన్నారు.

# సూర్య నమస్కారాలు



అత్తిలి – ఫిబ్రవరి 16( ప్రభాత వార్త ): బల్లిపాడు మదన గోపాల మోడల్ స్కూల్ లో రధసప్తమి సందర్భంగా విద్యార్థుల చేత సూర్య నమస్కారాలు , యోగాసనాలు యోగ గురువు బండి శ్రీనివాసరావు ఆధ్వర్యంలో నిర్వహించారు .ఆరోగ్యమయ జీవితం కోసం సూర్యనమస్కారాలు దిన చర్యలో భాగంగా చేసుకోవాలన్నారు .సూర్య భగవానునికి పూజలు జరిపారు. ప్రిన్సిపాల్ తిరుపతి శ్రీనివాస్ హెచ్ ఎం బాడిగ నాగేశ్వరరావు ఆకుల శ్రీనివాసరావు విద్యార్థులు పాల్గొన్నారు.

## ప్రభుత్వం కార్మిక వ్యతిరేక విధానాలను విడనాడాలి




నిడమర్రు ప్రభాతవార్త : నిడమర్రు మండలం కేంద్ర ప్రభుత్వం కార్మిక వ్యతిరేక విధానాలను విడనాడాలని పలువురు కార్మిక సంఘాల నాయకులు పేర్కొన్నారు శుక్రవారం మండల కేంద్రమైన నిడమర్రు లో సిఐటియు కార్మిక కర్షక రైతు సంఘాలు ఇచ్చిన పిలుపుమేరకు. నిడమర్రు. భువనపల్లి. పెదనింద్రకొలను గ్రామాలలో. ప్రభుత్వ కార్యాలయాలు. బ్యాంకులు. విద్యా సంస్థలు. కార్మిక సంఘాల కార్యకర్తలు. మూయించి వేశారు. గ్రామీణ భారత సమ్మె నిర్వహించారు అనంతరం ని దమర్రు. మెయిన్ రోడ్లో కేంద్ర ప్రభుత్వ కార్మిక వ్యతిరేక నినాధాలు చేస్తూ ప్రదర్శనచేశారు. నిడమర్రు మూడు రోడ్లు కూడలి లోని నిర్వహించారు. సిఐటియు జిల్లా. ఉపాధ్యక్షులు నారపల్లి రమణారావు. మాట్లాడుతూ కార్మిక ప్రైవేటీకరణ వ్యతిరేక విధానాలపై. కార్మిక సంఘాలు వ్యతిరేకించాలనకోరారు. ఈ కార్యక్రమంలో. అంగన్వాడీ వర్కర్స్. మిడ్ డే మిల్స్. బిల్డింగు కార్మికులు పాల్గొన్నారు. రైతు నాయకులు కోన శ్రీనివాసరావు. వ్యవసాయ కార్మిక సంఘం నాయకులు. గవర. సత్యనారాయణ. కంచ వరప్రసాద్. లావేటి చంద్రరావు కానూరు రాజు. ధనలక్ష్మి. అన్నామని. నాగలక్ష్మి. అరుణ. కొరడ రమన. కమిలి నాని. తదితరులు. పాల్గొని. మాట్లాడారు



కొవ్వలి ఫౌండేషన్ ఛైర్మెన్ తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు లికొవ్వలి యతి రాజా రామ్మోహన్ నాయుడు రథసప్తమిని పురస్కరించుకుని అంతర్వేది శ్రీ లక్ష్మీనరసింహస్వామి వారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. వారికి ఆలయ మర్యాదలతో ఘన స్వాగతం పలికిన ఆలయ కమిటీ సభ్యులు, కార్యక్రమంలో పాల్గొన్న తెలుగుదేశం పార్టీ కుటుంబ సభ్యులు. **ప్రభాతవార్త నరసాపురం**

## పితాని గారు, అవినీతిపరులు ఎవరో ప్రజలకు తెలుసు: గుబ్బల వీరబ్రహ్మం



పోడూరు, ఫిబ్రవరి-16, ప్రభాతవార్త: ఆచంట నియోజకవర్గంలో అవినీతి పరులు ఎవరో ప్రజలకు తెలుసునని ఆచంట ఏఎంసీ వైస్ ఛైర్మన్ గుబ్బల వీర బ్రహ్మం అన్నారు. పోడూరు మండలం తూర్పుపాలెంలో శుక్రవారం ఆయన విలేకరులతో మాట్లాడారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 15 ఏళ్ల పాలనలో పూర్తిగా అవినీతికి పాల్పడిన ఘనత పితాని సత్యనారాయణకే దక్కుతుందని అన్నారు. ఆచంట శాసన సభ్యుడు శ్రీరంగనాథరాజు పై బురద జల్లడానికి యత్నం చేస్తున్నారని అన్యాయమని అన్నారు. గత ప్రభుత్వంలో ఉచిత ఇసుక పాలసీ ఉన్నా వేలాది రూపాయలకు అమ్ముకున్న ఘనత టీడీపీ నాయకులకే దక్కుతుందని విమర్శించారు. నేడు ఇసుక పాలసీపై ప్రతి ఒక్కరికీ అవగాహన ఉందన్నారు. వాస్తవాలు దాచి బురద జల్లుతుంటే ప్రజలు నమ్మే స్థితిలో లేరని పితానికి హితవు పలికారు. పితాని చేసిన అవినీతి నుంచి తప్పించుకోవడానికి ఇతరులపై బురద జల్లితే సరిపోతుందన్న భావనలో టీడీపీ నాయకులు ఉన్నారన్నారు. ఎన్ని ప్రయత్నాలు చేసినా ఆచంట నియోజకవర్గంలో వైఎస్సార్ సీపీ జెండా ఎగురవేయడం ఖాయమని ఆయన అన్నారు.

## శ్రీహరిపురంలో భారీగా ప్రభుత్వ భూమి ఆక్రమణలు:



ముదినేపల్లి, ఫిబ్రవరి16(ప్రభాత వార్త): శ్రీహరిపురంలో రహదారికి ఇరువైపులా ఆక్రమణలు జోరుగా సాగుతున్నాయి. పట్టించుకోవాల్సిన అధికారులు రాజకీయాలకు పెద్దపీట వేసి అధికార పార్టీ నాయకుల ఆక్రమణలు వైపు కన్నెత్తి చూడకపోవడం దారుణం. గతంలో ఇక్కడ పనిచేసిన తహసీల్దారు అధికార పార్టీ ఒత్తిడితో ప్రతిపక్ష పార్టీ నాయకుడి ఇంటిని పొక్లెయిన్ తో కూల్చేశారు. అయితే అధికార పార్టీ నాయకుల ఆక్రమణలు మాత్రం కనీసం ముట్టుకోకపోవడం దారుణం. గ్రామంలోని చింతలచెరువు, డ్రైనేజీ పోరంబోకు, రెవెన్యూ, ఆర్అండ్బీకి చెందిన రూ.కోట్లాది విలువ చేసే స్థలాలను కబ్జా చేసి భారీ నిర్మాణాలు చేస్తున్నారు. దీనిపై ఇటీవల డీఎల్పీవో ఆక్రమణదారులకు నోటీసులు జారీ చేసినా పంచాయతీ అధికారులు మాత్రం చర్యలకు ముందుకు రాలేదు. ఈనేపథ్యంలో గ్రామానికి చెందిన ఓ అధికారపార్టీ నాయకుడు పాత పంచాయతీ కార్యాలయం ఎదుట ప్రభుత్వ భూమిలో భారీ నిర్మాణంకు శ్రీకారం చుట్టారు. చుట్టూ ప్రహరీ నిర్మాణం చేయడమే కాకుండా డ్రైయిన్ల స్థానంలో భారీ తూములు సైతం శుక్రవారం ఏర్పాటు చేశారు. దీనివల్ల గ్రామంలో మురుగునీరు పాతకుండా ఇబ్బందులు తప్పవని సర్పంచి పరసా విశ్వేశ్వరరావు అభ్యంతరం వ్యక్తం చేశారు.. పైగా పంచాయతీ నుంచి ఎటువంటి అనుమతులు లేకుండా, ప్రభుత్వ భూమిలో నిర్మాణం చేస్తున్నారని పంచాయతీ అధికారికి ఫిర్యాదు. చేసినా స్పందించలేదు' దీనితో ఆయన డీఎల్పీవో, ఆర్డీవో, తహసీల్దారుకు ఫిర్యాదు చేశారు. అయినా ఎవరూ దానిని నిలుపుదల చేయకపోవడం గమనార్హం.

# కౌలు రైతులకు న్యాయం చేయాలి




నరసాపురం ప్రభాతవార్త : కేంద్ర మోడీ ప్రభుత్వ రైతు, వ్యవసాయ కార్మిక, కౌలు రైతు,కార్మిక ,ప్రజా వ్యతిరేక విధానాలకు నిరసనగా నరసాపురం లో నిరసన వ్యక్తం చేశారు. బస్ స్టాండ్ సెంటర్ నుండి గాంధీ బొమ్మ సెంటర్ వరకు ర్యాలీ నిర్వహించారు. అనంతరం అంబేడ్కర్ సెంటర్ లో నిరసన తెలియజేశారు. వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షులు కవురు పెద్దిరాజు,సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు తెలగంశెట్టి సత్యనారాయణ, సిఐటియు పట్టణ అధ్యక్షులు ముచ్చర్ల త్రిమూర్తులు,పట్టణ కార్యదర్శి పొన్నాడ రాము,జల్లి రామమోహన రావు,బొక్కా శ్రీనివాస్,గుబ్బల నాగేశ్వర రావు,నోముల కొండ తదితరులు పాల్గొన్నారు.

# బడ్జెట్ ఒకటే ఐనా ఖర్చులో తామే భేష్ : మంత్రి కారుమూరి



అత్తిలి – ఫిబ్రవరి 16( ప్రభాత వార్త ): రాష్ట్ర బడ్జెట్ గత టీడీపీ పాలన లోను , ప్రస్తుత తమ ప్రభుత్వ పాలనలో ఒకటే మొత్తం ఐనప్పటికీ తమ ప్రభుత్వం మొత్తం సొమ్మును ప్రజలకోసమే ఖర్చు చేస్తోందని రాష్ట్ర పౌర సరఫరాల శాఖ మంత్రి కారుమూరి వెంకట నాగేశ్వరరావు అన్నారు. గత టీడీపీ పాలనలో మొక్కుబడిగా నిధులు ఖర్చు చేసి మిగిలిన మొత్తం వారు దోచుకున్నారని విమర్శించారు. .వారి విధానం దోచుకో , దాచుకో అని అన్నారు. మంత్రి కారుమూరి వెంకట నాగేశ్వర అత్తిలి మండలంలో పలు అభివృద్ధి కార్యక్రమాలకు ప్రారంభోత్సవాలు,శంఖుస్థాపనలు చేశారు. వరిఘేడు గ్రామంలో జలజీవన మిషన్ క్రింద రక్షిత మంచినీటి పథకం ట్యాంక్ ప్రారంభించి, సిసి రోడ్డు శంఖుస్థాపన చేశారు. గుమ్మంపాడు గ్రామంలో నూతనంగా నిర్మించిన వెల్ నెస్ సెంటర్ భవనం, జలజీవన మిషన్ రక్షిత మంచినీటి పథకం ట్యాంక్ ప్రారంభించి, సిసి రోడ్డు శంఖుస్థాపన చేశారు. బల్లిపాడు గ్రామంలో జలజీవన మిషన్ రక్షిత మంచినీటి పథకం ట్యాంక్ ప్రారంభోత్సవం చేసి, ఎస్సీ కమ్యూనిటీ హాలు సిసి రోడ్డు కు శంఖుస్థాపన చేశారు. అత్తిలి పట్టణంలో సచివాలయం – 4 నూతన భవనం , రామన్నపేట నందు కమ్యూనిటీ హాలు, అత్తిలి – 03 సచివాలయం నూతన భవనం,వెల్ నెస్ సెంటర్, రైతు భరోసా కేంద్రం , జలజీవన మిషన్ పైపులైన్ పనులు విస్తరణ, మంచినీటి శుద్ధి ప్లాంట్, శివాలయం అభివృద్ధి పనులు కళ్యాణ మండపాన్ని ప్రారంభించారు. కె సముద్రపు గట్టు గ్రామంలో నూతనంగా నిర్మించిన సచివాలయ భవనం,రైతు భరోసా కేంద్రం భవనం ప్రారంభించి, నూతన సిసి రోడ్డు శంఖుస్థాపన చేశారు. పాలూరు గ్రామంలోబీసీ కమ్యూనిటీ హాల్ .ప్రారంభం సిసి రోడ్డు శంకుస్థాపన చేశారు. కొమ్మర గ్రామంలో నూతనంగా నిర్మించిన వెల్ నెస్ సెంటర్ ప్రారంభోత్సవం చేసి సిసి డ్రైను శంఖుస్థాపన చేశారు. ఈదూరు గ్రామంలో జలజీవన మిషన్ పైపులైన్ పనులు ప్రారంభోత్సవం, సిసి రోడ్డు శంఖుస్థాపన చేశారు. కంచుమర్రు గ్రామంలో నూతనంగా నిర్మించిన సచివాలయ భవనం, రైతు భరోసా కేంద్రం భవనం,జల జీవన మిషన్ పైపులైన్ .బీసీ కమ్యూనిటీ హాల్ పనులు ప్రారంభించి,సిసి రోడ్డు శంఖుస్థాపన చేశారు. ఆరవల్లి గ్రామంలో నూతనంగా నిర్మించిన వెల్ నెస్ సెంటర్ భవనం, రైతు భరోసా కేంద్ర భవనాలు ప్రారంభించి, సిసి డ్రెన్స్ మరియు రోడ్డు శంఖుస్థాపన చేశారు. మంచిలి గ్రామంలో రక్షిత మంచినీటి పథకం ట్యాంక్ ప్రారంభం. సిసి డ్రెన్స్, శంఖుస్థాపన చేసి, గడప గడపకు మన ప్రభుత్వంలో భాగంగా నిర్మించిన సిసి రోడ్డును ప్రారంభించారు. స్కిన్నెరపురం గ్రామంలో సిసి డ్రెన్స్ , ఎస్సీ కమ్యూనిటీ హాల్ నిర్మాణానికి శంఖుస్థాపన చేశారు. . స్కిన్నారపురం ఫ్రైజ్ డిస్ట్రిబ్యూషన్ కార్యక్రమంలో పాల్గొన్నారు. మండలంలోని పలు గ్రామాలలో మంత్రి కారుమూరి సమక్షంలో వైస్సార్ కాంగ్రెస్ లో చేరారు. వారికీ పార్టీ కండువా కప్పి స్వాగతం పలికారు. వైసీపీ మండల అధ్యక్షులు పైబోయిన సత్యనారాయణ, అత్తిలి వ్యవసాయ మార్కెట్ కమిటీ ఛైర్మన్ బుద్ధరాతి భరణిప్రసాద్ , మండల ప్రజాపరిషత్తు అధ్యక్షులు మక్కా సూర్యనారాయణ ,మండల ప్రచార కమిటీ అధ్యక్షులు మద్దాల శ్రీనివాస్ ,సేవదళ మండల అధ్యక్షులు కంకటాల సత్యనారాయణ , ఎస్సీ సెల్ అధ్యక్షులు కోరుకొల్లు వెంకట్రావు , బిసి సెల్ అధ్యక్షులు రంభ సూరిబాబు అత్తిలి సర్పంచ్ గంటా విజేత నాగరాజు , వైసీపీ నాయకులు బుంగా పద్మారావు ,ఎంపిడిఓ వి వి ఎస్. రామారావు , తాసిల్దార్ తాతారావు పాల్గొన్నారు.

# సమాజ ప్రగతిలో వాలంటీర్స్







నిడమర్రు ప్రభాత వార్త : నిడమర్రు మండలం భువనపల్లి క్యాంపు కార్యాలయంలో ప్రజలతో మమేకమై సేవలందించే వాలంటీర్ వ్యవస్థ ప్రపంచానికే ఆదర్శనీయమని ఉంగుటూరు శాసనసభ్యులు పుప్పాల వాసుబాబు అన్నారు శాసనసభ్యులు క్యాంపు కార్యాలయం, భువనపల్లిలో నిడమర్రు మండలానికి సంభందించి వాలంటీర్లకు అభినందన కార్యక్రమంలో 243 మంది వాలంటీర్లకు సేవరత్న-5 మరియు సేవ మిత్ర 238 మంది ఉత్తమ సేవలందించిన వాలంటీర్లకు అభినందనలు తెలిపారు ముఖ్యఅతిథిగా ఏలూరు ఎంపీ శ్రీధర్ పాల్గొన్నారు అనంతరం ఈ కార్యక్రమం ద్వారా సేవా మిత్ర. సేవా రత్న, సేవా వజ్ర అవార్డులకు ఎంపికైన వాలంటీర్లకు దుశ్శాలువామెడల్, ప్రశంసాపత్రం నగదు బహుమతితో ఘనంగా వాసుబాబు సత్కరించారు. ఈ సందర్భంగా శాసనసభ్యులు మాట్లాడుతూ ప్రభుత్వ సేవలను ప్రజల ఇంటివద్దకు అందిస్తూ ప్రజల జీవితాలలో ఒక భాగమైన వాలంటీర్ వ్యవస్థను ప్రపంచంలోనే మొదటి సారిగా మన రాష్ట్రంలో ప్రవేశ పెట్టారన్నారు. వాలంటీర్ వ్యవస్థ ఇతర రాష్ట్రాలకు ఆదర్శనీయంగా నిలిచిందన్నారు. ఇటువంటి వ్యవస్థ ద్వారా వాలంటీర్లు సేవే పరమావధిగా పనిచేస్తున్నారన్నారు. ప్రభుత్వ ప్రతినిధులుగా ప్రజలకు సేవలందిస్తున్న వాలంటీర్లు ప్రజల జీవనవిధానంలో ఒక భాగమయ్యారన్నారు. నవరత్నాల కార్యక్రమం ద్వారా రాష్ట్ర ప్రభుత్వం ఎన్నో సంక్షేమ కార్యక్రమాలను పేదల సంక్షేమానికి అమలు చేస్తున్నదని, వాటిని అర్హులైన వారికి అందించేందుకు వాలంటీర్లు చేసిన సేవ మరువలేనిదని, సేవలలో వాలంటీర్లు కూడా మరో రత్నం లా మెరిసారన్నారు. కోవిడ్ కష్ట సమయంలోను వాలంటీర్లు ప్రజలకు చేసిన సేవలు నిరుపమానమైనవని శాసనసభ్యులు కొనియాడారు. వాలంటీరుగా కాక ఆయా కుటుంబాల సభ్యులుగా ప్రజల హృదయాలలో సుస్థిర స్థానాన్ని సంపాదించుకున్నారన్నారు ఈ సందర్భంగా పలువురు వాలంటీర్లు తమ అనుభవాలను పంచుకుంటూ ప్రజలకు సేవలు అందించే గొప్ప అవకాశాన్ని ప్రభుత్వం తమకు కల్పించిందని తాము భావిస్తున్నామని చెప్పారు మండల అధ్యక్షురాలు ధనికొండ ఆదిలక్ష్మి జడ్పిటిసి కోడే కాసి వె జ్జు వెంకటేశ్వరరావు నవుడు అచ్చారావు ఎంపీడీవో జి శివరామకృష్ణయ్య వైయస్సార్ నాయకులు కార్యకర్తలు వాలంటీర్లు పాల్గొన్నారు

# జనసేన పార్టీలో చేరికలు

నిడమర్రు ప్రభాతవార్త : ఉంగుటూరు మండలం జనసేన పార్టీ కార్యాలయంలో జనసేన పార్టీలోచేరికల జనసేన పార్టీలో రానున్న రోజుల్లో మరిన్ని చేరికలు పెరుగుతాయని ప్రతి ఒక్క సైనికుడు కష్టపడి పనిచేసి పార్టీకి సేవ చేయాలని ఎలక్షన్ టైం దగ్గర పడుతుందని జనసేన విజయ్ ఉంది ఎగరవేయాలని మీరందరూ సహకారంతోనే అది సాధ్యపడుతుందని అన్నారు ఉంగుటూరు నియోజకవర్గం జనసేన పార్టీ ఇంచార్జ్ పత్సమట్ల ధర్మరాజు పేర్కొన్నారు. గురువారం రాత్రి నియోజకవర్గం జనసేన పార్టీ కార్యాలయం వద్ద నిడమర్రు మండలం నిడమర్రు గ్రామ కమిటీకి నూతన అధ్యక్షునిగా ఎంపికైన కన్నాజీ నాగ వెంకట రావు ధర్మరాజు శాలువ కప్పి సత్కరించారు. ఈ సందర్భంగా పత్సమట్ల ధర్మరాజు సమక్షంలో నూతన అధ్యక్షుడి ఆధ్వర్యంలో నిడమర్రు గ్రామానికి చెందిన కొంతమంది వైసీపీ నేతలు జనసేన పార్టీలో చేరారు. వారికీ ధర్మరాజు పార్టీ కండువా కప్పి సాదరంగా ఆహ్వానించారు అనంతరం ధర్మరాజు మాట్లాడుతు సైకోపరిపాలనకు అంతం దగ్గరలో ఉన్నదని నూతన అధ్యక్షుని ఆధ్వర్యంలో నిడమర్రు జనసేన పార్టీ మరింత బలపడాలని కోరారు వారి నాయకత్వంలో ప్రతి జనసైనికుడు పార్టీ కోసం కృషి చేయాలని కోరారు. పార్టీలో చేరిన వారిని నూతన అధ్యక్షుణ్ణి ధర్మరాజు అభినందించారు. పవన్ కళ్యాణ్ ఆంధ్ర రాష్ట్ర భవిష్యత్తు కోసం పడుతున్న కష్టాన్ని ప్రజలందరకి వివరించాలని తెలిపారు. అలాగే తోకలపల్లి గ్రామం నుండి శనివారం ఆదివారం జనంలోకి జనసేన ఎర్నమ్మ గుడి వద్ద నుండి ప్రసారం జరుగుతుందని ధర్మరాజు తెలిపారు సందర్భంగా నిడమర్రు గ్రామ నూతన అధ్యక్షులు కన్నాజీ నాగ వెంకట రావు పత్సమట్ల ధర్మరాజు గ్రామ అధ్యక్షుని గా అవకాశం ఇచ్చినందుకు కృతజ్ఞతలు తెలియజేశారు పార్టీ కోసం మరింత కృషి చెస్తానని అన్నారు.




ఈ కార్యక్రమంలో జనసేన నాయకులు చింతలపాటి బాసి రాజు బేతు మురళీ మీసాల హరిబాబు కొట్టె సాయి సూరత్తుల అయ్యప్ప గౌతు వెంకన్న మరియు నిడమర్రు గ్రామ జనసైనికులు, తదితరులు పాల్గొన్నారు.

## గ్రామాల అభివృద్దే లక్ష్యంగా పనిచేస్తున్నాం:రాష్ట్ర ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే గ్రంధి శ్రీనివాస్




వీరవాసరం, ప్రభాత వార్త, ఫిబ్రవరి 16: గ్రామాల అభివృద్దే లక్ష్యంగా పనిచేస్తున్నామని రాష్ట్ర ప్రభుత్వ విప్ ,ఎమ్మెల్యే గ్రంధి శ్రీనివాస్ అన్నారు. వీరవాసరం, ఉత్తర పాలెం గ్రామాలలో సుమారుగా రెండు కోట్ల 12 లక్షల నిధులతో నిర్మించిన పలు అభివృద్ధి పనులను, నూతనంగా నిర్మించనున్న పలు పనులకు శుక్రవారం ఎమ్మెల్యే శంకుస్థాపనలు చేశారు. ఈసందర్భంగా వీరవాసరం లో సుమారు 43 లక్షల 60 వేల నిధులతో ఎల్లమ్మ చెరువు వద్ద నిర్మించిన నూతన సచివాలయ భవనాన్ని, 23 లక్షల 94 వేల నిధులతో నిర్మించిన రైతుభరోసా కేంద్రాన్ని, 40 లక్షల నిధులతో నిర్మించిన సంత మార్కెట్ షెడ్ ను ఆయన ప్రారంభించారు. అనంతరం వీరవాసరం పెదపేటలో 60 లక్షల నిధులతో నిర్మించే సిసి డ్రెయిన్ పనులకు ఎమ్మెల్యే శంకుస్థాపన చేశారు. అనంతరం ఉత్తర పాలెం గ్రామంలో రూ43 లక్షల 60వేలతో నిర్మించిన నూతన సచివాలయ భవనాన్ని ఆయన ప్రారంభించారు. ప్రతి గ్రామంలో సిసి రోడ్లు, డ్రైనేజీల నిర్మాణాలను చేపట్టడం జరిగిందని, ఇప్పటికే పలు గ్రామాలలో పనులు పూర్తి కావడం జరిగిందన్నారు. జలజీవన్ మిషన్ పథకంలో భాగంగా ఇంటింటికి కుళాయి కనెక్షన్ ఏర్పాటు చేసేందుకు పైపు లైన్ లు వేయడం జరిగిందన్నారు. 2019 ఎన్నికలలో ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి ప్రజలకు ఇచ్చిన ప్రతి హామీలను నెరవేర్చారని అన్నారు. సచివాలయ నిర్మాణానికి 10 లక్షలు విలువ చేసే భూమిని ఇచ్చిన దాతలు చెన్ను సత్యనారాయణ, కోడి వీరన్న, సిహెచ్ వెంకట సత్యనారాయణ, కోడి అప్పారావు, పులి మురళీకృష్ణ లను ఎమ్మెల్యే అభినందించారు. దాతలు తమ సొంత స్థలాలను ప్రజల కోసం ప్రభుత్వానికి ఉచితంగా ఇవ్వడం ఎంతో సంతోషకరమని అన్నారు. గ్రామంలోని పలువురు లబ్ధిదారులకు రాష్ట్ర ప్రభుత్వ విప్ ,ఎమ్మెల్యే గ్రంధి శ్రీనివాస్ ఇళ్ల పట్టాలను పంపిణీ చేసారు. కార్యక్రమంలో ఏఎంసీ చైర్మన్ కోటిపల్లి బాలదుర్గా నాగమల్లేశ్వరరావు, జేసిఎస్ కన్వీనర్ మానుకొండ ప్రదీప్ కుమార్, వ్యవసాయ మండల సలహా సంఘం అధ్యక్షులు గొలగాని సత్యనారాయణ, వీరవాసరం సర్పంచ్ చికిలే మంగతాయారు, ఉత్తర పాలె%శీ% సర్పంచ్ కోడె వరలక్ష్మి, వైఎస్ఆర్సిపి నాయకులు నూకల కనకారావు ,వేగేశ్న భాను వర్మ, కోడి అప్పారావు ,వేగేశ్న వర్మ రాజు, బొంతు రమేష్, వీరవల్లి కనక ఉషారాణి, బోను జ్యోత్స్నాదేవి, కొలు పూరి గౌరీ, పాలా లక్ష్మి కుమారి, కోడి వీరన్న, కందుల సురేష్ , చవాకుల సత్యనారాయణమూర్తి, కొట్టి కుటుంబరావు ,నేతల జ్ఞాన సుందరరాజు, అధికారులు, వైఎస్ఆర్సిపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఎన్నికలకు అన్నీ సిద్ధం చేస్తున్నాం :కలెక్టర్ ప్రశాంతి




భీమవరం ఫిబ్రవరి 16 ప్రభాతవార్త : సాధారణ ఎన్నికల నిర్వహణకు అన్ని అవసరమైన ఏర్పాట్ల పై అధికారులు, సిబ్బందిని సర్వం సిద్ధం చేస్తున్నామని జిల్లా కలెక్టర్ పి.ప్రశాంతి పేర్కొన్నారు. శుక్రవారం అమరావతి నుంచి వీడియో కాన్ఫరెన్సు ద్వారా సాధారణ ఎన్నికల సన్నద్ధం, ఎన్నికల ప్రక్రియకు సంబంధించిన వివిధ అంశాలపై రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి ముఖేష్ కుమార్ మీనా అన్ని జిల్లాల కలెక్టర్లు, ఎస్పీలతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించారు. స్థానిక కలెక్టరేట్ వీడియో కాన్ఫరెన్స్ హాల్ నుండి జిల్లా కలెక్టర్ పి.ప్రశాంతితో పాటు జిల్లా ఎస్పీ అజిత వేజెండ్ల పాల్గొన్నారు.

## ఎన్నికలకు ముందే చేతులెత్తేసి వాలంటీర్లను రెచ్చగొడుతున్న సీఎం జగన్ : టిడిపి నేత బడేటి విమర్శ

ప్రభాతవార్త-ఏలూరు : ఎన్నికల యుద్ధానికి తాము సిద్దమంటూ నిన్నటి వరకు ప్రగల్భాలు పలికిన ముఖ్యమంత్రి జగన్ ఇప్పుడు మీరే యుద్ధం చేయాలంటూ వాలంటీర్లను రెచ్చగొట్టడం ద్వారా ఆయన చేతులెత్తేశారని ఏలూరు అసెంబ్లీ నియోజకవర్గ టిడిపి ఇన్‌ఛార్జ్ బడేటి చంటి ఎద్దేవా చేశారు. ఏలూరు 3వ డివిజన్ సత్యనారాయణ పేటలో శుక్రవారం ప్రజా సంకల్పయాత్రలో భాగంగా ఆయన పర్యటించారు. ఇంటింటికీ వెళ్ళి టిడిపి అధినేత చంద్రబాబు ప్రకటించిన సూపర్ సిక్స్ పథకాల గురించి వివరించారు. ఈ పథకాల వలన భవిష్యత్తులో అన్నివర్గాల ప్రజలకు మేలు జరుగుతుందని చెప్పారు. పలుచోట్ల ఆయనకు ప్రజలు తమ సమస్యలను వివరించారు. ఈ సందర్భంగా డివిజన్‌కు చెందిన పట్నాల మోహన్, గాడి గణేష్, ఒల్లిపల్లి చిరంజీవి, దేవతోటి శంకర్, ఉంకల మణి తదితరుల ఆధ్వర్యంలో పెద్ద సంఖ్యలో యువత టిడిపి పార్టీలో చేరారు. వారందరికీ బడేటి చంటి పార్టీ కండువాలు వేసి పార్టీలోకి ఆహ్వానించారు. అనంతరం బడేటి చంటి మాట్లాడుతూ యుద్ధం ముందే చేతులెత్తేసిన సీఎం జగన్ ఎన్నికల్లో ఓటమిని అంగీకరించినట్లేనని చెప్పారు. ఇప్పటికే ఆ పార్టీ ప్రజాప్రతినిధులు సీఎంపై నమ్మకం లేక పార్టీని వీడి వెళ్ళిపోతున్నారని, ఈ ఎన్నికల తర్వాత వైసిపి పూర్తిస్థాయిలో ఖాళీ కావడం ఖాయమన్నారు. సీఎం చెప్పిన విధంగానే ఆ పార్టీ కుర్చీని మడతపెట్టి, శాశ్వతంగా రాజకీయాల నుండి కనుమరుగు చేసేందుకు రాష్ట్రంలోని అన్నివర్గాల ప్రజలు సిద్దంగా ఉన్నారని పేర్కొన్నారు. 1983 నాటి ప్రభంజనాన్ని తలదన్నేరీతిలో టిడిపి – జనసేన కూటమి ఈ ఎన్నికల్లో విజయ ఢంకా మోగిస్తుందని ఆయన ధీమా వ్యక్తం చేశారు. సంక్షేమ పథకాలంటూ బటన్ నొక్కుతూ నిత్యావసరాలు, కరెంట్ ఛార్జీలు, చెత్త పన్నుల పేరుతో పేదలను బాదేస్తున్న ఘనత వైసిపి ప్రభుత్వానికే దక్కుతుందన్నారు. ఒక్క ఛాన్సంటూ అధికారంలోకి వచ్చిన జగన్మోహన్ రెడ్డి రాష్ట్రాన్ని సర్వనాశనం చేశారంటూ ఆయన ధ్వజమెత్తారు. ప్రజా సమస్యలు మరచి తుగ్లక్ పాలన సాగిస్తున్న జగన్‌కు ప్రజలు త్వరలో బుద్ధి చెబుతారని హెచ్చరించారు. అలాగే ఏలూరు నగరాభివృద్ధిని పూర్తిస్థాయిలో విస్మరించి ఎన్నికల ముందు హడావుడి చేస్తున్న ఏలూరు ఎమ్మెల్యే ఆళ్ళ నానికి ఈ ఎన్నికల్లో ప్రజలు ఇంటికి సాగనంపుతారని విమర్శించారు. భవిష్యత్తులో జనసేన – టిడిపి కూటమి విజయం సాధించి అధికారంలోకి వచ్చిన తర్వాత అన్నివర్గాలకు శాశ్వత మేలు చేసేరీతిలో కార్యక్రమాలు చేపట్టడం జరుగుతుందని బడేటి చంటి హామీ ఇచ్చారు. కార్యక్రమంలో క్లస్టర్ ఇన్‌ఛార్జ్ అమరావతి అశోక్, డివిజన్ ఇన్‌ఛార్జ్ జాలా బాలాజీ, శిరిశెట్టి నారాయణ ప్రసాద్, బుంగ కొండ, మల్లిక్, సనపతి రమణ, గవ్వ నాగేశ్వరరావు, రూపేష్, దాలి త్రిమూర్తులు, జాల శివశంకర్ తదితరులు పాల్గొన్నారు.



# సిసీ రహదారి నిర్మాణానికి శంకుస్థాపన రాష్ట్ర ప్రభుత్వ చీఫ్ విప్ ముదునూరి



మొగల్తూరు పిబ్రవరి 16 ప్రభాతవార్త : మొగల్తూరు మండలం పేరుపాలెం నార్త్ గ్రామ పంచాయతీ అడబాల వారి మేరక నుండి నంబులవారి మెరక వరకు మండల ప్రజా పరిషత్ నుండి మంజూరైన నిధులతో రూ 9 లక్షల రూపాయలతో నిర్మించే సిసీరహదారి నిర్మాణానికి రాష్ట్ర ప్రభుత్వ చీఫ్ విప్ నరసాపురం నియోజకవర్గ శాసనసభ్యులు ముదునూరి ప్రసాద్ రాజ్ శుక్రవారం శంకుస్థాపన చేసారు అనంతరం కటికల వారి మెరక పావురాల వారి మెరక చల్లా వారి మెరక చినిమిల్లి వారి మెరక కు సంబంధించిన రామాలయం విగ్ర ప్రతిష్ట చేసి మూడు సంవత్సరాలు కావడంతో ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు అనంతరం అన్నసంతర్పణ కార్యక్రమం నిర్వహించారు ఈ కార్యక్రమానికి వేలాది మంది భక్తులు వచ్చి తీర్థప్రసాదాలు స్వీకరించారు ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ వెంకన్న మండల పరిషత్ అధ్యక్షులు అందే సుర్యవతి బుజంగరావు కాబోయే వైఎస్సార్ పార్టీ పార్లమెంట్ అభ్యర్థి గూడూరి ఉష బాల బెల్లపు కొండ నాని మార్కెట్ యార్డ్ వైస్ చైర్మన్ కటికల సూర్యారావు బెల్లంకొండ గిరి పోతుల రమేష్ ఓసూరి విజ్జి బాబు వివిధ గ్రామాల సర్పంచులు ఎంపీటీసీలు వార్డు మెంబర్స్ వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు అభిమానులు వివిధ శాఖ అధికారులు తదితరులు పాల్గొన్నారు

# సచివాలయ సిబ్బంది ప్రజలు మేలేని సేవలు అందించాలి

భీమవరం ఫిబ్రవరి 16 ప్రభాతవార్త :గ్రామ, వార్డు సచివాలయాల్లో ఆధార్ నమోదు, మార్పులు సేవలను ప్రజలకు విస్తృతంగా అందించాలని ఇన్చార్జి జిల్లా రెవెన్యూ అధికారి బి. శివనారాయణ రెడ్డి అన్నారు. శుక్రవారం జిల్లా కలెక్టరేట్ స్పందన సమావేశ మందిరంలో సంబంధిత అధికారులు, జిల్లా వార్డు, గ్రామ సచివాలయాల డిజిటల్ అసిస్టెంట్లుకు, డేటా ప్రాసెసింగు సెక్రటరీలకు నిర్వహించిన అధార్ నమోదుపై ఒక రోజు వర్కుషాప్ కు జిల్లా ఇన్చార్జి రెవెన్యూ అధికారి బి. శివనారాయణ రెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా ఇన్చార్జి రెవెన్యూ అధికారి మాట్లాడుతూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల సంక్షేమ పథకాలు అందించుటకు నిరుపేదలకు ఆధార్ కార్డు మూలమని, దీనిని దృష్టిలో పెట్టుకుని రాష్ట్ర ప్రభుత్వం గ్రామ, వార్డు సచివాలయాల్లో ఆధార్ కేంద్రాలు నెలకొల్పిందన్నారు. మీ పరిధిలో ఉన్న ప్రతి కుటుంబానికి ప్రతి ఒక్కరికీ, పుట్టిన వారికి క్రొత్తగా ఆధారు నమోదు చేయుట, తప్పులు ఉన్నచో సరిచేయుటలో ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలన్నారు. డిజిటల్ అసిస్టెంట్లుకు, డేటా ప్రాసెసింగు సెక్రటరీలకు అధార్ వర్క్ షాప్ లో సందేహాలు నివృత్తి చేసుకుని మరింత నైపుణ్యం పెంపొందించుకోవాలన్నారు. అధారు సెంటర్లు ద్వారా ప్రజలకు నిజాయితీగా మంచి సేవలు అందించి, ఎప్పటికప్పుడు కార్డులు తక్షణం అందించాలన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ఖర్చుపెట్టి సచివాలయాలల్లో ఆధారు సెంటర్లు నెలకొల్పిందని ప్రజలంతా సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు. అధారులో వివరాలను పక్కగా నమోదు చేసి తప్పులు లేని అధారు కార్డులను అందజేసి ప్రజలు మన్ననలను పొంది, పశ్చిమ గోదావరి జిల్లాకు మంచి పేరు తీసుకురావాలని ఇన్చార్జి జిల్లా రెవెన్యూ అధికారి బి. శివనారాయణ రెడ్డి అన్నారు. ఏ జిల్లా వార్డు, గ్రామ సచివాలయాల డిజిటల్ అసిస్టెంట్లుకు, డేటా ప్రాసెసింగు సెక్రటరీలకు అధారు వర్కుషాప్ లో పవర్ పాయింటు ప్రజెంటేషన్ ద్వారా అధారు నమోదు చేయుట, తప్పులను సరిచేయుటలో పూర్తి అవగాహన కల్పించారు. సచివాలయం సిబ్బందికి ఉన్న సందేహాలను అధారు స్టేటు కోఆర్డినేటరు వి. సుందరం, సహాయ సంచాలకులు బి. బాలు ప్రసాదు నివృత్తి చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా వార్డు, గ్రామ సచివాలయాల అధికారి కెసిహెచ్ అప్పారావు, అధార్ స్టేటు కో ఆర్డినేటరు వి.సుందరం, సహాయ సంచాలకులు బి.బాలు ప్రసాదు, జిల్లా కో ఆర్డినేటరు సిహెచ్ సత్యనారాయణ, జిల్లా వార్డు, గ్రామ సచివాలయాల డిజిటల్ అసిస్టెంట్లు, డేటా ప్రాసెసింగు సెక్రటరీలు, తదితరులు పాల్గొన్నారు.



# పరిశోధన కేంద్రాల్లో ఖాళీ ఉద్యోగాలను కాంట్రాక్ట్ వర్కర్లకు ఇవ్వాలి

పెనుమంట్ర, ఫిబ్రవరి-16, ప్రభాతవార్త: వ్యవసాయ పరిశోధన కేంద్రాల్లో ఖాళీ ఉద్యోగాలను కాంట్రాక్టు కార్మికులతో భర్తీ చేయాలని సిఐటియు నాయకులు కోడే ప్రసాద్ డిమాండ్ చేశారు. శుక్రవారం నుండి మార్టేరు వరి పరిశోధనా కేంద్రంలో పనిచేస్తున్న కాంట్రాక్టు వర్కర్లు సుమారు 85 మంది నిరవధిక సమ్మె చేపట్టారు. సంవత్సరాల తరబడి పనిచేసినా ఎటువంటి ప్రమోషన్స్ లేకుండా రిటైర్ అవుతున్న కార్మికులను రాష్ట్ర ప్రభుత్వం గుర్తించి అర్హులైన వారికి ప్రాధాన్యత నివ్వాలని కోరారు. విశ్వవిద్యాలయం ఎన్జీరంగా విశ్వవిద్యాలయం పరిధిలోని మార్టేరు కేంద్రం కార్మికులకు ప్రమాదాలు సంభవించినప్పుడు కాంట్రాక్టర్ కు అప్పగించడం వలన పలువురు కార్మికులు నిర్లక్ష్యానికి గురయ్యారని అన్నారు. ఆ బాధ్యత పరిశోధన కేంద్రం అధికారులే తీసుకుని వైద్యం చేయించాలని డిమాండ్ చేశారు. కార్మికులు డ్యూటీలో చనిపోతే ఎటువంటి నష్ట పరిహారం రావట్లేదని సహజ, ప్రమాదవశాత్తు మరణానికి రెండు లక్షలు, ఐదు లక్షల రూపాయల చొప్పున చెల్లించాలని కోరారు. ఈ కార్యక్రమంలో కార్మికులు దమ్మ నూకరత్నం, బొంతు నాగలక్ష్మి, కట్టా శ్రీ లక్ష్మి బొంతు లక్ష్మీ పార్వతి పలువురు కార్మికులు పాల్గొన్నారు.



# ఆర్థిక అక్షరాస్యత కేంద్రాన్ని ప్రారంభించిన బిఎం రాజేష్!

వేలేరుపాడు,ఫిబ్రవరి 16ప్రభాత వార్త:: ఏలూరు జిల్లా వేలేరుపాడు లో ఆర్థిక అక్షరాస్యత కేంద్రాన్ని యూనియన్ బ్యాంక్ మేనేజర్ నున్న.రాజేష్ ప్రారంభించారు. రిజర్వ్ బ్యాంక్ డిపాజిటర్ ఎడ్యుకేషన్ అండ్ ఎవర్నెస్ ఫండ్ మరియు యూనియన్ బ్యాంకు వారి సౌజన్యంతో సొసైటీ ఫర్ సోషల్ ట్రాన్స్ఫర్మేషన్ సమస్త ద్వారా ఆర్థిక అక్షరాస్యత కేంద్రాలను వివిధ మండలాల్లో స్థాపిస్తున్నారు ఈ కార్యక్రమం లో మేనేజర్ మాట్లాడుతూ బ్యాంకుల అందించే పొదుపు పథకాలు రుణ పథకాలు బీమా పథకాలు సద్వినియోగం చేసుకోవాలని ఈ యొక్క ఆర్థిక అక్షర కేంద్రాల సేవలు సద్వినియోగం చేసుకోవాలని తెలియజేశారు. సమాజంలో సైబర్ క్రైమ్స్ ఎక్కువగా జరుగుతున్నాయి కాబట్టి అందరు అప్రమత్తంగా ఉండాలని డిజిటల్ ట్రాన్సాక్షన్ ద్వారా లావాదేవీలు చేసుకోవాలని ఈ విషయాలు తెలుసుకోవడానికి ఆర్థిక అక్షరాస్యత కేంద్రాలను ఉపయోగించుకోవాలని తెలియజేశారు. ఈ కార్యక్రమం లో ఆర్థిక అక్షరాస్యత కేంద్ర ప్రారంభోత్సవంలో సొసైటీ ఫర్ సోషల్ ట్రాన్స్ఫర్మేషన్ డిస్ట్రిక్ట కోఆర్డినేటర్ అనిల్ వేలేరుపాడు సిఎఫ్ఎల్ కౌన్సిలర్స్ వెంకన్నబాబు మరియు యూనియన్ బ్యాంక్ క్యాషియర్ వెంకట్ బ్యాంక్ సిబ్బంది పాల్గొన్నారు



# క్రీడలు శారీరక మానసిక ఉల్లాసానికి దో హదం చేస్తాయి

పెనుమంట్ర, ఫిబ్రవరి-16, ప్రభాతవార్త: క్రీడలు శారీరక మానసిక ఉల్లాసానికి దో హదం చేస్తాయని శిక్షణ డిఎస్పి అరవింద్ అన్నారు. భాష్యం పాఠశాలలో గురువారం జరిగిన ఈ స్పోర్ట్స్ మీట్ లో భాష్యం భీమవరం-1, భీమవరం-2, నరసాపురం, పాలకొల్లు, పెనుగొండ అను ఐదుబ్రాంచులకు చెందిన సుమారు 500 మంది ప్రైమరీ విద్యార్థులు పాల్గొన్నట్లు పాఠశాల ప్రిన్సిపాల్ ఎన్ వి అప్పారావు చాంప్స్ ఇంచార్జ్ రాణీ రోజాజీ తెలిపారు. అనంతరం ట్రైనీ డీఎస్పీ అరవింద్ మాట్లాడుతూ ఆటలు కేవలం విజేతలుగా నిలబెట్టడానికి కాదు, ఆటలను ఎంజాయ్ చేస్తూ గెలిచామా ఓడామా అనేది పక్కన పెట్టి, రూల్స్ అతిక్రమించకుండా, తప్పులను సరి చేసుకుంటూ పరిపూర్ణంగా నేర్చుకుని ఐకమత్యంతో ఆడుతూ ఎంజాయ్ చేయాలని అన్నారు. భాష్యం పాఠశాల నిర్వహించే ఇటువంటి ఎక్స్ట్రా కర్కిలమ్ యాక్టివిటీస్, స్పోర్ట్స్ మ్యాన్షిప్ లాంటి ప్రాపర్ వే ఆఫ్ లర్నింగ్ విద్యార్థులకు ఇవ్వడం హర్షనీయం అన్నారు. ఇందుకు భాష్యం విద్యాసంస్థలకు ప్రత్యేక అభినందనలు తెలిపారు. అనంతరం ముగింపు కార్యక్రమంలో ఫెయిల్యూర్ ఆర్ స్టెప్పింగ్ స్టోన్స్ ఫర్ విన్నింగ్ అంటూ ఓడిన వాళ్ళ వెన్ను తడుతూ నూతన ఉత్తేజాన్ని కల్పించి, విజేతలైన విద్యార్థులకు ప్రథమ ద్వితీయ తృతీయ బహుమతులను అందజేశారు. ఈ కార్యక్రమంలో పెనుగొండ ఎస్సై సుభాని, రాష్ట్ర వెల్ఫేర్ గేమ్స్ అసోసియేషన్ పెడరేషన్ అధ్యక్షులు కృష్ణారెడ్డి, కే రామచంద్ర రాజు, భాష్యం జోనల్ ఇన్చార్జి శ్రీమన్నారాయణ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



# పింఛన్ దారుల సమస్యలను ప్రభుత్వం పరిష్కరించాలి

పెనుమంట్ర, ఫిబ్రవరి-16, ప్రభాతవార్త: మండలంలోని మారుటేరు లోని రోటరీ క్లబ్ భవనములో పెంచలదారుల కార్యవర్గ సమావేశం జిల్లా పింఛనుదారుల సంఘ అధ్యక్షులు హరికుమార్ అధ్యక్షతన . శుక్రవారం జరిగింది. ఈ సందర్భంగా హరికుమార్ మాట్లాడుతూ పింఛనుదారులకు పిఆర్సి/డిఆర్ బకాయిలు తక్షణమే చెల్లించాలని డిమాండు చేసారు. 2023 కి ఏర్పాటు చేసిన వేతన నివేదిక లో మధ్యస్తముగా 30% తాత్కాలిక భృతి మంజూరు చెయ్యాలని అన్నారు. విహెచ్ఎస్ కార్డ్స్ ద్వారా పింఛనుదారులకు అన్ని నెట్ వర్క్ ఆసుపత్రులలో నగదు రహిత వైద్యము అందేలా చెయ్యాలని కోరారు. ఈ కార్యక్రమంలో పెనుమంట్ర పింఛను దారుల సంఘము అధ్యక్షులు తామాడ సత్యనారాయణ, గౌరవాధ్యక్షులు చిర్ల వెంకట సూర్యనారాయణ రెడ్డి, కోశాధికారి పడాల కేశవరెడ్డి, కొత్త సత్యనారాయణ మూర్తి, కోనాల నర్సిరెడ్డి, జగన్నాధరెఢి, చిర్ల నరసింహారెడ్డి, చిలువూరి శివరామరాజు పాల్గొన్నారు.




# అన్నపనేని వారి గూడెంలో ఆరోగ్య సురక్ష 2 కార్యక్రమం

లింగపాలెం..... ప్రభాతవార్త ఫిబ్రవరి 16..... మండలం అన్నపనే ని వారి గూడెం గ్రామపంచాయతీలో సర్పంచ్ దొడ్డిగర్ల రవీంద్రబాబు ఆధ్వర్యంలో జగనన్న -2 ఆరోగ్య సురక్ష శుక్రవారం జరిగింది ఈ ఆరోగ్య సురక్ష కార్యక్రమంలో ఒక వరం పిఎస్సి వైద్యాధికారి కృష్ణ కిషోర్ చింతలపూడి సాయి స్ఫూర్తి ఆసుపత్రి ఆసుపత్రి వైద్య నిపుణులు హరీష్ ఎస్.కె హుస్సేన్ గ్రామస్తులకు వైద్య పరీక్షలు నిర్వహించి ఉచితంగా మందులు పంపిణీ చేశారు ఈ కార్యక్రమంలో ఎం ఎల్ హెచ్ లు ఏఎన్ఎంలు ఆశా వర్కర్లు పాల్గొన్నారు



## సూర్యనారాయణ స్వామికి కలవపూడి శివ రామరాజు ప్రత్యేక హెూమాలు...



ఉండి. ఫిబ్రవరి16. ప్రభాత వార్త :రథసప్తమి పర్వదినాన్ని పురస్కరించుకొని ఉండి లోని శ్రీ పార్వతీ సమేత చెన్నమల్లేశ్వర స్వామి ఆలయంలో సూర్యనారాయణ స్వామికి ఉండి మాజీ ఎమ్మెల్యే, శివ స్వచ్ఛంద సేవా సంస్థ అధ్యక్షుడు వేటుకూరి వెంకట శివరామరాజు (కలవపూడి శివ) ప్రత్యేక హెూమాలు శుక్రవారం చేయించారు. ఆలయ అర్చకుడు , వేద పండితుడు సన్నిధి రాజు చలపతిరావు ఆధ్వర్యంలో తొలుత చెన్నమల్లేశ్వర స్వామి వారికి ప్రత్యేక అభిషేకాలు, పార్వతీ దేవికి కుంకుమార్చనలు, సూర్యనారాయణ స్వామికి హెూమాలు జరిపించారు. ఈ సందర్భంగా శివ రామరాజు మాట్లాడుతూ నియోజకవర్గంలోని ప్రజలంతా సుఖసంతోషాలు, పాడి పంటలు, ఆయురారోగ్యాలతో తులతూగాలని కోరుకుంటూ హెూమాది కార్యక్రమాలు నిర్వహించామని తెలిపారు. నియోజకవర్గ అభివృద్ధి లక్ష్యంగా తాను పాటుపడుతున్నానని వివరించారు. ఈ కార్యక్రమంలో ఉండి ఏఎంసీ మాజీ చైర్మన్ సాగిరాజు సాంబశివరాజు, తెదేపా నాయకులు ముదునూరి వాసు, కునుకు శ్రీనివాస్ ,సిద్ధరాజు తదితరులు పాల్గొన్నారు.

# ఏఐటీయూసీ ఆధ్వర్యంలో కార్మికుల సమ్మె




నిడదవోలు ఫిబ్రవరి 16 (ప్రభాతవార్త): కేంద్ర కార్మిక సంఘాల ఐక్యవేదిక సంయుక్త కిసాన్ మోర్చా పిలుపుమేరకు దేశ వ్యాప్తకార్మిక సంఘాల సమ్మె , గ్రామీణ భారత్ బంద్ లో భాగంగా నిడదవోలు లో ఎ. ఐ.టి యు.సి. ఆధ్వర్యంలో కార్మికులు పెద్ద ఎత్తున సమ్మెలో పాల్గొన్నారు. ఈ సందర్భ ముగా పట్టణంలో భారీ ప్రదర్శన నిర్వహించారు. ప్రదర్శనలో కేంద్రంలో నరేంద్ర మోదీ అనుసరిస్తున్న కార్మిక , రైతాంగ, ప్రజావ్యతిరేక విధానాలను నిరసిస్తూ ప్రదర్శన సాగింది. అనంతరము స్థానిక రైస్ మిల్ అసోషియేషన్ హాలులో జరిగిన సభలో ఎ.ఐ.టియు.సి. రాష్ట్ర వర్కింగ్ కమిటి సభ్యులు రేఖా భాస్కరరావు మాట్లాడుతూ నరేంద్ర మోడీ సర్కారు కార్పోరేట్లు కు అనుకూలంగా కార్మిక చట్టాలను 4 కోడ్ లుగా మార్చిందని . దేశ సంపదను అదానీ, అంబానీలకు దోచిపెడ్తున్నదని , ప్రభుత్వ రంగ సంస్థలను ప్రైవేటుపరం చేస్తున్నదని, స్వాతంత్ర్యము వచ్చిన 67 సంవత్సరాలలో 14 మంది ప్రధాన మంత్రుల కాలంలో దేశము 57 లక్షలకోట్లు అప్పులో ఉన్నదని నరేంద్ర మోదీ అధికారంలోకి వచ్చిన ఈ 9 సంవత్సరాలలో దేశంలో మతోన్మాదంతో మైనార్టీలకు రక్షణ లేకుండా పోయిందని అన్నారు.దేశంలో అన్ని వర్గాల ప్రజలు తీవ్ర అసంతృప్తితో వున్నారని వచ్చేఎన్నికల లో నరేంద్రమోదీ ని గద్దెదింపి దేశంలో రాజ్యాంగాన్ని కాపాడుకోవాలన్నారు. కార్యక్రమంలో గన్నా బత్తుల సత్యనారాయణ . మెయిలిశ్రీను రామిశెట్టి నత్తిబాబు, బీజా అప్పారావు, పాలమూరి రామాంజనేయులు, కోసూరి శ్రీను, మారిడి సన్యసిరావు , రొంగల శ్రీను, తూరుగోపు నాగేశ్వరరావు, కాకి అప్పల రాజు బొచ్చా ముద్దుకృష్ణ , బండారు రాంబాబు, పెంటపాటి వెంకట్రావు, బద్ది సూరిబాబు, చోడిశెట్టి లోవరాజు , జిల్లా వెంక టేశులు, పోలిమాటి తాతబ్బాయి, గాడిరవి, క్రొవ్విడి నాగరాజు మస్తాన్ తదితరులు పాల్గొన్నారు.

## కేంద్ర ప్రభుత్వ విధానాలకు వ్యతిరేకంగా నిరసన రాస్తారోకో



నిడదవోలు ఫిబ్రవరి 16 (ప్రభాతవార్త) : వ్యవసాయ రంగానికి నరేంద్ర మోడీ ప్రభుత్వం ఇచ్చిన హామీలను అమలు చేయాలని ప్రభుత్వంపై ఒత్తిడి పెంచేందుకు ఛలో ఢిల్లీకి బయలుదేరిన రైతులపై బీజేపీ ప్రభుత్వం అమానవీయపద్ధతుల్లో భాస్పవాయువు ప్రయోగించి దాడులకు పాల్పడిన బీజేపీ ప్రభుత్వ నియంతృత్వ ధోరణినీ అందరూ ఖండించాలని. సీపీఎం నాయకులు జువ్వల రాంబాబు కోరారు. కేంద్ర బీజేపీ ప్రభుత్వ. కార్పొరేట్. మతతత్వ విధానాలకు వ్యతిరేకంగా ఉద్యోగ కార్మిక రైతాంగ విధానాలకు వ్యతిరేకంగా దేశ వ్యాప్తంగా జాయింట్ ప్లాట్ ఫామ్ ఆఫ్ ట్రేడ్ యూనియన్ సంఘాలఐక్యవేదిక. ఇచ్చిన గ్రామీణ భారత్ బంద్ పిలుపు మేరకు గణేష్ చౌక్ సెంటర్ వద్ద నిరసన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న పలు వర్గాలకు చెందిన కార్మికులు కేంద్ర ప్రభుత్వ విధానాలకు వ్యతిరేకంగా నిరసన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో. వివిధ సంఘాల నాయకులు టీ బాల స్వామి. కృష్ణ శ్రీనివాసు సూరిబాబు. ధన రాజు దుర్గా శ్రీను హుస్సేన్ ప్రసాద్ నాగ రాజు జీ డానియల్ యర్రా శ్రీను రసూల్ మజీద్ హైమావతి రాధా బేబీ గోపి తది తరులు పాల్గొన్నారు. ఐ ఎఫ్ టి యు ఆధ్వర్యంలో కేంద్ర ప్రభుత్వం కార్మిక రైతాంగ వ్యతిరేక విధానాలకు నిరసనగా వివిధ సంఘాల పిలుపుమేరకు ఇచ్చిన గ్రామీణ బంద్ ఆందోళనలో భాగంగా శెట్టిపేట ప్రధాన రహదారిపై రాస్తారోకో నిర్వహించారు. ఈ సందర్భంగా వక్తలు మాట్లాడుతూ కేంద్రంలోని మోడీ ప్రభుత్వం కార్మిక చట్టాలను రద్దు చేయడం ద్వారా కార్పొరేట్ అనుకూల వైఖరి ప్రదర్శిస్తున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో ఐఎఫ్టియు జిల్లా సహాయ కార్యదర్శి ఈమని గ్రీష్మ కుమార్ ఖండవల్లి వీర వెంకటరావు కండవల్లి దుర్గారావు కాటన్ శెట్టి రాజేష్ నూతనంగా రాజేష్ వెల్లే రాజారావు చిన్న మూర్తి తదితరులు నాయకత్వం వహించారు.

# ఆదివాసీ అభ్యర్థులకు వసతి సౌకర్యం కల్పించాలి




జంగారెడ్డిగూడెం - ప్రభాతవార్త : డీఎస్సీ-2024 శిక్షణ పొందుతున్న ఆదివాసీ అభ్యర్థులకు వసతి సౌక్యం కల్పించి, శిక్షణా తరగతులను నిర్వహించాలనిశుక్రవారం కేఆర్.పురం ఐటీడీఏ పీవో మల్లవరపు సూర్యతేజకు ఆదివాసీ టీచర్స్ అసోసియేషన్ (ఏటీఏ) రాష్ట్ర అధ్యక్షుడు జలగం రాంబాబు, ఆదివాసీ సంక్షేమ పరిషత్ జిల్లా అధ్యక్షుడు కొమరం వెంకటేశ్వరరావు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఏటీఏ రాష్ట్ర అధ్యక్షుడు రాంబాబు మాట్లాడుతూ సుదూర, మారుమూల ప్రాంతాల నుంచి ఐటీడీఏ శిక్షణ కేంద్రానికి వచ్చి శిక్షణ పొందుతున్న అభ్యర్థులకు ప్రయాసతో కూడిన పని, దీనివల్ల చాలా మంది అభ్యర్థులు శిక్షన పొందడానికి ఆసక్తి చూపడం లేదని, తద్వారా ఆదివాసీ విద్యార్థులు నష్టపోతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఐటీడీఏ కేంద్రంలో శిక్షణతో పాటు వసతి సౌకర్యం కల్పించాలని పీవోను కోరారు. ఈ విషయంపై వారు సానుకూలంగా స్పందించి దూర ప్రాంత విద్యార్థులకు కోచింగ్తో పాటు వసతి సౌకర్యం కల్పిస్తామని హామీనిచ్చారు. ఆదివాసీ సంక్షేమ పరిషత్ జిల్లా గౌరవాధ్యక్షుడు సోదెం మల్లయ్య, ఏఎస్పీ జిల్లా నాయకులు ముక్కయ్య, తెల్లం లక్ష్మణరావు, రవ్వా బసవరాజు, ఇరపా రాంబాబు, పూనెం వెంకటేశ్వరరావు, కొరస తులసీరావు తదితరులతో పాటు ఆదివాసీ విద్యార్థులు పాల్గొన్నారు.

# జంగారెడ్డిగూడెంలో భారీ ప్రదర్శన



జంగారెడ్డిగూడెం - ప్రభాతవార్త : దేశ వ్యాప్త సార్వత్రిక సమ్మె గ్రామీణ రైతు బంధు సందర్భంగా శుక్రవారం జంగారెడ్డిగూడెంలో కార్మిక,రైతు సంఘాల ఆధ్వర్యంలో భారీ ప్రదర్శన నిర్వహించారు. అనంతరం బస్టాండ్ ఆవరణలో బహిరంగ సభ జరిగింది. ఈసభకు సీపీఐ నాయకులు జేవీ.రమణరాజు అధ్యక్షత వహించారు. ఈ సభలో వివిధ ప్రజాసంఘాలు, కార్మిక సంఘాలు, పార్టీల నాయకులు ఎం.జీవరత్నం, కేవీ.రమణ, కుంచే వసంతరావు, మద్దాల ప్రసాద్,సాలి రాజశేఖర్, కొండా రాము, ఎ.చక్రవర్తి, ఎస్కే.సుభాషిణి తదితరులు మాట్లాడారు. కేంద్ర ప్రభుత్వం కష్టజీవుల హక్కులను తొలగిస్తున్నారని విమర్శించారు. మంచిలి రాజు, కే.విఘ్నేష్, జి.బాల ఏసు, రాంబాబు, ప్రభాకర్, జీడిగంటి రామారావు తదితరులు పాల్గొన్నారు.

# పారిజాతగిరిలో రథసప్తమి వేడుకలు



జంగారెడ్డిగూడెం - ప్రభాతవార్త : జంగారెడ్డిగూడెం గోకుల తిరుమల పారిజాతగిరి శ్రీవేంకటేశ్వరస్వామివారి దేవస్థానంలో శుక్రవారం రథసప్తమి పర్వదినం సందర్భంగా విశేష పూజా కార్యక్రమాలు జరిగాయి. ఆలయ ప్రధానార్చకులు నల్లూరి రవికుమారాచార్యులు ఆధ్వర్యంలో జరిగిన పూజా కార్యక్రమాలు అనంతరంసుదర్శన పెరుమాళ్ళకు కోనేరులో చక్రస్నానం నిర్వహించారు. అనేక మంది భక్తులు కోనేరులో పుణ్యస్నానాలు ఆచరించారు. ఆలయ అభివృద్ధి కమిటి సభ్యులు రంగా ప్రసాదరావు, బాలకృష్ణారెడ్డి, వాసవి సాయినగేష్ తదితరులు పాల్గొన్నారని ఈవో మానికల రాంబాబు తెలిపారు.

# కోర్టు తీర్పు ప్రభుత్వానికి చెంప పెట్టు



జంగారెడ్డిగూడెం - ప్రభాతవార్త : రాజధాని ఫైల్స్ సినిమా విషయంలో ప్రభుత్వ కుట్రలు తీర్పుతో బద్దలయ్యాయని టీడీపీ రాష్ట్ర అధికార ప్రతినిధి డాక్టర్ దాసరి శ్యామ్ చంద్రశేషు అన్నారు. జంగారెడ్డిగూడెం మండలంలో శు క్రవారం బీసీ సెల్ రాష్ట్ర కార్యదర్శి చిట్టిబోయిన రామలింగేశ్వరరావు, తెలుగు యువత ఉపాధ్యక్షుడు మల్లిపూడి నవీన్లతో కలిసి మీడియా సమావేశం నిర్వహించారు. శేషు మాట్లాడుతూ రాజధాని విషయంలో జగన్ చేసిన విషప్రచారం అమరావతి విధ్వంసంపై సినిమాలో కళ్లకు కట్టినట్లు చూపించారన్నారు. ప్రభుత్వం టెర్రిజంతో చేసిన విధ్వంసం ఈ సినిమా ద్వారా అందరికీ చేరుతుందని జగన్ భయపడ్డారని ఎద్దేవా చేశారు. సీఎం జగన్ గత నాలుగున్నరేళ్ళ పాలనపై తీవ్ర ఆరోపణలు చేశారు. రాష్ట్రాన్ని, రాష్ట్రప్రజలు భవిష్యత్ను విధ్వంసం చేసిన జగన్ కథ ముగియనుందన్నారు. జగన్ సినిమా అయిపోయింది. ఇప్పుడు కోర్టు తీర్పుతో సైకో విధ్వంసాన్ని ప్రజలకు చూపే రాజధాని ఫైల్స్ సినిమా తిరిగి మొదలవుతుందన్నారు.


# బిజెపి ప్రభుత్వ మతోన్మాద విధానాలకు వ్యతిరేకంగా బిజెపి రైతన్న కార్మిక సంఘాల ఫైర్ స్టేషన్ సెంటర్లో ధర్నా



చింతలపూడి ప్రభాత వార్త ఫిబ్రవరి 16..... ప్రభుత్వ మతోన్మాద విధానాలకు వ్యతిరేకంగా మరియు కార్మిక రైతాంగ వ్యతిరేక విధానాలను నిరసిస్తూ దేశవ్యాప్తంగా కార్మిక సంఘాలు రైతు సంఘాలు ఇచ్చిన పిలుపులో భాగంగా చింతలపూడి పట్టణంలో పారిశ్రామిక సమ్మె లో భాగంగా బైపాస్ రోడ్డు వద్ద నుంచి పాత బస్టాండ్ బోసు బొమ్మ సెంటర్ మీదుగా ఫైర్ స్టేషన్ సెంటర్ వరకు ఏఐటియుసి సిఐటియు అనుబంధ కార్మిక సంఘాలైన ముఠా కార్మికులు మున్సిపల్ కార్మికులు అంగన్వాడీ ఆశ ఏపీ రైతు సంఘం కార్యకర్తలు వ్యవసాయ కార్మికుల ఆధ్వర్యంలో ప్రదర్శన నిర్వహించడం జరిగింది అనంతరం ఫైర్ స్టేషన్ వద్ద జరిగిన రాస్తారోకో కార్యక్రమానికి సిఐటియు మండల అధ్యక్షులు నత్త వెంకటేశ్వరరావు ఏ ఐ టి యు సి జిల్లా ఉప ప్రధాన కార్యదర్శి తొర్లపాటి బాబు అధ్యక్షత వహించగా దీనిని ఉద్దేశించి ఏపీ రైతు సంఘం జిల్లా అధ్యక్షులు పుల్లూరి సోమశేఖర్ సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు ఆర్ వి సత్యనారాయణ ఏపీ కౌలు రైతు సంఘం జిల్లా కార్యదర్శి దొంత కృష్ణులు మాట్లాడుతూ స్వామినాథన్ కమిషన్ సిఫారసులు అమలు పరుస్తామని అధికారంలోకి వచ్చిన బిజెపి మతోన్మాద ప్రభుత్వం వాటిని అమలు పరచడంలో విఫలం చెందిందని అదేవిధంగా మూడు రైతాంగ నల్ల చట్టాలను తీసుకువస్తే వాటికి వ్యతిరేకంగా సంవత్సరం పాటు 500 రైతు సంఘాలు పోరాటం చేయగా వాటిని రద్దు పరుస్తానని హామీ ఇచ్చిన మోడీ వాటిని మరలా అమ్మలపరచడానికి ప్రయత్నం చేస్తున్నాడని దీనిని నిరసిస్తూ రైతు సంఘాలు చలో ఢిల్లీకి పిలుపునిస్తే పంజాబ్ హర్యానా బార్డర్లలో రైతులు ఢిల్లీకి రాకుండా సిమెంట్ గోడలు భారీ గేట్లు రోడ్లపై మేకులు కొడుతున్నారని వాటిని లెక్కచేయకుండా రైతాంగమంతా ఢిల్లీకి వస్తుంటే భాషా వాయు ప్రయోగాలు డియర్ గ్రాస్ ప్రయోగా లు చేస్తున్నాయని ఒకపక్క చర్చలు అంటూ మరోపక్క లాఠీ చార్జీలు చేస్తున్నారని వెంటనే ఎం ఎస్ పి ని అమలు చేయాలని రైతులపై పెట్టిన కేసులు ఎత్తివేయాలని కార్మిక హక్కులను కాలరాసే నాలుగు లేబర్ కోడ్లను రద్దు చేయాలని సుప్రీంకోర్టు తీర్పు ప్రకారం కనీస వేతనం 26,000 అమలు చేయాలని ఈ సందర్భంగా వీరు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు ఈ సార్వత్రిక సమ్మెకు సిపిఐ మండల కార్యదర్శి కంచర్ల గురవయ్య సంఘీభావం తెలిపారు ఈ ప్రదర్శనలో ముఠా కార్మికులు వీరబాబు నాగు శ్రీను వెంకటేశ్వరరావు మున్సిపల్ కార్మికులు వెలగాడి అనురాధ వెలగాడి పద్మ వడిత్య బాలు కిరణ్, శ్రీరామ్ వెంకటయ్య శ్రీరామ్ కోటయ్య విజయరాజు సిఐటియు మండల కార్యదర్శి బాలరాజు వ్యవసాయ కార్మిక సంఘం నాయకులు డి సత్యనారాయణ ముల్ల గిరి అలెగ్జాండర్ అంగన్వాడి వర్కర్స్ జి అంజమ్మ మంగ బి సరోజినీ మాణిక్యం జి సరళ ఆశా వర్కర్స్ బి సరళ సుభద్ర సిపిఐ మండల కమిటీ సభ్యులు ఎస్కే మస్తాన్ ముల్లగిరి నాగేశ్వరరావు ఏపీ రైతు సంఘం నాయకులు టి ప్రసాద్ టి మాణిక్యాలరావు తదితరులు పాల్గొన్నారు

# ఎనర్జీ మేనేజ్మెంట్ పై పరిశోధనలకు జాతీయ స్థాయిలో రెండవ స్థానం

భీమవరం టౌన్ ఫిబ్రవరి 16ప్రభాతవార్త :హైదరాబాద్ వర్ధమాన్ ఇంజనీరింగ్ కళాశాలలో జాతీయస్థాయిలో ఇటీవల జరిగిన ఇన్నోవేషన్, డిజైన్ అండ్ ఎంటర్ప్రెన్యూర్షిప్( ఐ డి ఈ) కాంపిటీషన్స్ లో ఎస్ ఆర్ కే ఆర్ ఇంజనీరింగ్ కళాశాల ఎలక్ట్రికల్ అండ్ ఎలక్ట్రానిక్స్ ఇంజనీరింగ్ విద్యార్థుల బృందం దేశంలోనే రెండో స్థానంలో నిలిచిందని కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ కె.వి మురళీకృష్ణంరాజు చెప్పారు. ఈ విభాగానికి చెందిన మూడో సంవత్సరం విద్యార్థిని దీపిక టీం లీడర్ గా కి సిరి చాతుర్య, డి జై దుర్గా, పి జేమ్స్, ఏ ఈ వి సాయి, కే కుసుమ రేణుక, యు సత్య సాయి సభ్యులు గల టీం అసిస్టెంట్ ప్రొఫెసర్ కె పవన్ కుమార్ మెంటర్ గా పోటీల్లో పాలుపంచుకున్నారు. ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్, అల్గారిథమ్స్ ఉపయోగించి ఎనర్జీ మేనేజ్మెంట్ టు వినియోగం తగ్గించి ధర కూడా తక్కువకి అందే అంశాలపై విద్యార్థులు రూపొందించిన ప్రాజెక్టుకు రెండో స్థానం లభించిందని టెక్నాలజీ సెంటర్ హెడ్ డాక్టర్ ఎన్ గోపాలకృష్ణమూర్తి చెప్పారు. ఈ సందర్భంగా కళాశాల సెక్రటరీ అండ్ కరెస్పాండెంట్ సాగి రామకృష్ణ నిశాంత్ వర్మ జాతీయ స్థాయి విజేతలను ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా కళాశాల డైరెక్టర్ డాక్టర్ ఎం జగపతి రాజు మాట్లాడుతూ ఏఐసీటి ఐడియా ల్యాబ్ ద్వారా ఇప్పటికే ఈ బృందం హర్యానాలోని ఫరీదాబాద్ లో జరిగిన స్మార్ట్ ఇండియా హేక్తాన్ పోటీల్లో కూడా గత డిసెంబర్లో పాల్గొని కేంద్ర ఇంధన్ శాఖ మంత్రి శాఖ సూచనలు మేరకు ఎనర్జీ మేనేజ్మెంట్ ఇన్ ఇండస్ట్రీ, కమర్షియల్ అనే అంశం రూపొందించిన ప్రాజెక్టుకు రెండవ స్థానంతో పాటు కేంద్ర ప్రభుత్వ ఇంధన మంత్రిత్వ శాఖ 30 వేల రూపాయల నగదు పరికరాల కొనుగోలుకు నిధులు కూడా అందించిందని పేర్కొన్నారు. హైదరాబాదులోని వాద్వానీ ఫౌండేషన్ విద్యార్థులు కు స్టార్టప్ ప్రారంభించేందుకు సహకారం అందిస్తామని హామీ ఇచ్చిందన్నారు. జాతీయస్థాయిలో అవార్డులు సాధించి కళాశాలకు మంచి ఖ్యాతి తీసుకొచ్చిన విద్యార్థుల బృందాన్ని ప్రత్యేకంగా అభినందించారు. ఏఐసిటిఈ ఐడియా ల్యాబ్ ద్వారా విద్యార్థుల్లో నిరంతరం పరిశోధనలు చేయటం వలన మంచి ఫలితాలు సాధిస్తున్నారని పేర్కొన్నారు. కార్యక్రమంలో ఈఈఈ విభాగం హెడ్ డాక్టర్ బి ఆర్ కే వర్మ, అసోసియేట్ ఫర్ ఆఫ్టర్ పవన్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.



# బ్యాగ్ కొనాలా?



ఒకప్పుడు హ్యాండ్‌బ్యాగ్ అలంకారమే కావొచ్చు. కానీ, ఇప్పుడు మహిళల అవసరం, సౌకర్యం, స్టైల్.. ఇలా చాలానే చెప్పొచ్చు. మరి అంతటి ముఖ్యమైన వస్తువుని ఎంచుకునేటప్పుడు జాగ్రత్తలు పాటించకపోతే ఎలా? అందుకోసమే మీకీ చిట్కాలు.

- మీరెందుకునే బ్యాగు ఏ అవసరాలకు తగ్గట్లు తీసుకుంటున్నారో స్పష్టత ఉండాలి. సర్దుకోవాల్సిన వస్తువులను బట్టి పరిమాణాన్ని ఎంచుకోవాలి. అది మన శరీరాకృతికి నప్పేలానూ ఉండాలి. అంటే ఉదాహరణకు పొట్టిగా ఉన్నవారికి పెద్ద బ్యాగులు అంతగా నప్పవు. సన్నగా, పొడవుగా ఉండి ఉదాహరణకు పొట్టిగా ఉన్నవారికి మాత్రం కాస్త పొట్టిబ్యాగులు నప్పుతాయి. ఇలా ఎవరికి ఏం బాగుంటాయో సరి చూసుకుని కొనుక్కోవాలి.
- బ్యాగు కంటికింపుగానే కనిపించడమే కాదు నాణ్యంగా ఉండాలి. సౌకర్యాన్నివ్వాలి. లేదంటే మీరెంత ఇష్టంగా కొనుక్కున్నా అది మన్నికగా ఉండదు. ముఖ్యంగా ఉంచాలి. సౌకర్యాన్నివ్వాలి. లేదంటే మీరెంత ఇష్టంగా కొనుక్కున్నా అది మన్నికగా ఉండదు. ముఖ్యంగా నిత్యం వాడేవి బరువునీ, ఒత్తిడినీ తట్టుకుంటాయో లేదో ఒకటికి రెండు సార్లు గమనించుకోవాలి. ఇందుకోసం జిప్‌లూ, హ్యాండిల్ ఒకటికి రెండు సార్లు పరీక్షించుకోవాలి. లోపలి లైనింగ్ వాటర్‌ప్రూఫ్ అయి ఉంటే మరీ మంచిది.
- . టీనేజర్స్ బోల్డ్ కలర్స్ ఎంచుకోవచ్చు. బ్యాక్‌ప్యాక్‌లు, స్లింగ్ బ్యాగుల ట్రెండ్ ఏ మాత్రం తగ్గడం లేదు. కాలేజీ యువత పేస్టల్ కలర్స్‌లో ఫ్లోరల్, ఆబ్‌స్ట్రాక్ట్ ప్రింట్లలో వీటిని తీసుకోవచ్చు. బ్లాక్ , బ్రౌన్ నేవీ, గ్రే వంటి రంగులు విమెన్ ప్రొఫెషనల్స్‌కి సూటవుతాయి. పార్టీవేర్‌గా అయితే, మీరు వేసుకున్న దుస్తులు, వెళ్లే వేడుక థీమ్ ఆధారంగా ఎంచుకుంటే బాగుంటుంది. □



నాన్నా.. నేను పెద్దయ్యాక రాజకీయాల్లోకి వెళ్తా ఐదో తరగతి చదువుతున్న ఆ చిన్నారి మాటలకి అమ్మానాన్నలు సంతోషించలేదు సరికాదా, మౌనంగా ఉండిపోయారు. అలా ఎందుకు ఉండిపోయారో తర్వాతి కాలంలో ఆ అమ్మాయికి తెలిగ్గానే అర్థమైంది. కానీ యువత, ముఖ్యంగా అమ్మాయిలు రాజకీయాల్లోకి రావాలంటే మార్పు రావాలన్న ఉద్దేశంతో ఇండియన్ స్కూల్ ఆఫ్ డెమోక్రసీ'ని స్థాపించి దేశవ్యాప్తంగా రాజకీయ నాయకులకు పాఠాలు నేర్పుతున్నారు హేమాక్షి మేఘాని.. మీ రోల్ మోడల్ ఎవరు? .. అని ఓ అమ్మాయినో, అబ్బాయినో అడిగి చూడండి. వెంటనే నచ్చిన హీరో పేరో, క్రికెటర్ పేరో.. ఇంకా అడిగితే ఓ వ్యాపారవేత్త పేరోన చెబుతారు. రాజకీయ నాయకుల పేర్లు ఎందుకు చెప్పరు? కారణం వాళ్లకి నాయకులు రోల్ మోడల్‌గా ఉండటం లేదు. కాబట్టి. 2016లో ఓ సర్వే చేస్తే.. 18శాతం మంది యువత మాత్రమే కాస్త పాలిటిక్స్ అంటే ఆసక్తి ఉన్నట్టుగా చెప్పుకొచ్చారు. ఈ పరిస్థితిలో మార్పు రావాలనే ఐఎస్‌డి (ఇండియన్ స్కూల్ ఆఫ్ డెమోక్రసీ)ని స్థాపించా అంటారు హేమాక్షి. ఆమె స్వస్థలం గుజరాత్. పేదపిల్లలకు నాణ్యమైన చదువుని అందించాలన్న లక్ష్యంతో టీచ్‌ఫర్ ఇండియా కార్యకర్తగా ముంబయిలో రెండేళ్లపాటు పనిచేశారు. అయినా చిన్నప్పుడు తను ఇష్టపడ్డ రాజకీయాలని మానరతం మరచిపోలేక పోయారు. దాంతో కొందరు రాజకీయ వ్యూహకర్తలతోనూ కలిసి పనిచేశారు. బంగ్లాదేశ్, ఒడిశాలో.. విద్యాభివృద్ధికోసం పనిచేశారు. వరల్డ్ బ్యాంక్ గ్రాడ్యుయేట్ స్కాలర్‌షిప్‌ని అందుకుని.. హార్వర్డ్ కెనడీ స్కూల్ నుంచి పబ్లిక్ పాలసీలో పిజి చేశారు. అక్కడి పాఠాలు ఆమె జీవితాన్ని మలుపు తిప్పాయి.

**అందుకే ఆ బడి..** హార్వర్డ్ కెనడీ స్కూల్లో చదువుకున్న అనుభవం ఎన్నో విలువైన పాఠాలు నేర్పింది. ముఖ్యంగా 'ఓవల్ ఆఫీస్' అనే ప్రోగ్రామ్‌లో భాగంగా.. ఎంపిక చేసిన విద్యార్థినులకు నాయకత్వ శిక్షణ ఇస్తారక్కడ. అలా శిక్షణ అందుకున్న వారిలో నేనూ ఉన్నా. అనేక దేశాల మాజీ దేశాధ్యక్షులు.. తమ అనుభవాలు పంచుకుంటారక్కడ. అవన్నీ విన్నాక నాలో అనేక ప్రశ్నలు రేకెత్తాయి. మన దేశ రాజకీయాల్లో ఎంతమంది మహిళలు, యువత ప్రాతినిధ్యం వహిస్తున్నారు అని ఆలోచిస్తే.. చాలా తక్కువమంది కనిపించారు. ఈ పరిస్థితిలో మార్పు తీసుకురాలనే

# రాజకీయాల్లో నిజాయితీ అవసరం..

స్నేహితుడు ప్రఖార్‌భర్తియాతో కలిసి 2018లో ఢిల్లీలో ఐఎస్‌డి స్థాపించా. గ్రామీణ యువత, మహిళలు, చదువుకున్నవారు. నిజాయతీపరులను రాజకీయాల్లో భాగం చేయాలనుకున్నాం. న్యాయవాదులని తయారుచేయడానికి 'లా'స్కూళ్లు.. వ్యాపారవేత్తలని ప్రోత్సహించేందుకు ఇంక్యుబేటర్లు ఉన్నట్టుగా.. దీన్ని పొలిటికల్ ఇంక్యుబేటర్ అనుకోవచ్చు. కొత్తవారే కాదు ఇప్పటికే రాజకీయాల్లో ఉన్నవారూ ఈ శిక్షణ అందుకోవచ్చు అంటారు హేమాక్షి. ఈ స్కూల్ నుంచి డెమోక్రసీ ఎక్స్‌ప్రెస్, షీ రిప్రజెంట్స్, ది గుడ్ పొలిటీషియన్ వంటి కోర్సులని అందిస్తున్నారు. ఇప్పటి వరకూ 200 మందికిపైగా శిక్షణ తీసుకున్నారు.



**అన్ని మతాలు.. అన్ని ప్రాంతాలూ...** దేశంలోని పదిహేను పార్టీలకు చెందిన వ్యక్తులు ఇక్కడ పాఠాలు నేర్చుకుంటున్నారు. వాళ్లంతా విభిన్న మతాలు, ప్రాంతాలకు చెందిన వాళ్లు, ఆనందీబెన్, కనిమొళి, మేధాపాట్కర్, ప్రవీణ్‌కుమార్ వంటివారు ఇక్కడ పాఠాలు చెప్పినవాళ్లలో ఉన్నారు. మా పూర్వ విద్యార్థుల్లో కొందరు స్థానిక ఎన్నికల్లో పాల్గొంటున్నారు. వాళ్లు ఓటు కోసం ఏదో ఇస్తామని మభ్యపెట్టరు. ప్రజల్లో ఆలోచనని రేకెత్తిస్తారు. క్షేత్రస్థాయిలో పనిచేసే మహిళా రైతులు, గ్రామీణ విద్యార్థులకు ప్రాధాన్యమిస్తున్నాం. వారంతా రేపటి ప్రజాస్వామ్య విలువల్ని బతికించాలన్నదే మా కల. మా పాఠాలు ఆన్‌లైన్, ఆఫ్‌లైన్‌ల్లోనూ సాగుతాయి అనే హేమాక్షి ఈ బడి నిర్వహణకు కావాల్సిన నిధులను క్రౌడ్‌ఫండింగ్ ద్వారా సేకరిస్తున్నారు. □

# అజరక్ కొత్త ట్రెండ్


అజరక్ ప్రింట్ .. ఫ్యాషన్ ర్యాంపుల నుంచి సెలెబ్రిటీ వార్డ్‌రోబ్స్ వరకూ ప్రస్తుతం అందరి స్టైల్ ఛార్ట్‌ల్లోనూ దీనిదే హంగామా! ఇది బ్లాక్ ప్రింట్లలో ఒక రకం. అరబిక్ భాష నుంచి పుట్టుకొచ్చిన అజరక్ అనే పదానికి బ్లూ లేదా ఇండిగో అని అర్థం. అందుకేనేమో మొదట్లో ఎక్కువగా ఈ రంగుతో చేసిన ప్రింట్లే కనిపించేవట. కానీ, ఇప్పుడేమో అని వర్ణాల్లోనూ ముద్రిస్తున్నారు. చేత్తో చెక్కిన వివిధ రకాల డిజైనర్ ఉడెన్ బ్లాకులను కలర్స్‌లో ముంచి వస్త్రాలపై అద్ది ఈ ప్రింట్‌ని రూపొందిస్తారు. ఈ అజరక్ ప్రింట్ సిల్క్, కాటన్ ఫ్యాబ్రిక్‌లు రెండింటి మీదా చక్కగా ఒదిగిపోతుంది. పురాతన చేతి కళల్లో ఒకటైన ఇది ఈ మధ్య కొత్త సొగసులద్దుకుని సందడి చేస్తోంది. ఈ ప్రింట్ ట్రెండింగ్‌లోకి వచ్చేసింది. కాలేజీ అమ్మాయిల కలెక్షన్లలోనూ ప్రత్యేక స్థానం సంపాదించుకుంటోంది. అందుకే, సింపుల్‌గా, స్టైల్‌గానూ కనిపించే ఈ ప్రింట్లను సంప్రదాయ వస్త్రాలకే ఎందుకు పరిమితం చేయాలనుకున్నారేమో చీరలతో పాటు కఫ్తాన్‌లూ, పలాజోల వంటి ఆధునిక ఫ్యూజన్ డ్రెస్సులకూ అద్దేస్తున్నారు డిజైనర్లు. దీన్ని సింగిల్ పీస్‌గానైనా లేదా వేరే వాటితో జత చేసినా.. కట్టుకున్న వారికి అందాన్నీ, హుందాతనాన్నీ తెచ్చి పెడుతుంది. వాటికోసం మనమూ చూసేద్దామా!







# ప్రయాణంలో సమస్యలా?



కొందరు ప్రయాణాలు చేయడం అంటేనే హడలెత్తిపోతుంటారు. దీనికి కారణం మోషన్ సిక్‌నెస్, బస్సు, కారు, రైలు ఇలా దేనిలో ప్రయాణిస్తున్నా వాంతులు, వికారం, తల తిప్పటం వంటి సమస్యలు ఇబ్బంది పెడుతుంటాయి. దీన్నుంచి బయట పడాలంటే ఈ చిట్కాలు చూసేయండి.

- **అల్లంతో :** ఇది వికారం, వాంతులు వంటి లక్షణాలు నుంచి ఉపశమనం కలిగిస్తుంది. జీర్ణక్రియను మెరుగుపరుస్తుంది. ప్రయాణాలు చేసేటప్పుడు అల్లం క్యాండీలను తీసుకొని నోట్లో వేసుకుని చప్పరిస్తూ ఉండండి. సమస్య తగ్గుతుంది.
- ఇందులో ఉండే ఆమ్లాలు జీర్ణక్రియను మెరుగు పరుస్తాయి. ప్రయాణం చేసేటప్పుడు పుదీనా ఆకుల వాసన చూడడం లేదా టీ తాగటం వంటివి చేయండి. ఇవి అజీర్తి, ఉబ్బరం వంటి సమస్యలకు చెక్ పెట్టి వికారాన్ని తగ్గిస్తాయి.

**యాలకులు :** వీటిలో అజీర్తి, ఉబ్బరం, వికారం వంటివాటి నుంచి ఉపశమనం ఇచ్చే లక్షణాలు ఉంటాయి. వీటిని వాసన చూడటం, నమలడం వల్ల ఉపశమనం కలుగుతుంది. అలానే త్రిఫలాలు అంటే ఉసిరి, తానికాయ, కరక్కాయలను చూర్ణంగా చేసి తీసుకున్నా లేదా చప్పరించినా చాలు. ఈ లక్షణాలు తగ్గుతాయి. అలానే ప్రయాణానికి ముందు కడుపు నిండా తినొద్దు. వేపుళ్లు, మసాలా, నూనె, పుల్లా పదార్థాల జోలికి అసలు వెళ్లొద్దు. వీటి ద్వారా ఇంకాస్త వికారం పుడుతుంది. దాంతోపాటు ఒంట్లో నీటి శాతం తగ్గకుండా చూసుకోవటమూ తప్పనిసరి. □

**చెలి చిట్కా**

బఠానీలను ఎనిమిది గంటల పాటు నానబెడితే రెండు రెట్లు విట మిన్లు పెరుగుతాయి. □

# పిల్లల్లో రుమాటిక్ ఫీవర్

**ఆరోగ్య భాగ్యం**



**డాక్టర్ కె.ఉమాదేవి**
**తిరుపతి**

ఇది దేహ రక్షణ వ్యవస్థకు సంక్రమించే అనారోగ్యాలలో అతి ముఖ్యమైనదీ. దీన్నే కీళ్లవాత జ్వరం, ఆటోఇమ్యూన్‌డిసీజ్ అని అంటారు. ఇది శరీరంలో కనెక్టివ్ కణజాలం వున్న కీళ్ళు, చర్మం, గుండె, రక్తనాళాలు, నర్వస్ సిస్టమ్, మరియు మెదడును ఎఫెక్ట్ చేసే కాంప్లెక్స్ డిసీజ్. దీన్ని 5వ శతాబ్దంలో హిపోక్రాటిస్ గుర్తించడమైనది.

ఇది 5-15 సంవత్సరాల పిల్లల్లో కన్పించే కీళ్ళవాత జ్వరం. ప్రతి సంవత్సరం 325,000 మంది పిల్లల్లో సంభవిస్తుంది. ప్రస్తుతం 33.4 మిలియన్ మందికి రుమాటిక్ గుండె జబ్బులున్నాయి. స్ట్రెప్టోకాకస్ గ్రూప్‌కి చెందిన బాక్టీరియల్ ఇన్ఫెక్షన్ (జిఎఎస్) వల్ల పిల్లల్లో స్ట్రెప్ థ్రోట్ (గొంతు నొప్పి), స్కార్లెట్ ఫీవర్, ఇంపైటెగో, సెల్యులైటిస్ వంటి చర్మవ్యాధులు వస్తాయి. దీన్నే స్ట్రెప్ బాక్టీరియా అంటారు. గొంతులో చర్మంలో వచ్చే స్ట్రెప్టోకాకస్ బాక్టీరియా ఇన్ఫెక్షన్‌కు సరిగా చికిత్స చేయకపోవడం వల్ల, అసలు చికిత్స చేయించుకోకపోవడం వల్ల పిల్లలకి దాపురించే ఉపనరదవ వ్యాధే రుమాటిక్ ఫీవర్. ఇది 1% బాక్టీరియల్ ఇన్ఫెక్షన్ వల్ల వచ్చే కాంప్లికేషన్. ఇది స్ట్రెప్ బాక్టీరియా ఆటో ఇమ్యూన్ రియాక్షన్ ఇది ఒక వ్యక్తి యొక్క రోగ నిరోధక ప్రతిస్పందన కారణంగా ఉంటుంది. ఇది పెద్దవారిలోరాదు. ఇది అంటూవ్యాధి కాదు.కాని స్కార్లెట్ ఫీవర్ గొంతునొప్పి అంటు వ్యాధులు ఇవి దగ్గడం, తుమ్మడం వల్ల, శ్వాస ద్వారా, రోగికి సన్నిహితంగా ఉన్నప్పుడు వస్తుంది.

**వ్యాధి లక్షణాలు :** ఇన్ఫెక్షన్ సోకిన 1-5 వారాల తర్వాత వ్యాధిలక్షణాలు కన్పిస్తాయి. 100-163 ఎఫ్ వరకు ఉన్నట్టుండి జ్వరం వస్తుంది. మోకాళ్ళు, మడమలు, మోచేయి, మణికట్టు వంటి పెద్ద కీళ్ళు ఎర్రగా వాచి, ముట్టుకున్న నొప్పిగా, వెచ్చగా ఉంటాయి. ఏ పాటి తాకిడి కూడా భరించలేరు. ఒక కీలు వాచి, దాని వాపు తగ్గిపోయి రెండవ కీలులో బాధ మొదలవుతుంది. దీన్నే ఫ్లిట్టింగ్ ఆర్థ్రయిటిస్ అంటారు. దద్దుర్లు, నిస్సత్తువ, అలసట, ముక్కు నుండి రక్తం కావడం, మోకాలు, మోచేతులు, వెన్నముక ప్రాంతంలోని చర్మం క్రింద చిన్న చిన్న నొప్పి లేనట్టి బుడిపెలుంటాయి. తలనొప్పి, ఎర్రగా ఉబ్బినట్లుండే టాన్సిల్స్ వాపు ఉంటుంది. అషిలిపై ఎర్రటి రాష్ ఉంటుంది. మెడలోని లింఫ్ గ్రంధుల వాపు, వికారం, కడుపునొప్పి, వాంతులు, ఆకలి లేక పోవడం, బరువు తగ్గడం, కాళ్ళు, ముఖంలో అసంకల్పిత కదలికలు, జర్క్స్ ఉంటాయి. దీన్నే స్వీడన్‌హోమ్



కొరియా అని అంటారు. కొంత మందిలో ఉన్నట్టుండి నవ్వడం, ఏడ్వడం వంటి బిహేవియర్ ప్రాబమ్స్ ఉంటాయి. ఈ లక్షణాలు ఎకునకవగా అక్యూట్ రూమాటిక్ ఫీవర్‌లో ఉంటాయి. ఛాతీలో నొప్పి, పడుకున్న శ్వాస తీసుకోలేకపోవడం, అబ్‌నార్మల్ హార్ట్ బీట్స్, అబ్‌నార్మల్ రిథమ్స్, గుండె దడ, మర్‌మర్స్, గుండె కవాటలోపాలుంటాయి. రుమాటిక్ గుండె జబ్బులు. రుమాటిక్ ఫీవర్ ఒకసారి కాని , కంటిన్యూగాక 5-10 సంవత్సరాలు వచ్చినపుడు గుండె, రక్తనాళాలు దెబ్బతినడం 25-40 సంవత్సరాలునన పెద్ద వారిలో కన్పించడం వల్ల దీన్ని రూమాటిక్ హార్ట్ డిసీజ్ అని అంటారు. □

# మెడను మెరిపిద్దాం !

వాతావరణ కాలుష్యం, సరైన శ్రద్ధ చూపించకపోవడం, దీర్ఘకాలిక అనారోగ్యాలతో మెడ చుట్టూ నల్లగా మారుతుంది. దీనికి ఈ ఇంటి చిట్కాలు కొంతవరకూ పరిష్కారం చూపిస్తాయి.

మెడ చుట్టూ ఉండే చర్మాన్ని మెరిపించేందుకు బేకింగ్ సోడా వాడొచ్చు. ఇది స్కిన్ క్లెన్సర్‌గా పనిచేస్తుంది. ఇందుకోసం మూడు చెంచాల బేకింగ్ సోడాలో కొన్ని నీళ్లు కలిపి పేస్ట్‌లా చేయాలి. ఈ మిశ్రమాన్ని మెడకు రాసి 20 నిమిషాలు ఆరనిచ్చి కడిగేస్తే సరి. ఇలా వారానికి రెండు మూడు సార్లైనా చేస్తే క్రమంగా సమస్య అదుపులోకి వస్తుంది.

- చర్మంలో పిహెచ్ స్థాయిలు తక్కువగా ఉన్నా ఇలా నల్లగా మారుతుంది. ఇలాంటప్పుడు రెండు చెంచాల ఆపిల్ సిడార్ వెనిగర్‌కు కొన్ని నీళ్లు కలిపి మెడ చుట్టూ రాసుకోవాలి. ఆపై అరగంట ఆరనిచ్చి చల్లటి నీళ్లతో కడిగేయాలి. ఇది చర్మంపైనున్న మృతకణాలను, నలుపు ఛాయానూ దూరం చేసి సహజ కాంతిని తెచ్చిపెడుతుంది.
- పావుకప్పు బంగాళదుంప రసాన్ని సమస్య ఉన్న చోట రాసి ఆరనివ్వాలి. ఓ ఇరవై నిమిషాలు ఆగి గోరువెచ్చని నీళ్లతో కడిగేయాలి. ఈ దుంపలో బ్లీచింగ్ లక్షణాలు ఎక్కువగా ఉంటాయి. దీంతో అక్కడి నలుపు క్రమంగా పోతుంది. □

# అలవేలుమంగ

కోరిన వెంటనే మరాలిచ్చే పద్మావతీ దేవిని ఏమని పొగడుదుమే ఇక నిను ఆమని 'సొబగులలఅలమేల్మంగ' అంటారు. అన్నమయ్య. అంతేకాక పరమాత్ముడైన అహరిపట్టపురాణివి నీవు అంటూ, భక్తులు వేడిన వెంటనే వచ్చేసే, వెన్నెల బొమ్మగా అమ్మవారిని వర్ణిస్తారు. మరో ఆసక్తికర అంశం ఏమొటంటే ఏడుకొండలవాడు కొండ దిగి, దేవేరి చెంతకు చేరినపుడు తమ మొరలేవీ ఆ వెంకటేశుడు సరిగా వినడం లేదని, మేముకరుణపొందడానికి కలవారి మికామా! మరికరుణామయుడని ఆయనకి ఆ బిరుదుఎందుకని సూటిగా, అడిగే అలిమేలు మంగమ్మ భక్తులు. ఆమెకు వెంకన్నబాబుపై ఫిర్యాదులు కూడా చేస్తూ ఉండటం, మనం చూస్తూ ఉంటాము. దయామయి అయిన ఆదేవి, పుణ్యపుష్కరిణి కలిగి ఉండి, కన్నుపండువుగా కనపడుతూ, నిత్యకుంకుమ పూజలు, కల్యాణోత్సవాలతో తన వద్దకు వచ్చేవారికి శుభ ఫలాలు, ఆశీర్వాదాలు ఇచ్చే, పద్మావతీదేవి అందరికీ ఆరాధ్యదేవత. బ్రహ్మాండనాయకుడి బ్రహోత్సవాలు తిరుమలలో, శ్రీ వేంకటేశ్వరుడికి జరుపబడే విధానం మాదిరిగా, పవిత్రకార్తీక బ్రహోత్సఆలు, అలివేలుమంగా పురవాసినిఐన పద్మావతీదేవికి, కూడా వైభవంగా నిర్వహింపడం, నవరాత్రి పూజలు జరగడం ఆటపాటలు, కోలాటాల, సందడితో, భక్తజన సందోహంతో, ఆలయప్రాంగణం విద్యుద్దీపకాంతులతో, విరాజల్లుతూ, శోభాయమానంగా వెన్నెలలు వెదజల్లుతుంది. ఎన్నోమహిమలు కలిగిన మహాలక్ష్మి మహిలో అవతరించిన మహాశక్తి మూర్తి. కోటివరాలిచ్చే కొంగుబంగారం అంటే అలవేలుమంగమ్మ. సాక్షాత్తు కలియుగ దైవం అయిన వెంకటేశ్వరుని అర్థాంగి.

ఆధ్యాత్మికం

**- యం.వి.రమణకుమారి.**

# ఔషధాల వేప వాడేద్దామా !

అందరికీఅందుబాటులో ఉండే వేపకు ఔషద గుణాలెన్నో ఉన్నాయన్న సంగతి మనందరికీ తెలిసిందే. మరి ఆ ప్రయోజనాలు మనకూ అందాలంటే.. దాన్ని ఎలా వాడాలో తెలియాలి.



- వేప సహజ కీటక, క్రిమి నివారిణి నల్లులు, చెదపురుగులు వంటి మంచానికి పడితే కాస్తంత వేపనూనెను దూదితో అద్ది మూలల్లో రాస్తే పోతాయి. అలానే వంటింట్లోనే వచ్చే బొద్దింకలను అడ్డుకునే శక్తి వేపకుంది. నాలుగైదు వెల్లుల్లి రెబ్బలకు ఈ నూనె చేర్చి మెత్తగా చేయండి. ఇప్పుడీ ముద్దను సింకు రంధ్రాలు, గ్యాస్, భోజనాలు బల్లలు చెక్క, కిగితం సామగ్రి ఉన్న చోట పెడితే సరి. వాటి బెడద తప్పుతుంది.
- . కొందరిని దోమలెక్కువగా కుడుతుంటాయి. ఇలాంటివారు ధరుఇంచే దుస్తుల అంచులకు కాస్త వేపనూనె రాసుకుంటే.. అవి మీ దరికి చేరకుండా ఉంటాయి. లేదంటే కప్పు కొబ్బరినూనెలో రెండు చుక్కలు కలిపి ఒంటికి రాసుకుంటే పన్నెండు గంటల పాటు మీ దరిదాపులకూ రావు.
- మొక్కలకు చీడపీడలు పడితే.. లీటరు నీటిలో చెంచా వేపనూనె కలిపి పిచికారీ చేయాలి. ఇలా కనీసం పదిహేను రోజులకోసారైనా చేస్తుంటే సమస్య దూరమవుతుంది.
- వేపాకులను పొడి చేసి ఓ వస్త్రంలో మూటకట్టి దుస్తుల బీరువాలో ఉంచితే సిల్వర్‌ఫిష్, చెదపురుగులు చేరవు.
- . కొబ్బరినూనెలో చెంచా వేపనూనె కలిపిన మిశ్రమంలో మెతనతని వస్త్రాన్ని ముంచి.. చెక్క ఫర్నిచర్‌కు రాయండి. ఇలా చేస్తే తేమ వల్ల అవి పాడవకుండా రక్షణ లభిస్తుంది. సహజమెరుపూ వస్తుంది.
- . పిల్లలకు పేలు పట్టినా, పెద్దలకు పాదాలు ఒరుసుకునానే పావు కప్పు కొబ్బరినూనెలో రెండు చుక్కల వేప నూనె కలిపి రాస్తే సరి. ఈ ఇబ్బందులు త్వరగా తగ్గుముఖం పడతాయి. □

# క్యారెట్ ఉప్మా



**కావల్సినవి :**

బొంబాయి రవ్వ - ఒక కప్పు, టొమాటో ముక్కలు - పావు కప్పు, క్యారట్ తరుగు-పావు కప్పు, ఉల్లిపా తరుగు-అరకప్పు, బఠాణీ-అరకప్పు (నానబెట్టుకోవాలి), పచ్చిమిర్చి-1, అల్లం తరుగు-కొద్దిగా, కరివేపాకు-ఒకరెబ్బ, కొత్తిమీర తరుగు -కొద్దిగా, జీడి పప్పు-గుప్పెడు (నేతిలో వేయించాలి), ఆవాలు, శనగపప్పు, మినపప్పు, జీలకర్ర-1 టీ స్పూన్ చొప్పున, పసుపు-అర టీస్పూన్, ఉప్పు-తగినంత, నూనె-2 టేబుల్ స్పూన్లు, నెయ్యి-సరిపడా, నీళ్లు-3 కప్పులు.

**తయారీ విధానమిలా:** ముందుగా చిన్న సెగ మీద.. రవ్వను నేతిలో దోరగా వేయించి తీసి పక్కన పెట్టుకోవాలి. అనంతరం అదే కళాయిలో టేబుల్ స్పూన్ల నూనె వేసుకుని.. తాలింపు సామాన్లు వేసుకుని ఆ వెనుకే ఉల్లిపాయ ముక్కలూ వేసి వేయించుకోవాలి. అనంతరం టొమాటో ముక్కలు, కార్యట్ తరుగు, ఆ తర్వాత బఠాణీలు వేసి మగ్గనివ్వాలి. కరివేపాకు వేసుకుని వేగిన తర్వాత పసుపు వేసుకుని మరోసారి గరిటెతో తిప్పాలి. క్యారట్ ముక్క 80 శాతం ఉడికిన తర్వాత నీళ్లు పోసుకుని.. ఎసరు మరగనివ్వాలి. అనంతరం రవ్వ వేసుకుంటూ ఉండలు కాకుండా గరిటెతో తిప్పుతూ ఉండాలి. దగ్గరపడే సమయంలో కొత్తిమీర తురుము, జీడిపప్పు, మిగిలిన నెయ్యి వేసుకుని బాగా కలిపి.. స్టవ్ ఆఫ్ చేసుకోవాలి. □

# 238 పరుగులు వెనకబడిన ఇంగ్లండ్

## మూడో టెస్టు రెండోరోజు మెత్తబడిన భారత్




**రాజ్‌కోట్:** భారత్ ఇంగ్లండ్ జట్లమధ్య జరుగుతున్న మూడో టెస్టులో అశ్విన్‌చేసిన పని భారత్‌కు ఐదు పరుగులు పెనాల్టీ విధించేందుకు దోహంచేసింది. ఫీల్డ్ అంపైర్ తన నిర్ణయం ప్రకటించడంతో ఇంగ్లండ్ జట్టు మూడో టెస్టు తొలి ఇన్నింగ్స్‌ను 5/0తో ప్రారంభించింది. మూడో టెస్టులో ఇంగ్లండ్ దూకుడు పెంచింది. రెండోరోజు ఆటముగిసేసరికి పర్యాటక జట్టు తమ తొలి ఇన్నింగ్స్‌లో రెండు వికెట్ల నష్టానికి 207 పరుగులుచేసింది. క్రీజులో బెన్‌డకెట్ 133.జోరూట్ తొమ్మిది పరుగులతో ఉన్నారు. ఇంగ్లండ్ బ్యాటర్లు ఓలీపోప్ 39, జాక్‌క్రాలే 15 పరుగులుచేసారు. భారత బౌలర్లలో సిరాజ్, అశ్విన్ చెరోవికెట్‌తీసారు. క్రాలేను ఔట్‌చేసిన అశ్విన్ టెస్టుల్లో 500వ వికెట్ తీసిన తొమ్మిదో బౌలర్‌గా అవతరించాడు. అంతకుముందు భారత్ తొలి ఇన్నింగ్స్‌లో 445 పరుగులకు ఆలౌట్ అయింది. దీనితో ఇంగ్లండ్ 238 పరుగులు మాత్రమే వెనకబడింది. భారత్‌కు పెనాల్టీ ఐదు పరుగులు పడటంతో ఇంగ్లండ్‌ఇన్నింగ్స్‌ను 5/0తోప్రారంభించింది. తొలి మూడు ఓవర్లలోనే ఆచితూచి ఆడిన ఇంగ్లండ్ ఓపెనర్లు దూకుడు పెంచారు. బెన్‌డకెట్ అయితే విరుచుకుపడ్డాడు. బజ్‌బాల్‌క్రికెట్‌ను మరోసారిచూపించాడు. కేవలం 39 బంతుల్లోనే అర్ధశతకం, 88 బంతుల్లోనే సెంచరీలు చేసాడు.

మరోవైపు తన సహజ ఆటతీరుకు విరుద్ధంగ ఆజాక్‌క్రాలే నెమ్మదిగా ఆడాడు. తొలి వికెట్‌కు వీరిద్దరూ 89 పరుగులుజోడించారు. క్రాలే ఔట్ అయినప్పటికీ ఓలీపోప్‌తో కలిసి రెండో వికెట్‌కు డకెట్ 93 పరుగుల భాగస్వామ్యం నిర్మించాడు. పోప్‌ను సిరాజ్ ఎల్బీగా వికెట్లముందు దొరకబుచ్చు కున్నాడు. బుమ్రా కుల్దీప్‌యాదవ్, జడేజా పెద్దగానప్రభావంచూపించలేకపోయారు. మూడో రోజు తొలిసెషన్‌లో త్వరగా వికెట్లను తీయగలిగి తేనే మ్యాచ్‌పై భారత్ ఆధిపత్యం దక్కించు కునేందుకు అవకాశం ఉంది.

కాగా టెస్టుల్లో 500 వికెట్లు తీసిన బౌలర్ల జాబితాలోకి అశ్విన్‌చేరాడు. అంతర్జాతీయంగా తొమ్మిదో బౌలర్‌కాగా భారత్‌తరఫున రెండో ఆటగాడు. ఓవరాల్‌గా ముత్తయ్య మురళీధరన్ 800 వికెట్లతో అగ్రస్థానంలో ఉన్నాడు. ముత్తయ్య 87 టెస్టుల్లో ఈఫీట్‌సాధించగా అశ్విన్ 98 మ్యాచ్‌ల్లో సాధించాడు. టెస్టుల్లో అతి తక్కువ బంతుల్లోనే 500 వికెట్లు తీసిన రెండో బౌలర్ అశ్వినే. ఆతడు 25,714 బంతులు తీసుకోగా ఆసీస్ మాజీ పేసర్ మెక్‌గ్రాత్ 25,528 బంతుల్లోనే తీసాడు.

ఓవర్‌నైట్ 326/5 స్కోరుతో రెండో రోజు ఆటప్రారంభించిన టీమిండియాకు ఆదిలోనేషాక్ తగిలింది. రవీంద్రజడేజా 112 పరుగులతో పెవిలియన్‌కు చేరాడు.

జోరూట్ బౌలింగ్‌లో ఆతడికే క్యాచ్ రావడంతో జడేజా ఇన్నింగ్స్‌కు తెరపడింది. కుల్‌దీప్‌ను ఆండర్సన్ ఔట్‌చేసాడు. తొలి సెషన్‌లోనే భారత్ ఆలౌట్ కాకుండా రవిచంద్రన్ అశ్విన్ 37, ధ్రువ్‌జురేల్ 46పరుగుదలతో జోడీ ఇంగ్లండ్ బౌలర్లను అడ్డుకుంది.

ఎనిమిదో వికెట్‌కు వీరు 77 పరుగులు జోడించారు. స్వల్ప వ్యవధిలోనే ఇద్దరూ ఔట్ కావడంతో భారత్ ఇబ్బందుల్లో పడింది. చివరిలో బుమ్రా 26 పరుగులుచేసారు. దూకుడుగా ఆడేయడంతో భారత్ 445 పరుగులకు చేరింది. రోహిత్ 131, సర్ఫరాజ్‌ఖాన్ 62 పరుగులతో రాణించారు.



## దక్షిణాఫ్రికాతో టెస్టులో ఆసీస్ మహిళాక్రికెట్ జట్టు రికార్డ్!

**పెర్త్:** స్వదేశంలో దక్షిణాఫ్రికాతో ఏకైక టెస్టు ఆడుతున్న ఆస్ట్రేలియా మహిళాక్రికెట్‌జట్టు రికార్డుల దుమ్ము దులిపింది. పెర్త్ వేదికగా జరిగే ఈ మ్యాచ్‌లో ఆసీస్ తొలి ఇన్నింగ్స్‌లో తొమ్మిది వికెట్లు కోల్పోయి 575 పరుగులకు డిక్లేర్‌చేసింది. మహిళల క్రికెట్‌లో ఇదే అత్యధికస్కోరు. అంతేకాకుండా ఈమ్యాచ్‌లో ఆజట్టు మిడిలార్డర్ బ్యాటర్ పేస్ ఆల్‌రౌండర్ అయిన అన్నాబెల్ సదర్లండ్ టెస్టుల్లో అత్యంత వేగంగా డబుల్ సెంచరీ సాధించింది. 22 ఏళ్ల అన్నాబెల్ 248 బంతుల్లోనే ఈఘనత అందుకుని పలు రికార్డులుబ్రేక్‌చేసింది. తొలుత సౌతాఫ్రికాను తొలి ఇన్నింగ్స్‌లో 76 పరుగులకే ఆలౌట్‌చేసింది. సఫారీజట్టుకు ఇదే తొలిటెస్టు కావడం విశేషం. తర్వాత బ్యాటింగ్‌కు వచ్చిన ఆసీస్ 12 పరుగులకే మూడు కీలకవికెట్లు కోల్పోయినా బెత్‌మూనీ 78, కెప్టెన్ ఆలీస్సా హీలీ 99లతో పాటు అన్నాబెల్ 210, ఆష్లే గార్డ్‌నర్ 65పరుగులతో రాణించడంతో భారీ స్కోరు సాధించింది. తొమ్మిది వికెట్లనష్టానికి 575 పరుగులుచేసింది. మహిళల క్రికెట్‌లో అంతకుముందున్న 569 పరుగుల రికార్డునుబ్రేక్‌చేసింది. ఆసీస్ టెస్టుల్లో ఈమ్యాచ్‌కంటే ముందు భారత్‌పై 1984లో 525 పరుగులుచేసింది. ఆసీస్ తొలతి ఇన్నింగ్స్‌లో 499 పరుగుల భారీ ఆధిక్యం రాబట్టింది. మహిళల క్రికెట్‌లో మొదటి ఇన్నింగ్స్‌లో ఇదే భారీ లీడ్. రెండో ఇన్నింగ్స్‌లో సఫారీలు మరోసారి తడబడుతున్నారు. రెండోరోజు ఆటముగిసే సమయానికి సఫారీలు 28 ఓవర్ల ఆటను ఆడి మూడు వికెట్లు కోల్పోయి 67 పరుగులేచేసారు. రెండో ఇన్నింగ్స్‌లో ఆజట్టు ఇంకా 432 పరుగులు వెనకబడి ఉంది.

## 500 వికెట్లు తీసిన అశ్విన్!



**రాజ్‌కోట్:** టెస్టు క్రికెట్‌లో 500 వికెట్లమైలురాయిని అందుకున్న టీమిండియా వెటరన్ స్పిన్నర్ ఈ ఘనతను తన తండ్రికి అంకితమిస్తున్నట్లు తెలిపాడు. ఐదు టెస్టుల సిరీస్‌లోభాగంగా ఇంగ్లండ్‌తో రాజ్‌కోట్ వేదికగా జరుగుతున్న మూడో టెస్ట్‌లో జాక్‌క్రాలీని ఔట్‌చేయడం ద్వారా అశ్విన్ ఈఫీట్‌సాధించాడు. అత్యంత వేగంగా 500 వికెట్లమైలురాయి అందుకున్న తొలి భారతీయుడిగాను, రెండో స్పిన్నర్‌గా అశ్విన్ చరిత్రకెక్కాడు.

అశ్విన్ 98 టెస్టుల్లో ఈఫీట్‌సాధిస్తే కుంబ్లే 105 టెస్టుల్లో ఈమైలురాయిని సాధించాడు. ఓవరాల్‌గా 500 వికెట్లు తీసిన రెండో బౌలర్‌గా అశ్విన్ రికార్డు నెలకొల్పాడు. టాప్‌లో శ్రీలంక స్పిన్ దిగ్గజం మురళీధరన్ ఉన్నాడు. ఆతడు 87 టెస్టులో ఈఘనత సాధించాడు. జాబితాలో మురళీధరన్ 87, అశ్విన్ 98, అనిల్‌కుంబ్లే 105, షేన్‌వార్న్ 108, మెక్‌గ్రాత్ 110 వరుసగా ఉన్నారు. బంతుల పరంగా వేగంగా 500 వికెట్లుసాధించిన రికార్డులోభారత తరఫున అగ్రస్థానంలో ప్రపంచ వ్యాప్తంగా రెండవ స్థానంలో నిలిచాడు. కాగా ఈ ఘనతను తన తండ్రికే అంకితంచేస్తున్నానని, తానిలా ఆడానంటే అందుకు కారణం తన తండ్రిప్రోత్సాహమేనన్నాడు.

## సర్ఫరాజ్ తండ్రి భావోద్వేగం



**రాజ్‌కోట్:** సుదీర్ఘ నిరీక్షణ తర్వాత జట్టులోస్థానం సాధించిన భారత యువ బ్యాటర్ సర్ఫరాజ్‌ఖాన్ అరంగేట్రం తోనే క్రీడారంగంలో చర్చనీయాంశంగా మారాడు. ఇంగ్లండ్‌తో మూడో టెస్టు సందర్భంగా అంతర్జాతీయ క్రికెట్‌లోకి ప్రవేవించిన ఈముంబయి ఆటగాడు అర్ధశతకంతో ఆగమనాన్ని ఘనంగా చాటిచెప్పాడు. 48 బంతుల్లోనే 50 పరుగుల మార్కు అందుకున్న సర్ఫరాజ్‌ఖాన్ దురదృష్ట వశాత్తూ రనౌట్ అయ్యాడు. సెంచరీకి ఒకపరుగు దూరంగా ఉన్న సమయంలో అల్‌రౌండర్ జడేజా పిలుపుమేరకు క్రీజును వీడి మూల్యం చెల్లించుకున్నాడు. దీనితో 62 పరుగులవద్ద సర్ఫరాజ్‌ఖాన్ ఇన్నింగ్స్‌ముగిసింది. అరంగేట్రంలో సర్ఫరాజ్‌కంటే ఆతడి తండ్రి నౌషాద్‌ఖాన్ అభిమానులను ఆకర్షించాడు. తానే కోచ్‌గా మెంటార్‌గా మారిన నౌషద్ పెద్దకొడుకు సర్ఫరాజ్‌ను చూసి పొంగిపోయాడు. అనిల్‌కుంబ్లేనుంచి టెస్టుక్యాప్ అందుకోగానే కన్నీటి పర్యంతమయ్యాడు. క్యాప్‌ను ముద్దాడుతూ తీవ్రభావోద్వేగానికి లోనయ్యాడు. ఈక్రమంలో టీమిండియా కెప్టెన్ రోహిత్‌శర్మ నౌషద్ పట్ల అనుసరించిన తీరు ఫ్యాన్స్ మనసు దోచుకుంది. సర్ఫరాజ్ కోసం మీరెన్ని త్యాగాలుచేసారో, ఎంత కఠిన శ్రమపడ్డారో అందరికీ తెలుసు. మీ ఇద్దరికీ శుభాకాంక్షలు అని రోహిత్ నౌషద్‌ను అభినందించాడు. దీనిపై స్పందించిననౌషద్ దయచేసి మా అబ్బాయిని జాగ్రత్తగాచూసుకోండి సార్ అని అభ్యర్థించాడు. తప్పకుండా మీరేమీ బాధపడకండి అని రోహిత్ హుందాగా భరోసా ఇచ్చాడు. నౌషద్‌ఖాన్‌ను ఆప్యాయంగా హత్తుకున్నాడు. ఇపుడు ఈ ఫోటోలు నెట్టింట వైరల్ అయ్యాయి.

## నౌషద్‌కు మహీంద్రా థార్ బహుమతి!



**రాజ్‌కోట్:** ఇంగ్లండ్‌తో ఆడుతున్న ఐదు టెస్టుల సిరీస్‌లో సర్ఫరాజ్‌ఖాన్ సాధించిన రికార్డుకు పారిశ్రామికవేత్త ఆనంద్ మహీంద్ర కూడా ఫిదా అయ్యారు. తొలి టెస్టులోనే 62 పరుగులుచేసి రాణించాడు. 2013లో ఫస్ట్‌క్లాస్ క్రికెట్‌లోకి ఎంట్రీ ఇచ్చిన సర్ఫరాజ్ పదేళ్ల తర్వాత టీమిండియాలో చోటుదక్కింది. సర్ఫరాజ్ అర్ధసెంచరీతో అందరినీ ఆకట్టుకున్నాడు. ఇదే క్రమంలో పారిశ్రామికవేత్త మహీంద్ర సర్ఫరాజ్ తండ్రికి థార్ వాహనాన్ని బహుమతి ఇవ్వనున్నట్లుప్రకటించారు. ఈమేరకు ఎక్స్‌పోస్టులో సర్ఫరాజ్‌ను మహీంద్ర ప్రశంసిస్తూనే తన సందేశాన్ని చెప్పారు. ధైర్యం కోల్పోవద్దు. శ్రమ, ధైర్యం, సహనం పిల్లల్లోస్ఫూర్తినింపేందుకు తండ్రికి అంతకంటే మంచి గుణం ఏముంటుంది. స్ఫూర్తిదాయక తండ్రిగా నౌషాద్ థార్ కానుకగా స్వీకరిస్తే అదే నాకు గౌరవం ఆనందం అని మహీంద్ర ట్వీట్‌చేసారు.

# వాణిజ్యం

## భారత్ ఆర్థికవృద్ధి 6%

### గోల్డ్‌మాన్‌శాక్స్ అంచనా

**న్యూఢిల్లీ, ఫిబ్రవరి 16:** భారత్ ఆర్థికవృద్ధి ఈ దశాబ్దంలో ఆరుశాతానికిపైగా పెరుగుతుందని చైనా నుంచి ఈ దక్షిణాసియా దేశంలోకి మరిన్ని పెట్టుబడులు అందే అవకాశం ఉందని గోల్డ్‌మాన్‌శాక్స్ భారత్‌గ్రూప్ ఆర్థికవేత్త ప్రకటించారు. దీర్ఘకాలిక వృద్ధిపరంగా చూస్తే 6.5శాతం వరకూ కూడా పెరురగుతుంది. ఆర్థికవేత్త శంతను సేన్‌గుప్తా అన్నారు. వచ్చే ఆర్థిక సంవత్సరంలో 6.3శాతంగా ఉంటుందని, అదే భారతీయ రిజర్వుబ్యాంకు ఏడుశాతం వృద్ధిని సాధిస్తుందని అంచనా వేసిన సంగతి తెలిసిందే. ప్రభుత్వ ఆధారిత వ్యయం పెరగడం, మౌలికవనరులపై ఎక్కువ వ్యయం చేయడం, దేశీయంగా ఆరోగ్యకరమైన డిమాండ్ ఉండటంతో పెట్టుబడులు మరింతగా వస్తాయని శంతను సేన్ గుప్తా అంచనా వేసారు. ఎలాంటి అధిక ద్రవ్యోల్బణం వివరాలు లేకుండానే భారత సెంట్రల్‌బ్యాంకు గవర్నర్ గతనెలలో భారత ఆర్థిక వృద్ధిరేటును ఏడుశాతంగా ప్రకటించారు. అయితే ప్రైవేటురంగంలోని భారత్‌కు మరింతగా పెట్టుబడులు వస్తాయని ఎన్నికల అనంతరం మరింతగా పెరుగుతుందని ఈ రేటింగ్ సంస్థ అంచనావేసింది. గడచిన 20ఏళ్లలో లేనివిధంగా వాణిజ్యసంస్థల ఆస్థి అప్పుల పట్టీలు క్లీన్




చేసుకుంటున్నాయని అన్నారు. దీనికితోడు ఆర్బీఐ ఫెడ్‌రిజర్వు వడ్డీరేట్ల ప్రకటనపైనా దృష్టిసారించింది. ద్రవ్యపరపతి విధానాల్లో సమీక్షలు, మార్పులు ఉంటాయని అంచనాలున్నాయి. ఈ ఆర్థిక సంవత్సరం రెండో భాగంలోనే రెండుసార్లు వడ్డీరేట్ల కోతలు ఉండవచ్చని అంచనావేసింది. అంచనాలకంటే తక్కువగా క్షీణించే విధంగా ఉంటే ఆర్బీఐ మరో రేట్‌కట్ ఉంటుందని గోల్డ్‌మాన్‌శాక్స్ అంచనా వేసింది.

## చమురు వినియోగంపై ఈవీల ఎఫెక్ట్!

**ముంబై, ఫిబ్రవరి 16:** భారత దేశానికి ఎంతోకాలంగా ముడి చమురు సరఫరా చేస్తున్న సౌదీ అరామ్కో దేశంలో మరింత పెట్టుబడి పెట్టేందుకు ఆసక్తి చూపుతోంది. రిలయన్స్ ఇండస్ట్రీస్ ఆయిల్ టు కెమికల్స్ వ్యాపారంలో 20శాతం వాటా కోసం 15బిలియన్ డాలర్ల బిట్ వేసి విఫలమైన విషయం విదితమే. తాజాగా




పెట్రోకెమికల్స్ బిజినెస్‌లో ఆసక్తి కనబరుస్తున్నట్లు చెబుతోంది. విద్యుత్ వాహనాలు పెరుగుతున్నా ప్రపంచంలో చమురు వినియోగం తగ్గదని చెబుతుంది. దాంతో ఇండియాలో మరింత వ్యాపారానికి ఆస్కారం ఉన్నట్లు సౌదీ అరామ్కోలో స్ట్రాటజీ అండ్ మార్కెట్ అనాలిసిస్ సీనియర్ వైస్ ప్రెసిడెంట్ ఫహద్ అల్ ధుబైబ్ తెలిపారు. భారతదేశంలో జనాభా పెరుగుదలతోపాటు పారిశ్రామికీకరణ ప్రణాళికలు అధికమవుతున్నాయని ధుబైబ్ అన్నారు. 'గత రెండు దశాబ్దాలుగా భారత్ ఎంతో అభివృద్ధి చెందింది. 2050 వరకు దాదాపు 100 కోట్ల మంది ప్రజలు అధికంగా ఇంధనాన్ని వినియోగించనున్నారు. చమురుతో పాటు రానున్న రోజుల్లో పెట్రోకెమికల్స్‌లోనూ గణనీయమైన వృద్ధికి అవకాశం ఉంది. భారత్‌లో హైడ్రో కార్బన్లు, అవసరమైన రసాయనాలు, పదార్థాలను శుద్ధి చేయడంలో పెట్టుబడులు పెట్టేందుకు అరామ్కో పరిశీలిస్తుంది. భారతదేశానికి అరామ్కో ప్రధాన ఎల్పిజి సరఫరాదారుగా ఉంది' అని చెప్పారు. 'ఇప్పటికీ చాలా మంది బయోమాస్ లేదా కలపను వినియోగించి వంట చేస్తున్నారు. ప్రపంచ ఆరోగ్య సంస్థ (డబ్ల్యూహెచ్ఒ) డేటా ప్రకారం యేటా ఇంట్లో పొగ వల్ల ఏర్పడే కాలుష్యం కారణంగా దాదాపు 4 మిలియన్ల మంది మరణిస్తున్నారు. ఇవి తగ్గాలంటే ప్రతి ఇంట్లో ఎల్పిజి వినియోగించాలి. ప్రపంచవ్యాప్తంగా ఉన్న వినియోగదారులకు మెరుగైన సేవలందిస్తూ రెన్యువెబుల్ ఎనర్జీకి అయ్యే ఖర్చులను తగ్గించేందుకు కృషి చేయాలని అరామ్కోయోచిస్తోంది' అని ధుబైబ్ తెలిపారు.

## నైకీలో 2% ఉద్యోగులు ఇంటికి

**వాషింగ్టన్, ఫిబ్రవరి 16:** ప్రముఖ స్పోర్ట్స్‌వేర్ తయారీ సంస్థ నైకీ ఉద్యోగుల తొలగింపునకు సిద్ధమైంది. ప్రపంచవ్యాప్తంగా తమ కంపెనీలో పనిచేస్తున్న వారిలో రెండు శాతం సిబ్బందిని తీసివేయనున్నట్లు ప్రకటించింది. సంస్థలో 83,700 మంది పనిచేస్తున్నట్లు తెలిసింది. వ్యయ నియంత్రణలో భాగంగా ఉద్యోగుల తొలగింపు తప్పట్లేదని నైకీ తెలిపింది. భవిష్యత్ విక్రయాల అంచనాలు నిరాశాజనకంగా ఉన్న నేపథ్యంలో కార్యకలాపాలను క్రమబద్ధీకరించాల్సిన ఆవశ్యకత ఏర్పడిందని పేర్కొంది. వృద్ధి అవకాశాలను మెరుగుపర్చడానికి కఠిన నిర్ణయాలు తప్పడం లేదని చెప్పింది. దాదాపు రెండు బిలియన్ డాలర్లఖర్చులను ఆదా చేయాలనుకుంటున్నట్లు కంపెనీ డిసెంబర్‌లోనే ప్రకటించడం విశేషం. అప్పటి నుంచి దాని షేర్లు బలహీనంగా ట్రేడవుతున్నాయి. ఈయేడాది ఇప్పటి వరకు రెండు శాతం నష్టపోయాయి. ఉద్యోగుల తొలగింపులను రెండుదశల్లో చేపట్టనున్నట్లు ఆసంస్థ తెలిపింది. తొలిదశ శుక్రవారం నుంచి ప్రారంభమయింది. రెండో విడత తొలగింపులు నాలుగో త్రైమాసికం చివరినుంచి ఉంటాయని పేర్కొంది.



## గోఫస్ట్ కొనుగోలుకు స్పైస్‌జెట్, బిజీబీ జాయింట్ బిడ్!

**ముంబై, ఫిబ్రవరి 16:** స్పైస్‌జెట్ ఛైర్మన్ అజయ్‌సింగ్ బిజీబీ ఎయిర్‌వేస్‌తో కలిసి గోఫస్ట్ ఎయిర్‌వేస్‌కోసం జాయింట్ బిడ్ దాఖలు చేసారు. స్పైస్‌జెట్ ఈ డీల్‌లో ఆపరేటింగ్ భాగస్వామిగా వ్యవహరిస్తుంది. కొత్త ఎయిర్‌లైన్స్‌కు సిబ్బంది, సేవలు, విమానయానరంగంలో నిపుణులు అవసరం ఉంది. కారుచౌక ధరల క్యారియర్ కొత్తగా సంక్షోభంలోకి కూరుకుని పోవడంతో ఇపుడు స్పైస్‌జెట్ బిజీబీ జాయింట్ బిడ్‌తో కైవసం చేసుకోవాలని చూస్తున్నాయి. షార్జా కేంద్రంగా ఉన్న స్కైవన్ కూడా రెండో బిడ్డర్‌గా గోఫస్ట్ కోసం దాఖలుచేసింది. ప్రస్తుతం బిడ్‌లకు గడువు ముగియడంతో వాటిని వచ్చే వారంలో తెరుస్తారు.




బ్యాంకర్లు ఈ బిడ్లను పరిశీలించి నిబంధనల ప్రకారం అర్హత పొందిన సంస్థలకు కేటాయిసానతరు. గోఫస్ట్ కొనుగోలుచేస్తే విమానయానరంగంలో మంచి మార్కెట్ ఇప్పటికీ ఉందని, స్పైస్‌జెట్, గోఫస్ట్ ఈ రెండు క్యారియర్లకు కూడా ఎంతోమేలుచేస్తుందని సింగ్ అన్నారు. దేశీయ, అంతర్జాతీయ ఎయిర్‌పోర్టుల్లో వీటికి ఉన్న స్లాట్స్ ఆధారంగానూ, అంతర్జాతీయ ట్రాఫిక్ హక్కులు పరంగాను 100 కొత్త ఎయిర్‌బెస్ నియోప్లేన్ల కోసం బిడ్లు దాఖలుచేసింది. గోఫస్ట్ ఉన్న విమాన సంస్థల్లోకెల్లా మంచి నమ్మకం ఉన్న సంస్థగా కొనసాగిందని అజయ్‌సింగ్ చెప్పారు. గోఫస్ట్ మే 2023సంవత్సరంలో స్వచ్ఛందంగా దివాలాను ప్రకటించింది. ఆసక్తికరమైన అంశం ఏమిటంటే నిధుల కొరతను ఎదుర్కొంటున్న స్పైస్‌జెట్‌ను కాదని అజయ్‌సింగ్ గోఫస్ట్ ఎయిర్‌లైన్స్‌లో పెట్టుబడులుపెట్టడం ఆశ్చర్యంగా ఉంది. మార్చి నెలాఖరు నాటికి స్పైస్‌జెట్ 15శాతం మంది ఉద్యోగులకు లేఆఫ్ ప్రకటించనుంది. నిధుల కొరత కారణంగా వ్యయాలు తగ్గించుకునేందుకుగాను లేఆఫ్‌లవైపు వెళుతోంది. కొవిడ్ అనంతరం ఎయిర్‌లైన్స్‌కు అవసరమైన సిబ్బందికంటే ఎక్కువ మంది ఉన్నారు. కంపెనీకి 40 విమానాలున్నాయి. కొవిడ్‌కు ముందున్న 120 విమానాలతో నడిచిన సంస్థ రానురాను విమానాలు తగ్గించేసింది. ఇందుకోసం పూర్తి ప్రక్షాళన చేసేందుకు 900 కోట్ల నిధులను కూడా సిద్ధం చేసుకుంది. జనవరిలోనే కంపెనీకి 744 కోట్లు నిధులు అందాయి. 64 మంది ఇన్వెస్టర్లకు సెక్యూరిటీలు జారీచేయడం ద్వారా 2250 కోట్లు జారీచేసేందుకు నిర్ణయించింది. పునరుద్ధరణ ప్రణాళిక కీలక సమయంలో అమలుకు రావడంతో ఉద్యోగులు ఊపిరిపీల్చుకున్నారు.

## ఫాస్టాగ్ జారీ నుంచి పేటీఎం తొలగింపు

**న్యూఢిల్లీ, ఫిబ్రవరి 16:** పేటిఎంకు కష్టాలు కొనసాగుతూనే ఉన్నాయి. తాజాగా జాతీయ రహదారుల ప్రాధికార సంస్థ తరఫున టోల్ రుసుము వసూలు చేసే భారతీయ రహదారుల నిర్వహణ కంపెనీ, ఫాస్టాగ్ జారీ చేసే అధీకృత బ్యాంకుల జాబితా నుంచి పేటిఎం పేమెంట్స్ బ్యాంకును తొలగించింది. ఎలాంటి ఇబ్బందులు లేకుండా ప్రయాణం కొనసాగించడం కోసం తాము పేర్కొన్న బ్యాంకుల నుంచే ఫాస్టాగ్‌లు కొనుగోలు చేయాలని యూజర్లకు సూచించింది. ఐహెచ్ఎంసిఎల్ పేర్కొన్న జాబితాలో ఎయిర్‌టెల్ పేమెంట్స్ బ్యాంక్, అలహాబాద్ బ్యాంక్, బ్యాంక్ ఆఫ్ బరోడా, హెచ్‌డిఎఫ్‌సి బ్యాంక్, ఐసిఐ




సిఐ బ్యాంక్, ఐడిబిఐ బ్యాంక్, పంజాబ్ నేషనల్ బ్యాంక్, ఎస్‌బిఐ, ఎస్ బ్యాంక్ సహా మొత్తం 32 బ్యాంకులున్నాయి. దాంట్లో పిపిబిఎల్ మాత్రం లేదు. ఫిబ్రవరి 29 తర్వాత వినియోగదారుల ఖాతాలు, వ్యాలెట్లు, ఫాస్టాగ్‌లలో డిపాజిట్లు, టాప్-అప్‌లు స్వీకరించొద్దని పిపిబిఎల్‌ను ఆర్‌బిఐ ఆదేశించిన విషయం విదితమే. అయితే ఆయా ఖాతాల్లో ఇప్పటి వరకు ఉన్న సొమ్మును మాత్రం అది అయిపోయేంత వరకు ఉపయోగించుకోవచ్చని స్పష్టం చేసింది. ఆర్‌బిఐ ఆంక్షల నేపథ్యంలోనే ఐహెచ్ఎంసిఎల్ తాజా మార్పులు చేసినట్లు తెలుస్తోంది. మరోవైపు ఫాస్టాగ్ యూజర్లంతా ఆర్‌బిఐ మార్గదర్శకాల ప్రకారం, తమ కెవైసి ప్రక్రియను పూర్తి చేయాలని ఐహెచ్ఎంసిఎల్ సూచించింది.

## హెచ్‌డిఎఫ్‌సి టార్గెట్ ప్రైస్ రూ.2,110 : మోర్గాన్ స్టాన్లీ

**ముంబై, ఫిబ్రవరి 16:** గ్లోబల్ బ్రోకరేజ్ సంస్థ మోర్గాన్ స్టాన్లీ హెచ్‌డిఎఫ్‌సి బ్యాంకుకు 'ఓవర్ వెయిట్' రేటింగ్‌ను ఇచ్చింది. ఒక్కో షేరుకు టార్గెట్ ధర రూ.2,110గా నిర్ణయించింది. ఇది 50 శాతం పెరుగుదలను సూచిస్తుంది. డిసెంబర్ 31, 2023 వరకు విలీనం తర్వాత గృహ రుణ వ్యాపారంలో సంవత్సరానికి స్థిరమైన ఆరోగ్యకరమైన రెండంకెల వృద్ధిని నమోదు చేసినట్లు బ్యాంకు మేనేజ్‌మెంట్ చెప్పింది. మూడవ త్రైమాసిక ఫలితాలు ప్రకటించినప్పటి నుంచి హెచ్‌డిఎఫ్‌సి స్టాక్ 15శాతం క్షీణించింది. ఎందుకంటే పెట్టు బడిదారులు మార్జిన్ స్ట్రెయిన్, డెకాడల్ పర్ షేరు ఆదాయాలు, నిదాన మైన డిపాజిట్లతో నిరాశ చెందారు. అయితే ఫిబ్రవరి 15న మేనేజ్‌మెంట్ హెచ్‌డిఎఫ్‌సి బ్యాంకు డిసెంబర్ 2023 నాటికి 3.6శాతం స్వీక్వెన్షియల్ వృద్ధిని నమోదు చేసింది. విలీనంతర్వాత, పొదుపు ఖాతాలు 35శాతం నుంచి 80శాతానికి మారాయని తెలిపింది. 'హెచ్‌డిఎఫ్‌సి బ్యాంకు ప్రాథమిక వ్యూహం ఫ్రంట్ ఎండ్‌లో ప్రాసెసింగ్ టర్నరౌండ్ సమయాన్ని మెరుగుపరచడం. విలీనం తర్వాత టర్న్ అరౌండ్ సమయం దాదాపు మూడవ వంతుకు తగ్గించింది' అని మేనేజ్‌మెంట్ తెలిపింది. మోర్గాన్ స్టాన్లీలోని విశ్లేషకులు దాని బుల్లిష్ కాల్‌ను పంచుకున్నారు. వేగవంతమైన మార్కెట్ షేర్ లాభాలు రాబోయే త్రైమాసికాల్లో మెరుగుపరుస్తాయనిచెప్పారు. విలీనం తర్వాత గృహ రుణ వ్యాపారంపై కంపెనీ వివరాలను అందించింది. అధిక మార్కెట్ వాటా లాభాల మధ్య టర్న్అరౌండ్ సమయం మెరుగుపడింది' అని బ్రోకరేజ్ సంస్థ పేర్కొంది.

## లాభాల్లో ముగిసిన స్టాక్ మార్కెట్లు

**ముంబై, ఫిబ్రవరి 16:** దేశీయ స్టాక్ మార్కెట్లు శుక్రవారంలాభాల్లో ముగిసాయి. చివరికి సెన్సెక్స్ 376.26 పాయింట్లు పెరిగి 72,426.64 పాయింట్ల వద్ద నిలిచింది. నిఫ్టీ 129.95 పాయింట్ల లాభంతో 22,040.70 పాయింట్ల వద్ద నిలిచింది. విప్రో, మహీంద్రా అండ్ మహీంద్రా, ఎల్‌అండ్‌టి, మారుతి సుజుకి, టాటా మోటార్స్ వంటి షేర్లు పుంజుకున్నాయి. పవర్‌గ్రిడ్ కార్పొరేషన్, ఎన్‌టిపిసి, ఎస్‌బిఐ, రిలయన్స్ ఇండస్ట్రీస్, యాక్సిస్ బ్యాంకు వంటి షేర్లు నష్టాల్లో ముగిసాయి. డాలరుతో మారకంలో రూపాయి విలువ రూ.83.01గా ఉంది.

Printed and Published by GireeshSanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., at D.No. 396, Lower Tankbund, Hyderabad - 500 080 Phone : 2764 4999. Fax: 040-27642512, RNI No. 62142/95, Editor : *DamerlaSai Baba, *responsible for selection of news under the PRB Act. Regd.: No.HSD/337/21-22 Air Surcharge: Delhi : 40 Ps.